
నల్లగొండ వార్త
నల్లగొండ, సూర్యాపేట, యాదాద్రి భువనగిరి
మంగళవారం 25, జూలై 2023 16 పేజీలు





2లో...

# స్వామివారి దర్శనానికి వెళ్ళే క్యూలైన్లలో స్వల్పమార్పులు

**-ధర్మ దర్శనం క్యూలైన్ గుండా ప్రత్యేక దర్శనం లైన్**

యాదగిరిగుట్ట ప్రభాతవార్త:
ప్రముఖ పుణ్యక్షేత్రం యాదాద్రి శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారి ఆలయానికి వచ్చే భక్తులకు శని ఆదివారాల్లో భక్తులు అధిక సంఖ్యలో స్వామివారి దర్శనానికి

## ఇంగ్లీష్‌పై పట్టు సాధించేందుకు..


# ప్రాక్టికల్స్

**ఈ ఏడాది ఇంటర్ ప్రథమ సంవత్సరంలో అమలు**

**ప్రాక్టికల్స్‌కు 20 మార్కులు కేటాయింపు**

**త్వరలో సబ్జెక్టు లెక్చరర్లకు శిక్షణ**





నడిగూడెం, ప్రభాతవార్త
ఇంటర్మీడియెట్ స్థాయిలో విద్యను పటిష్టపరిచేందుకు ప్రభుత్వం, ఇంటర్ బోర్డు అధికారులు వినూత్న సంస్కరణలకు శ్రీకారం చుడుతున్నారు. ప్రతి విద్యా సంవత్సరం నూతన విధానాలను ప్రవేశపెట్టి అమలు చేస్తూ విద్యార్థుల అభివృద్ధికి వారిలో విజ్ఞానాన్ని పెంపొందించేందుకు మెరుగైన ఫలితాలు సాధించే దిశగా చర్యలు తీసుకుంటున్నారు. రెగ్యులర్ కోర్సుల నిర్వహణతో పాటు వృత్తి విద్యా కోర్సులను కూడా నిర్వహిస్తూ ప్రభుత్వ కళాశాలల్లో విద్యార్థుల సంఖ్యను పెంచేందుకకు ఆశించిన స్థాయిలో ఫలితాల సాధనకు ఒక వైపు అధికారులు, మరో వైపు లెక్చరర్లు కృషి చేస్తున్నారు. ప్రత్యేక

2 లో..



2లో...

# ప్రజావాణి ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలి

**-కలెక్టర్ పమేలా సత్పతి**

భువనగిరి ప్రభాతవార్త:
ప్రజావాణి కార్యక్రమంలో ప్రజలు అందించిన ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పథి జిల్లా అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల నుండి ఆమె 31 ఫిర్యాదులను స్వీకరించారు. వాటిలో రెవెన్యూ శాఖ 16, జిల్లా పంచాయతీ అధికారి 6, జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ 2, ఎస్‌సి కార్పొరేషన్ 3,

2లో...

## పదోన్నతులు విధి నిర్వహణ భాద్యతలను పెంచుతుంది

## పోలీస్ శాఖ గౌరవాన్ని పెంచే విధంగా పనిచేయాలి

**జిల్లా ఎస్పి కె.అపూర్వరావు**



2లో...

ప్రభాతవార్త, సూర్యాపేట
పోలీస్ ఉద్యోగం అనునిత్యం సవాళ్లతో కూడుకున్నదని వాటిని అధిగమిస్తూ ప్రజలకు ఉత్తమ సేవలు అందించాలని, పదోన్నతులు విధి నిర్వహణలో భాద్యతలను

## తవ్వినకొద్దీ వెలుగులోకి వస్తున్న..

# అక్రమాలు



**-ఫామ్ లాండ్ ముసుగులో రియల్ దందా**

**-తహసిల్దార్ కార్యాలయం ధరణిలో గుంటలు**

**-రిజిస్ట్రేషన్ శాఖలో గజాలు**

**-క్షేత్రస్థాయిలో కనిపించకుండా జాగ్రత్తలు**

**-సమగ్ర విచారణకు ఆదేశించిన జిల్లా అధికారులు**

గుండాల, ప్రభాతవార్త :
గుండాల మండలంలో కొనసాగుతున్న అనధికారిక వెంచర్ల బాగోతంపై తొవ్విన కొద్దీ అవకతవకలు వెలుగులోకి వస్తూనే ఉన్నాయి. ఫామ్ ల్యాండ్ ముసుగులో అనధికారిక వెంచర్లు పుట్టగొడుగుల పుట్టుకొస్తున్న బాగోతంపై ప్రభాతవార్త వెలుగులోకి తెస్తున్న ప్రత్యేక కథనాలపై సంబంధిత అధికారులు ఉరుకుల పరుగులు తీస్తున్నారు. మండలంలోని మరిపడిగ, అనంతారం, వెల్మజాల తదితర గ్రామాల్లో గత కొంతకాలంగా ఫామ్‌ల్యాండ్ ముసుగులో అనధికారిక వెంచర్లను నిర్వహిస్తూ కొంతమంది జోరుగా రియల్ దందా కొనసాగిస్తున్నారు. ఇదిలా ఉండగా ప్రస్తుతం గుండాల మండలంలో జోరుగా కొనసాగుతున్న ఫామ్ ల్యాండ్ అనదికారిక వెంచర్ల వ్యవహారాలపై సమగ్ర విచారణ జరిపిస్తే అనధికారిక వెంచర్ల బాగోతం మరింత వెలుగులోకి వచ్చే అవకాశాలు పుష్కలంగా కనిపిస్తున్నాయి. వాస్తవంగా మండలంలోని వెల్మజాల, మరిపడిగ, అనంతారం



2 లో..

## గిరిజన గురుకుల పాఠశాలలో విద్యార్థినీలకు అస్వస్థత

**విద్యార్థుల పట్ల నిర్లక్ష్య ధోరణిలో పాఠశాల ప్రిన్సిపాల్**

తుంగతుర్తి 24 ప్రభాతవార్త
సూర్యాపేట జిల్లా తుంగతుర్తి మండల కేంద్రంలోని గిరిజన సంక్షేమ గురుకుల బాలికల పాఠశాలలోని



2లో...

## ఇంగ్లీష్‌పై పట్టు సాధించేందుకు ప్రాక్టికల్స్

(మొదటి పేజీ తరువాయి..)

తరగతుల నిర్వహణతో పాటు ఎంసెట్ శిక్షణ ఇస్తూ ప్రభుత్వ కళాశాలల విద్యార్థులు సైతం ఎంసెట్‌లో సీట్లు సాధించేలా కృషి చేస్తున్న సంగతి తెలిసిందే. ఇంటర్మీడియెట్ విద్య ఎంతో ప్రాధాన్యతను సంతరించుకోవడంతో మారుతున్న విద్యా విధానం, పరిస్థితులకు అనుగుణంగా అధికారులు కూడా నూతన సంస్కరణలను ప్రవేశపెడుతూ ఇంటర్ విద్య పటిష్టతకు చర్యలు తీసుకుంటున్నారు. ఇంతకు ముందు ప్రాక్టికల్ పరీక్షలు అనగానే ఎంపిసి, బైపిసి చదువుతున్న విద్యార్థులు మాత్రమే గుర్తుకొచ్చేది. ఫిజిక్స్, కెమిస్ట్రీ, బోటనీ, జువాలజి సబ్జెక్టులలో మాత్రమే ప్రాక్టికల్ పరీక్షలు నిర్వహించే వారు ఇంటర్ బోర్డు అధికారులు ఈ విద్యా సంవత్సరంలో ఆంగ్ల సబ్జెక్టులో ప్రాక్టికల్ పరీక్షలు నిర్వహించేలా విధి విధానాలను రూపొందించారు. ముందుగా ఈ విద్యా సంవత్సరం ఇంటర్ ఫస్టియర్ విద్యార్థులకు ఆంగ్ల సబ్జెక్టులో ప్రాక్టికల్ పరీక్షలు అమలు చేయనున్నారు. ఆంగ్లభాష పరిజ్ఞానాన్ని పెంపొందించేందుకు పరాయి భాషపై విద్యార్థులు పట్టు సాధించేందుకు గాను ప్రభుత్వం, అధికారులు ప్రాక్టికల్ పరీక్షలు నిర్వహించాలని నిర్ణయించారు. ఆంగ్ల సబ్జెక్టు అనగానే విద్యార్థుల్లో ఒక రకమైన భయం, అసంతృప్తి. వాటిని తొలగించేందుకు భాషా పరిజ్ఞానాన్ని పెంపొందించేందుకు ఇంగ్లీష్‌లో అనర్గళంగా మాట్లాడేందుకు గాను ప్రాక్టికల్ పరీక్షలు నిర్వహించేలా నిర్ణయించి అందుకు సంబంధించి విధానాలను రూపొందించారు. ఆంగ్లంలో ప్రాక్టికల్స్‌కు 20 మార్కులను కేటాయిస్తూ ఇంటర్ బోర్డు అధికారులు నిర్ణయించారు. అ ందులో విద్యార్థులు ఏడు మార్కులు తెచ్చుకోవాల్సి ఉంటుంది. థియరీ పరీక్షను 80 మార్కులకు నిర్వహిస్తారు. అందులో విద్యార్థులు 28 మార్కులు సాధించాలి ్స ఉంటుంది. ప్రాక్టికల్స్‌కు 20 మార్కులను ఈ విధంగా నిర్ణయించారు. కమ్యూనికేటివ్ ఫంక్షన్ అనే అంశంలో నాలుగు ప్రశ్నలు ఇస్తారు. వీటికి నాలుగు మార్కులు కేటాయించారు. జామ్(జస్ట్ ఎ మినిట్) అంశంలో ఒక్క ప్రశ్న ఇచ్చి నాలుగు మార్కులు కేటాయించారు. పాత్ర పోషణ(రోల్ ప్లే) అంశంలో ఒక్క ప్రశ్న ఇచ్చి నాలుగు మార్కులు కేటాయించారు. లిజనింగ్ కాంప్రహెన్షన్ అంశంలో నాలుగు ప్రశ్నలు ఇచ్చి నాలుగు మార్కులు కేటాయిస్తారు. రికార్డు పుస్తకానికి నాలుగు మార్కులు కేటాయించారు. ఈ విద్యా సంవత్సరం ప్రధమ సంవత్సరంలోని ఈ పద్దతిలో ప్రాక్టికల్స్ నిర్వహించి మార్కులు ఇవ్వనున్నారు. 2019లో కరోనా కారణంగా విద్యార్థులు ఆన్‌లైన్ తరగతులకే పరిమితమయ్యారు. దీంతో ఆంగ్ల భాషపై అంతగా పట్టు సాధించలేకపోయారు. ముఖ్యంగా ఇంగ్లీష్ గ్రామర్‌లో విద్యార్థులు వెనుకబడి పోతున్నారు. ఈ నేపథ్యంలోనే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఇంటర్‌లో విద్యార్థులకు ఆంగ్ల భాషపై మరింత పరిజ్ఞానాన్ని పెంపొందించేందుకే నూతన పద్దతులకు శ్రీకారం చుడుతుంది. ఇంగ్లీష్ అంతర్జాతీయ భాష, ఎంతో మంది విద్యార్థులు చదువు పూర్తి అవగానే విదేశాలకు వెళ్తున్నారు. ఉద్యోగాలను సాధించి అక్కడే స్థిరపడుతున్నారు. ఈ క్రమంలో ఇంగ్లీష్ భాషపై పట్టు సాధించాల్సిన అవసరం విద్యార్థులకు ఎంతైనా ఉంది. పరిస్థితులను దృష్టిలో పెట్టుకుని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఈ నిర్ణయం తీసుకున్నాయి. కళాశాలల్లో విద్యాభోదన చేసేటప్పుడు కూడా ఇంగ్లీష్ భాష ప్రాధాన్యతను విద్యార్థులకు తెలియపర్చనున్నారు. సైన్స్ విద్యార్థులు ప్రాక్టికల్స్ పట్ల ఏ విధంగా అవగాహన కలిగి ఉన్నారో ఈ విద్యా సంవత్సరం వివిధ కోర్సులను చదువుతున ్న విద్యార్థులందరూ ప్రాక్టికల్స్‌పై అవగాహన పెంపొందేలా లెక్చరర్లు విద్యార్థులను సిద్ధం చేస్తున్నారు. మాట్లాడడం, వినడం, రాయడం ద్వారానే ఆంగ్ల భాషలో నైపుణ్యాలను పె ంపొందించుకోవచ్చు. ఇంగ్లీష్ పత్రికలను కూడా నిత్యం పటిస్తేనే గ్రామర్‌పై అవగాహన కలగడంతో పాటు భాషపై పట్టు సాధించవచ్చు. ఈ నేపథ్యంలో ప్రభుత్వం ఇంటర్ ఆంగ్లంలో ప్రాక్టికల్ పరీక్షలు నిర్వహిస్తూ ఆంగ్లంలో వెనుకబడిన విద్యార్థులను మెరుగ్గా తయారు చేసేందుకు చర్యలు తీసుకుంటుంది. ప్రాక్టికల్స్ అమలులో భాగంగా శిక్షణ కార్యక్రమాలు రాష్ట్ర వ్యాప్తంగా జరుగుతున్నాయి. సబ్జెక్టు లెక్చరర్లకు ప్రత్యేక శిక్షణ ఇవ్వనున్నారు. సదరు శిక్షణలో విద్యార్థులను ప్రాక్టికల్స్‌కు ఏ విధంగా సిద్ధం చేయాలో సబ్జెక్టు ఎక్స్‌పర్ట్స్‌తో శిక్షణ ఇప్పించి సిద్ధం చేయనున్నారు. రాష్ట్రంలో 405 ప్రభుత్వ జూనియర్ కళాశాలలు ఉన్నాయి. ఈ కళాశాలలతో పాటు ప్రభుత్వ గుర్తింపు పొందిన ప్రైవేట్ జూనియర్ కళాశ్శాలల్లో చదువుతున్న విద్యార్థులకు ఆంగ్ల సబ్జెక్టులో ప్రాక్టికల్ పరీక్షలు నిర్వహించనున్నారు.

## తవ్వీన కొద్ది వెలుగులోకి వస్తున్న అక్రమాలు

(మొదటి పేజీ తరువాయి..)

గ్రామంలో కొంతమంది రియల్ వ్యాపారులు వందల ఎకరాల భూములను కొనుగోలు చేసి ఫామ్ ల్యాండ్ వ్యవహారాలకు శ్రీకారం చుట్టారు. క్షేత్రస్థాయిలో మాత్రం అధికారులకు ఫామ్ ల్యాండు వ్యవహారాల కనిపిస్తున్న అనధికారిగా వెంచర్లు నిర్వహిస్తూ దర్జాగా రియల్ దందాలు నిర్వహిస్తున్నట్లు నవంబర్ 2021 నుండి జూలై 2,2023 మధ్యకాలంలో జరిగిన డాక్యుమెంట్ల వ్యవహారాలను పరిశీలిస్తే స్పష్టంగా బహిర్గతం అవుతుంది. చట్టంలోని కొన్ని లోసుగులను అడ్డం పెట్టుకుని తహసిల్దార్ కార్యాలయంలోని ధరణి పోర్టల్ ద్వారా గుంట, రెండు గుంటలు, మూడు గజాలు, ఆరు గజాలుగా రిజిస్ట్రేషన్ చేసుకుంటూ లబ్దిదారులను మెప్పించే తరహాలో ధరణి పాస్ పుస్తకాలు సైతం జారీ చేయిస్తున్నారు. దీంతో భూములు కొనుగోలు చేసే లబ్ధిదారులు ఏ ప్రదేశంలోనైతే వెంచర్లు నిర్వహిస్తున్నారో కనీసం చూడకుండానే నేరుగా తహసిల్దార్ కార్యాలయంలో ధరణి పోర్టల్ ద్వారా రిజిస్ట్రేషన్‌లను చేయించుకుంటుండడం గమనార్హం. కాగా రియల్ దందా చేసే వ్యాపారులు ప్రభుత్వానికి బారీగా ఆదాయాన్ని గండి కొట్టాలనే చాకచక్యంతో వెంచర్లు బయట కనిపించకుండా క్షేత్రస్థాయిలో ప్లాట్లుగా లే అవుట్ కనపడకుండా అతి జాగ్రత్తలు తీసుకుంటున్నారు. దీనికి తోడు మరి కొంతమంది రియల్ వ్యాపారులు తాము ఖరీదు చేసిన వందల ఎకరాల భూముల్లో చాలా తెలివిగా గుంట, రెండు గుంటల చొప్పున ధరణిలో భూములు రిజిస్ట్రేషన్ చేసుకోవడం ఒక ఎత్తు అయితే మరో వైపు అదే రియల్ వ్యాపారి అదే భూములను వ్యవసాయ యోతర భూములుగా మార్చుకుంటూ నాలా ప్రోసిడింగులు పొందుతున్నారు. నాలా కన్వర్షన్ ప్రోసీడింగ్‌లు పొందిన రియల్ వ్యాపారులు సబ్ రిజిష్టర్‌కార్యాలయంలో మూడు పూలు .. ఆరు కాయలుగా ఇండ్ల ప్లాట్ల నిర్మాణంలో భాగంగా గజాల్లో క్రయ విక్రయాలను జోరుగా నిర్వహిస్తున్నారు. వాస్తవంగా నాలా కన్వర్షన్ ప్రోసిడింగ్ పొంది గజాల్లో భూములను రిజిస్ట్రేషన్ చేయాలంటే అధికారుల నుండి అధికారికంగా వెంచర్లుగా అనుమతులు పొందాల్సి ఉంటుంది. కాగా గుండాల మండలంలో మాత్రం ఫామ్ ల్యాండ్ ముసుగులో వందల ఎకరాల భూములు అనధికారిక వెంచర్ల పేరిట రియల్ దందాలు జోరుగా నడుపుతూ ప్రభుత్వం నిబంధణలను తుంగలో తొక్కుతున్నారు. గత రెండు రోజులుగా పుట్టగొడుగుల్లా పుట్టుకొస్తున్న అనధికారిక వెంచర్ల బాగోతంపై ప్రభాతవార్త వెలుగులోకి తెస్తున్న ప్రత్యేక కథనాలతో అటు పంచాయతీరాజ్ శాఖ, ఇటు రెవెన్యూ శాఖ అధికారులు తీవ్ర అయోమయానికి గురవుతున్నారు. ఫామ్ ల్యాండ్ ముసుగులో కొనసాగుతున్న అనాధికారిక వెంచర్ల బాగోత వ్యవహారాలపై సమగ్ర విచారణ జరిపించి నివేదికలు పంపించాలంటూ క్షేత్రస్థాయి అధికారులకు ఆదేశాలు జారీ అయినట్లు తెలుస్తుంది. గత రెండేళ్ళుగా ఫామ్ ల్యాండ్ ముసుగలో భూముల కొనుగోలు చేసి వ్యవసాయ భూములను వ్యవసాయేతర భూములుగా మార్చుకుంటూ ప్రభుత్వం ఎటువంటి అనుమతులు పొందకుండానే నిబంధనలకు విరుద్ధంగా అనధికారిక వెంచర్లుగా నిర్వహిస్తూ రియల్ దందాను కొనసాగిస్తున్న రియల్టర్‌ల నాలా ప్రోసీడింగ్‌లతో గజాల్లో రిజిస్ట్రేషన్ శాఖలో క్రయవిక్రయాలు జరుపుతున్న ప్లాట్లకు హద్దులుగా అనుమతి పొందిన వెంచర్ల తరహాలో ఖాళీ ప్లాట్ల నెంబర్‌లు, కొనుగోలు చేసిన వ్యక్తుల పేర్లు, 30,60 ఫీట్ల రోడ్లు ఉన్నట్లు హద్దులు చూపిస్తుండడం విశేషం. ప్రధనాంగా గుండాల మండలంలోని వెల్మజాల, మరిపడిగ, అనంతారం తదితర గ్రామాల్లో ఫామ్ ల్యాండ్ ముసుగులో కొనసాగుతున్న అనధికారిక వెంచర్లలో గత కొంతకాలంగా నిబందనలకు విరుద్ధంగా జరుగుతున్న క్రయవిక్రయాలపై సమగ్ర విచారణ జరిపితే అందుకు బాధ్యులైన అధికారుల బాగోతాలు మరిన్ని వెలుగులోకి వచ్చే అవకావాలు లేకపోలేదు.

## పోలీస్ శాఖ గౌరవాన్ని పెంచే విధంగా పనిచేయాలి

### జిల్లా ఎస్పీ కె.అపూర్వరావు

ప్రభాతవార్త ప్రతినిధి, నల్లగొండ:

జిల్లా నుండి నూతనంగా ముగ్గురు యస్ఐ నుండి సిఐలుగా, ఆర్మడ్ రిజర్వ్ విభాగంలో పనిచేస్తున్న 07 మంది హెడ్‌కానిస్టేబుల్‌లకు ఏఆర్‌ఎస్ఐలుగా పదోన్నతి పొందిన సందర్భంగా జిల్లా పోలీస్ కార్యాలయంలో ఎస్పి మర్యాదపూర్వకంగా కలిసి పూల బొకెను అందజేయడం జరిగింది. పదోన్నతి పొందిన సిఐలకు, ఏఆర్‌ఎస్ఐలకు యస్.పి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా యస్పి మాట్లాడుతూ పదోన్నతితోపాటు బాధ్యతలు కూడా పెరుగుతాయని, ప్రజలతో మమేకం అవుతూ బాధ్యతతో పనిచేసి ప్రజలయొక్క మన్ననలు పొందే విధంగా పని చేయాలి అన్నారు. పోలీస్ స్టేషన్‌కు వచ్చిన ఫిర్యాదుదారులతో మర్యాద పూర్వకంగా వ్యవహరించి బాధితులకు తగు న్యాయం జరిగేలా పోలీస్ సిబ్బంది పని చేయాలని, సామాన్యుడు పోలీస్ స్టేషన్‌కి వస్తే న్యాయం జరుగుతుంది అనే నమ్మకం కలగజేసేల పని చేయాలని అన్నారు. అప్పుడే ప్రజలలో పోలీస్ శాఖ పైన నమ్మకం కలుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఏఆర్ అడీషనల్ ఎస్పీ హనుమంతరావు, ఆర్ఐలు స్పర్జన్ రాజ్, శ్రీను, సంతోష్, హరిబాబు, మరియు సిబ్బంది పాల్గొన్నారు.

## క్యూలైన్లలో స్వల్ప మార్పులు

(మొదటి పేజీ తరువాయి..)

వస్తుండడంతో తూర్పు రాజగోపురం దగ్గర ధర్మ దర్శనం క్యూలైన్, ప్రత్యేక దర్శనం రూ.150 క్యూలైన్ తూర్పు రాజగోపురం ప్రక్కన ప్రాకార మండపంలో టికెట్లు ఇచ్చి తూర్పు రాజగోపురం గుండా భక్తులకు గుడిలోకి ప్రవేశం కల్పించారు. కానీ సోమవారం నుండి కొండ పైన గల బస్టాండ్ వద్ద నుండి వచ్చే క్యూలైన్‌లో రెండు క్యూలైన్లుగా విభజించి అందులో ఒక లైన్‌లో ధర్మ దర్శనం క్యూ కాంప్లెక్స్ ద్వారా పంపుతుండగా మరొక లైన్‌ని రూ.150 ప్రత్యేక దర్శనం క్యూలైన్‌గా విభజించి భక్తులు సులువుగా ఆలయానికి చేరుకునే విధంగా ఆలయ అధికారులు ఏర్పాటు చేశారు. ఇకనుండి స్వామివారి దర్శనానికి వచ్చే భక్తులు ఈ క్యూలైన్ మార్గం ద్వారానే స్వామివారి దర్శనానికి చేరుకోవాల్సి ందిగా ఆలయ అధికారులు సూచించారు. అయితే ప్రముఖులు స్వామివారి దర్శనానికి బ్రేక్ దర్శన సమయాల్లో ఉదయం ఒక గంట, సాయంత్ర ఒక గంట కేటాయించారు. ఆ సమయాల్లో ప్రముఖులు దర్శనాలు వివిఐపీలు భక్తులు టీకెట్ కొనుక్కొని బ్రేక్ దర్శనంలో స్వామివారిని సులువుగా దర్శించుకునే విధంగా ఏర్పాటు చేశారు. ఇదే క్రమంలో వృద్ధులు, దివ్యాంగులకు స్వామివారి దర్శనానికి ఇబ్బంది కలగకుండా వారిని కొండపైన బస్టాండ్ నుంచి ఆలయం వరకు బ్యాటరీతో నడిచే వాహనాలతో తీసుకువచ్చి ఆలయంలోకి పంపిస్తారు. ప్రస్తుతం కొండపైన ఇలాంటి చిన్న చిన్న మార్పులతో భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా స్వామివారి దర్శనానికి సలువుగా వెళ్ళే విధంగా ఆలయ అధికారులు ఏర్పాటు చేస్తున్నారు.

## ప్రజావాణి ఫిర్యాదులనుపరిష్కరించాలి

ఎక్సైజ్ శాఖ, విద్యుత్ శాఖ, జిల్లా పరిషత్, చేనేత శాఖ ఒక్కొక్కటి చొప్పున ఉన్నాయి. ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అడిషనల్ కలెక్టర్ ఎ.భాస్కరరావు, కలెక్టరేట్ పరిపాలన అధికారి నాగలక్ష్మి, కలెక్టరేటు సూపరింటెండెంట్ రామ్మూర్తి, జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## విద్యార్థినీలకు అస్వస్థత

(మొదటి పేజీ తరువాయి..)

విద్యార్థినీలు సోమవారం అస్వస్థతకు గురయ్యారు. వాంతులు, విరేచనాలతో బాధపడుతున్న విద్యార్థినీలను పాఠశాలలో ఏఎన్ఎం లేకపోవడంతో ఒక టీచర్ సాయంతో స్థానిక ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకెళ్లారు. ఈ మేరకు డాక్టర్ మమత విద్యార్థులను పరిశీలించి చికిత్స నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా విద్యార్థినీలు మాట్లాడుతూ తమకు రెండు రోజులుగా కడుపులో నొప్పి, జ్వరం, విరేచనాలతో బాధపడుతున్నామని తగ్గకపోవడంతో ఆసుపత్రికి వచ్చినట్లు తెలిపారు. డాక్టర్ మమత మాట్లాడుతూ పాఠశాలలకు చెందిన సుమారు 15 మంది విద్యార్థినీలు జ్వరం, విరేచనాలకు గురైనట్లు నీళ్ల, ఆహారం వల్ల అస్వస్థతకు గురైనట్లు పేర్కొన్నారు. పిల్లలకు సరైన వైద్యం అందించే విధంగా చర్యలు తీసుకుంటున్నామని ఆమె తెలిపారు. కనీసం రెండు రోజులుగా అస్వస్థతకు గురవుతుంటే పాఠశాలకు చెందిన ప్రిన్సిపాల్ పట్టించుకోవడం లేదని తమ తల్లిదండ్రులకు సమాచారం కూడా ఇవ్వలేదని విద్యార్థినీలు వాపోయారు. ఇప్పటికైనా ప్రిన్సిపాల్ నిర్లక్ష్య ధోరణి వీడి పిల్లలకు నాణ్యమైన భోజనంతో పాటు మినరల్ వాటర్‌ను అందించాలని గురుకుల పాఠశాల తల్లిదండ్రుల కమిటీ సభ్యులు డిమాండ్ చేశారు. పేద గిరిజన విద్యార్థినీల ఆరోగ్యం పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరించిన ప్రిన్సిపాల్‌పై చర్యలు తీసుకోవాలని కోరారు.

## పదోన్నతులు విధి నిర్వహణ బాధ్యతలను పెంచుతుంది

పెంచుతుందని జిల్లా ఎస్పీ రాజేంద్రప్రసాద్ అన్నారు. పదోన ్నతులు పొందిన పలువురు ఇన్‌స్పెక్టర్లను సోమవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో ఆయన అభినందించారు. ఎస్ఐలు డానియేల్, నాగభూషణం, శివకుమార్, మహేష్‌లు పోలీస్ ఇన్‌స్పెక్టర్‌లుగా పదోన్నతులు పొందడంతో వారు మర్యాదపూర్వక ంగా ఎస్పీని కలిసిన సందర్భంగా అభినందించారు. ప్రజల, అధికారుల అంచనాలకు అనుగుణంగా విధులను నిర్వర్తించి పోలీస్ శాఖకు మంచి పేరు తేవాలని ఎస్పీ సూచించారు. అదే విధంగా సూర్యాపేట రూరల్ పోలీస్ స్టేషన్‌లో పనిచేస్తున్న కానిస్టేబుల్ మధు అకాల మృతి చెందడంతో మృతుడి కుటుంబ సభ్యులకు జిల్లా పోలీస్ చేయూత పథకం ద్వారా ఆర్థిక సహాయాన్ని ఎస్పీ అందజేశారు. పోలీస్ కుటుంబాల సంక్షేమానికి ఎల్లవేళలా కృషి చేస్తామన్నారు. ఎలాంటి అవసరం ఉన్నా తనను నేరుగా కలవవచ్చని మృతుడి కుటుంబ సభ్యులకు ఎస్పీ సూచించారు. కాగా పోలీస్ గ్రీవెన్స్‌డే సందర్భంగా 11 ఫిర్యాధులు వచ్చినట్లు ఎస్పీ తెలిపారు. పిర్యాధుదారులతో మాటా ్లడి ఫిర్యాధులపై తక్షణమే చర ్యలు తీసుకోవాలని, భాదితులకు భరోసా కల్పించాలని సంబంధిత పోలీస్ అధికారులకు ఫోన్ ద్వారా ఎస్పీ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో స్పెషల్ బ్రాంచ్ డిఎస్పీ శ్రీనివాస్, డిసిఆర్‌బి ఇన్‌స్పెక్టర్ రాజేష్, స్పెషల్ బ్రాంచ్ ఇన్‌స్పెక్టర్ నాగార్జున, కోదాడ పట్టణ ఇన్‌స్పెక్టర్ రాము, పోలీస్ సంఘం అధ్యక్షుడు రాంచందర్‌గౌడ్, ఆర్ఐ శ్రీనివాసరావు పాల్గొన్నారు.

## అభివృద్ధికి అకర్షితులై పార్టీలోకి చేరిక : ఎమ్మెల్యే భగత్

హాలియా, ప్రభాతవార్త. జూలై 24:



ముఖ్యమంత్రి కేసీఅర్ చేస్తున్న అభివృద్ధికి అకర్షితులై బీఅర్ఎస్ పార్టీలోకి చేరుతున్నారని సాగర్ నియోజకవర్గ ఎమ్మెల్యే నోముల భగత్ అన్నారు. సోమవారం హాలియాలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నిడమ నూరు మండలం ఉట్కూరు గ్రామానికి చెందిన పలువురు కాంగ్రెస్ పార్టీని వీడి బీఅర్ఎస్‌లో చేరగా వారికి ఎమ్మెల్యే భగత్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి అహ్వానించారు. ఈసందర్భంగా మాట్లాడుతూ నాగార్జునసాగర్ నియోజక వర్గంలో ప్రతి ఒక్క ఇంటికి అందుతున్నటువంటి అనేక రకాల సంక్షేమ పథఖాలు, అభివృద్ధికి అకర్షితులై పార్టీలోకి చేరుతున్నారన్నారు. కార్యక్రమంలో నిడమనూరు మండల పార్టీ అధ్యక్షులు తాటి సత్యపాల్, మార్కెట్ వైస్ చైర్మన్ మెరుగు రామలింగయ్య, ఎంపీటీసీ పెదమాము యాదయ్య, మార్కెట్ డైరెక్టర్ నర్సింగ్ లచ్చయ్య తదితరులు పాల్గొన్నారు.

## డ్రోన్ల ద్వారా పురుగుమందుల పిచికారి

హాలియా, ప్రభాతవార్త. జూలై 24:



మంత్రి కేటీఅర్ జన్మదినాన్ని పురస్కరించుకొని గిఫ్ ఏ స్మైల్ కార్యక్రమంలో భాగంగా నాగార్జునసాగర్ నియోజకవర్గ రైతు ప్రోఎజాల కోసం ఉచితంగా డ్రోన్ల ద్వారా పురుగు మందులను పిచికారి చేసే కార్య క్రమాన్ని బుసిరెడ్డి పౌండేషన్ చైర్మన్ ముసిరెడ్డి పాండురంగారెడ్డి చేప ట్టారు. ఈసందర్భంగా అనుముల మండలం శ్రీనాధపురం గ్రామంలోని రైతు శేఖర్‌రెడ్డి 4 ఎకరాల పొలానికి డ్రోన్‌ల ద్వారా పురుగుల మందులను పిచికారి చేశారు. అనంతరం కేక్‌ను కట్ చేసి కేటీఅర్‌కు జన్మదిన శుభా కాంక్షలు తెలియజేశారు. కార్యక్రమంలో తిరుమలగిరి మండల వైస్ ఎంపీపీ యడవల్లి దిలీప్‌రెడ్డి, సర్పంచ్‌లు విజయ్‌కుమార్, జనార్ధన్‌రెడ్డి, కేతావత్ జ్యోతిరామకృష్ణా, నరేష్, జలీల్‌పాషా, బుర్రి రాంరెడ్డి, నాగెండ్ల కృష్ణారెడ్డి, నరేష్ నాయక్, పల్‌రెడ్డి లక్ష్మారెడ్డి, జయంత్‌రెడ్డి, మధుసూదన్‌రెడ్డి, ముస్తాఫా, భాస్కర్‌రెడ్డి, ప్రసాద్, లింగస్వామి, కోటేష్, రమేష్, చారి, నాగార్జున రెడ్డి, మల్లీఖార్జున్‌చారి, కరీం, గంగయ్య, భాస్కర్‌రెడ్డి, రామ కృష్ణారెడ్డి, శివానందరెడ్డి, సుదర్శన్‌రెడ్డి, శ్యాంసుందర్‌రెడ్డి, బుసిరెడ్డి మట్టా రెడ్డి, శ్రీకాంత్‌రెడ్డి, నితిన్, పౌండేషన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## మొక్కను నాటి కెటిఆర్ కు శుభాకాంక్షలు తెలిపిన మన్నెం రంజిత్‌యాదవ్

హాలియా, ప్రభాతవార్త. జూలై 24:

తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్, పురపాలక శాఖ మంత్రి కేటీఅర్



47వ జన్మదినం సందర్భంటీ బీఅర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు మన్నెం రంజిత్‌యాదవ్ తన నివాసంలో మొక్కను నాటి కేటీఅర్‌కు జన్మదిన శుభాకాంక్షలను తెలియజేశారు. అయన వెంట హాలియా మున్సిపాలిటీ బీఅర్ఎస్ ఫ్లోర్ లీడర్ వర్ర వెంకట్‌రెడ్డి, కౌన్సిలర్ అన్నెపాక శ్రీనివాస్, అబ్దుల్ హాలీం, బండి రమేష్, కుంటిగొర్ల రాజశేఖర్, కాట్నం సతీష్‌గౌడ్, కడియం సైదులు, వట్టికోట శ్రవణ్, పెదమాము ఉపేందర్, ముద్ద నవీన్, పండు, జానకిరాములు, మన్నెం లింగయ్య, తెల్కలపల్లి శ్రీను, అనిల్, నాగేందర్, అశోక్, నవీన్, శాంతి, క్రాంతి తదితరులు పాల్గొన్నారు.

## గెస్ట్ లెక్చరర్లను విధుల్లోకి తీసుకోవాలని ధర్నా

నడిగూడెం, జూలై 24 ప్రభాతవార్త



గెస్ట్ లెక్చరర్లను విధుల్లోకి తీసుకోవాలని కోరుతూ డివైఎఫ్ఐ, కాంగ్రెస్ నాయకులు సోమవారం స్థానిక ప్రధాన రహదారిపై ధర్నా నిర్వహించారు. నడిగూడెం ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఎంఎల్‌టి, ఎంపిహెచ్‌డబ్ల్యు కోర్సు లు చదువుతున్న విద్యార్థులకు నెల రోజులుగా తరగతులు జరగడం లేదని వెంటనే లెక్చరర్లను విధుల్లోకి తీసుకుని తరగతులు కొనసాగించేలా చూడా లని డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు కాసాని కిషోర్, మండల కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి ఏపూరి సుధీర్ డిమాండ్ చేశారు. గత పదేళ్లుగా గెస్ట్ లెక్చరర్లుగా పనిచేస్తున్న వారిని విధుల్లోకి తీసుకోకపోతే ఆర్థిక ఇబ్బందులకు గురవుతారని మరో వైపు విద్యార్థులు నష్టపోతారన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా తొలగించిన గెస్ట్ లెక్చరర్లందరినీ విధుల్లోకి తీసుకోవాలన్నారు. ఈ కార్య క్రమంలో తెలుగు యువత నాయకులు థామస్ తదితరులు పాల్గొన్నారు.

## సాంప్రదాయ నృత్యం మన కోలాటం

### .... బిజెపి మండల ఉపాధ్యక్షుడు ఎర్ర భిక్షపతి


దేవరకొండ,24జులై,ప్రభాతవార్త:

గ్రామీణ ప్రాంతాలలో దశాబ్దాలుగా తరగని ఆధరణతో కోలాటం గురువుల ఖ్యాతిని తీసుకొస్తున్నారని బిజెపి మండల ఉపాధ్యక్షులు ఎర్ర భిక్షపతి పేర్కొన్నారు. మండలంలోని కొండ భీమనపల్లి గ్రామ మహిళలు గ్రామంలో 40రోజులుగా కోలాట శిక్షణ పొంది ఆదివారం రాత్రి ఏర్పాటు చేసిన ముగింపు కార్యక్రమంలో ఆయన పాల్గొని ఆర్థిక సహాయం చేసినట్లు సోమవారం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామీణ ,పట్టణ ప్రాంతాలలో దైవకార్యాలకు కోలాటం ఆడుతూ ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తున్నారన్నారు. అంతరించిపోతున్న గ్రామీణ కోలాటానికి పూర్వ వైభవం తీసుకురావాలన్నారు. అన్ని జానపద కళారూపాలతో పాటు ఈ కోలాట నృత్యం పెనవేసుకుపోయిందని అన్నారు. కొండభీమనపల్లిలో మహిళలు శిక్షణలో ప్రదర్శించిన కోటాటం ఆద్యంతం ఆకట్టుకున్నాయని, అడుగులతో వివిద గేయాలకు ప్రదర్శించిన నృత్యం, కోలాట శబ్ధంతో ఎంతో ఉత్సాహంగా ఈ కార్యక్రమం కొనసాగిందని అన్నారు. ఇలాంటి కోలాట నృత్యం భావితరాలకు అందించాలన్నారు. ప్రభుత్వాలు ఇలాంటి సాంప్రదాయ కళలను ప్రోత్సహించాల్సిన అవసరం ఉందన్నారు. కోలాటం పల్లె ప్రజలకు మానసిక ఆరోగ్యంతో పాటు, శారీరక ధృఢత్వాన్ని ,ఆనందాన్ని ఇస్తాయని తెలిపారు. గ్రామంలో జానపద కళలకు పునర్జీవనం దిశగా అడుగులు పడుతుండటంతో కోలాట బృందం హర్షం వ్యక్తం చేసినట్లు తెలిపారు. అనంతరం మహిళ కోలాట బృందం ఎర్ర భిక్షపతిని సన్మానించారు.

## పేద ప్రజల ఆరోగ్యానికి ప్రభుత్వం అధిక ప్రాధాన్యత

### ...ఎమ్మెల్యే రవీంద్రకుమార్

దేవరకొండ,24జులై,ప్రభాతవార్త:



పేద ప్రజల ఆరోగ్యానికి ప్రభుత్వం అధిక ప్రాధాన్యత ఇస్తుందని ఎమ్మెల్యే రమావత్ రవీంద్రకుమార్ అన్నారు. సోమవారం మున్సిపాలిటీలో 6వ వార్డులో బస్తీ దవఖానాను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మె ల్యే మాట్లాడుతూ పేద మద్యతరగతి ప్రజలకు వైద్యాన్ని ప్రభుత్వం మరింత చేరువలోకి తీసుకువచ్చేందుకు బస్తీ దావఖానాలను ఏర్పాటు చేసిందని ,వీటి సేవలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఉచిత వైద్యం కోసం దూరం వెళ్లే శ్రమ లేకుండా ప్రజల ఆవాసాల మద్యలోనే బస్తీ దవాఖానాలను ఏర్పాటు మెరుగైన సేవలను అందించేందుకు తగిన వసతులు కల్పించడం జరిందని అన్నారు. మెరుగైన చికిత్స కొరకు అవసరమైన ఏర్పాట్లను చేయడం జరగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ అల్లంపల్లి నరసింహా, వైస్ చైర్మన్ రహత్ అలీ, బిఆర్ఎస్ మండల అధ్యక్షులు టివిఎన్ రెడ్డి, స్థానిక కౌన్సిలర్ గోపాల దాసు, చెన్నయ్య, డిఎంహెచ్ఓ కృష్ణకుమారి, కమీషన్, వెంకటయ్య, ఏఈ రాజు ,తదితరులు పాల్గొన్నారు.

## ఈనెల 25న నల్లగొండలో ఉమ్మడి జిల్లా ఉద్యోగ సదస్సు

ప్రభాతవార్త ప్రతినిధి, నల్లగొండ:



ఉమ్మడి జిల్లా ఉద్యోగులందరూ ఉద్యోగ సదస్సును టిఎన్‌జీవోస్ భవన్‌లో నల్లగొండలో 25వ తేదిన నిర్వహిస్తున్నారు. ఈ సదస్సుకు రాష్ట్ర టిఎన్‌జీవోస్ యూనియన్ అధ్యక్షులు మామిళ్ళ రాజేందర్ ప్రధాన కార్య దర్శి మారం జగదీశ్వర్ హాజరవుతున్నారు. తెలంగాణ కొరకు పోరాడిన ఉద్యోగులకు రాష్ట్ర ప్రభుత్వంలో మంచి జరిగింది అనేది వాస్తవం. కాని ఎప్పటికప్పుడు వచ్చే సమస్యలను పరిష్కరించడంలో చాలా జాప్యం జరుగుతున్నది. ఉద్యోగస్తుల నిర్వేదంలో ఉన్నారు. ఉద్యోగుల సమస్యలను త్వరితగతిన తీర్చాలని ప్రభుత్వానికి నివేదిస్తున్నాం. ఉద్యోగ సభను జయప్రదం చేయడానికి సమస్త ఉద్యోగులు ఉమ్మడి జిల్లా నుంచి కదిలి రావాలని విజ్ఞప్తి చేస్తున్నాము. నూతన పిఆర్‌సిని ఏర్పాటు చేయాలి. ఐఆర్‌ను ప్రకటించాలి. ఉద్యోగస్తులకు అత్యంత కీలకమైన సమస్య సిపిఎస్‌ని రద్దు చేయాలి. మెడికల్ ఇన్సూరెన్స్ స్కీమ్‌ని వెంటనే అమలు చేయాలి. 317జీవోలలో ఇబ్బంది పడుతున్నారు. ప్రతి నెల 5వ తేదిలోపు జీతాలు చెల్లించాలి. ఉద్యోగులకు సబంధించిన ఎన్నో బిల్స్ ఈకుబేర్‌లో పెండింగ్‌లో ఉన్నాయి. వాటిని వెంటనే మంజూరు చేస్తూ ఉద్యోగుల బిల్లులను ఎండింగ్‌లో పెట్టే విధానాన్ని మానుకోవాలి. ఉద్యోగుల వివిధ సమస్యలను పరిష్కరించడానికి జిల్లాల స్థాయిలో రాష్ట్రస్థాయిలో ప్రభుత్వం తరపున కమిటీలను ఏర్పాటు చేయాలి. నూతన జిల్లాలలో ఉద్యోగుల సంఖ్యను పెంచాలి. ప్రమోషన్లు బదిలీలను వెంటనే అమలు పరచాలి. మొదలగు సమస్యలను పరిష్కరించాలని కోరుతూ ప్రభుత్వానికి నివేదిస్తూ జరిగే ఉమ్మడి జిల్లా ఉద్యోగ సదస్సును జయప్రదం చేయాలని కోరు తున్నాం. ఈ సమావేశంలో టిఎన్‌జీవోస్ యూనియన్ జిల్లా అధ్యక్షులు ఎంప్లాయిస్ జెఎసి చైర్మన్ యం. శ్రవణ్‌కుమార్, జిల్లా కార్యదర్శి కాంచనపల్లి కిరణ్‌కుమార్, రాష్ట్ర ఉపాధ్యాక్షులు చేపూరి నరసింహచారి మరియు వెల్లంకి మాధవి, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు నాగిళ్ళ మురళి, జిల్లా సహాధ్యక్షులు కె. దయాకర్‌రావు, కోశాధికారి మేడి జయరావు, జిల్లా ఉపాధ్య క్షులు తిరునగరు రమాదేవి మరియు జే.శేఖర్‌రెడ్డి, జిల్లా సహాయ కార్యదర్శి వి.భాస్కర్, పట్టణ అద్యక్షులు ఆకునూరి లక్ష్మయ్య, కార్యదర్శి సత్యనారాయణ, కోశాధికారి భీమనపల్లి దుర్గా, ట్రైబల్ వెల్ఫేర్ సూపరిండెంటెండ్ మహమ్మద్ జాఫర్ పాల్గొన్నారు.

## పల్లె పల్లెకు కాంగ్రెస్ గడపగడపకు శ్రీధర్ పాదయాత్ర

ప్రభాతవార్త ప్రతినిధి, నల్లగొండ:

భువనగిరి పార్లమెంట్ సభ్యులు సభ్యులు కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి నాయకత్వంలో పాలెంలోని లక్ష్మినరసింహస్వామి ఆశీస్సులు తీసుకొని సమస్యలను తెలుసుకునేందుకు పల్లె పల్లెకు కాంగ్రెస్ గడపగడపకు శ్రీధర్ అన్న పాదయాత్రను పాలెం గ్రామంలో మాజీ ఎమ్మెల్యే వేదాస్ వెంకయ్య మరియు రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు వేదాస్ శ్రీధర్‌కుమార్ ప్రారంభి ంచారు. ఈ కార్యక్రమంలో వివిధ హోదాలో ఉన్న నాయకులు, మహిళలు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## ఘనంగా వర్కింగ్ ప్రసిడెంట్ కెటిఆర్ జన్మదిన వేడుకలు

### హాజరైన నల్లగొండ జిల్లా ఎమ్మెల్సీ

**నాగార్జునసాగర్, జులై 24, ప్రభాతవార్త:** నాగార్జునసాగర్ నందికొండ మున్సిపాలిటీ విజయ్‌విహార్ ఆవరణ నందు తెలంగాణరాష్ట్ర ఐటి, మున్సిపల్ శాఖ మంత్రి రాష్ట్ర బిఆర్ఎస్ పార్టీ కార్యనిర్వహణక అధ్యక్షులు కల్వకుంట్ల తారకరామారావు జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి నల్లగొండ జిల్లా శాసన మండలి సభ్యులు యం.సి. కోటిరెడ్డి నియోజకవర్గ ప్రజాప్రతినిధులు, నేతలు, నాయకులు పాల్గొని కెటిఆర్ బర్త్‌డే కేక్‌కట్ చేసి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పెద్దవూర మండల యంపిపి చెన్ను అనురాధ సుందర్‌రెడ్డి, తిరుమలగిరి (సాగర్) మండల ఎంపిపి భగవాన్ నాయక్, అనుముల మండల ఎంపిపి సుమతి పురుషోత్తమ్, నందికొండ మున్సిపల్ వార్డు కౌన్సిలర్ నిమ్మల ఇందిర, రమావత్ మంగ్త నాయక్, రమేష్ జి, ఆదాసు విక్రమ్, రమావత్ మోహన్ నాయక్, తిరుమలగిరి, గుర్రంపోడ్ మండల రైతు బంధు సమితి కోఆర్డినేటర్స్ శాగం రాఘవరెడ్డి, బలుగూరి నగేష్, బిఆర్ఎస్ పార్టీ నాయకులు, యువకులకు సి.కె. యూత్, అంబేద్కర్ యూత్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# ఎవరెన్ని కుట్రలు చేసినా జెండా ఎగురవేసేది మేమే: శశిధర్‌రెడ్డి

## రైతు కూలీల మధ్య ఘనంగా

## మంత్రి కెటిఆర్ జన్మదిన వేడుకలు



*కోదాడ రూరల్, జూలై 24 ప్రభాతవార్త*

ఎవరెన్ని కుట్రలు చేసినా కోదాడ నియోజకవర్గంలో ఎగిరేది తమ జెండానేనని, తెలంగాణ రాష్ట్రంలో రైతులు, రైతు కూలీలకు అనేక సంక్షేమ పథకాలను అమలు చేసిన రైతుకూలీ పక్షపాతి ప్రభుత్వం కెసిఆర్‌దేనని భారత రాష్ట్ర సమితి కోదాడ నియోజకవర్గ మాజీ ఇంచార్జి కన ్మంతరెడ్డి శశిధర్‌రెడ్డి, రాష్ట్ర కార్యదర్శి యెర్నేని వెంకటరత్నంబాబులు అన్నారు. బిఆర్ఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్, రాష్ట్ర ఐటి, పురపాలక శాఖ మంత్రి కల్వకుంట్ల తారకరామారావు జన్మదిన వేడుకలను సోమవారం స్థానిక బస్టాండ్ సెంటర్ కూలీ అడ్డాలో రైతులు, వ్యవసాయ కూలీలతో కలిసి ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి సీ ్వట్లు పంపిణీ చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం దేశంలోనే మొట్టమొదటిసారిగా 24 గంటల ఉచిత విద్యుత్, రైతు కూలీల సంక్షేమానికి అనేక పథకాలను అమలు చేసిన ప్రభుత్వం కెసిఆర్ ప్రభుత్వమేనని, రాబోయే రోజుల్లో మరిన్ని సంక్షేమ పథకాలను ప్రజలకు అందించనున్నట్లు తెలిపారు. జిల్లా రైతు సమన్వయ సమితి సభ్యులు రాయపూడి వెంకటనారాయణ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో రైతులు, రైతు కూలీలతో పాటు చిలుకూరు జడ్పీటీసి బొలిశెట్టి శిరీష నాగేంద్రబాబు, కౌన్సిలర్లు గుండపునేని పద్మ నాగేశ్వరరావు, పెండెం వెంకటేశ్వర్లు, తిపిరిశెట్టి సుశీల రాజు, టిఆర్ఎస్ నాయకులు రామినేని సత్యనారాయణ, శశిధర్‌రెడ్డి, దున్నా ప్రవీణ్, సుధాకర్, రాము తదితరులు పాల్గొన్నారు.

## కాంట్రాక్టు ఉద్యోగుల సర్వీస్‌ను క్రమబద్ధీకరించాలి

*కోదాడ రూరల్, జూలై 24 ప్రభాతవార్త*



విద్యాశాఖలో భాగమైన సమగ్ర శిక్ష, కెజిబివి, యుఆర్ఎస్‌లలో పని చేస్తున్న కాంట్రాక్టు ఉద్యోగులను క్రమబద్ధీకరించి సుప్రీం కోర్టుకు తీర్పుకు అను గుణంగా కనీస వేతనం అమలు చేయాలని తెలంగాణ సమగ్ర శిక్ష కాంట్రా క్టు ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో సోమవారం ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్‌కు వినతిపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా వారు మాటా ్లడుతూ తమ న్యాయమైన డిమాండ్లను శాసనసభలో ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి తమ సమస్యలను పరిష్కరించాలని ఎమ్మెల్యేను కోరారు. తమను విద్యాశాఖలో విలీనం చేసి కాంట్రాక్టు ఉద్యోగులను క్రమబద్ధీకరణ చేయడంతో పాటు సుప్రీం కోర్టు తీర్పు ప్రకారం ఉద్యోగులందరికీ కనీస వేతనం అమలు చేయాలన్నారు. మహిళా ఉద్యోగులకు వేతనంతో కూడిన 180 రోజుల ప్రసూతి సెలవులు ఇవ్వడంతో పాటు గ్రూప్ ఇన్సూరెన్స్ కల్పించి ఉచితంగా నగదు రహిత వైద్య సేవలు అందించాలన్నారు. విద్యాశాఖలో చేపట్టే ప్రభుత ్వ ఉద్యోగ నియామకాల్లో వెయిటేజి కల్పించాలన్నారు. మరణించిన, గాయపడిన కాంట్రాక్టు ఉద్యోగులకు ప్రభుత్వమే పరిహారం చెల్లిం చాలని వినతిపత్రంలో పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సీతారాం. సుజాత, సురేష్, శంకరాచారి, శ్రీనివాసరావు, ప్రమీల, శ్రీనివాస్, అను రాధ, వెంకటరమణ, హైమావతి, హేమలత, కృష్ణకుమారి, విజయనిర్మల, కవిత తదితరులు పాల్గొన్నారు.

## గృహలక్ష్మి పథకానికి రూ. 5 లక్షలు కేటాయించాలి

*కోదాడ టౌన్, జూలై 24 ప్రభాతవార్త*



గృహలక్ష్మి పథకానికి రాష్ట్ర ప్రభుత్వం రూ. 5 లక్షలు కేటాయించడంతో పాటు వ్యవసాయ కూలీలకు ప్రాధాన్యత ఇవ్వాలని డిమాండ్ చేస్తూ సోమవారం కోదాడ వ్యవసాయ కార్మిక సంఘం ఆధ ్వర్యంలో ఆర్డీవోకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు రెమిడాల రాజు, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు మేకల శ్రీనివాసరావులు మాట్లాడుతూ గృహలక్షి ్మ పథకంలో పేద, బడుగు బలహీనవర్గాలు, వ్యవసాయ కూలీలకు తొలి ప్రాధాన్యత కల్పించాలన్నారు. ఉపాధి హామీ పథకంలో జాబ్ కార్డు కలిగిన వారికి ఏడాదికి 200 రోజులు పని కల్పించాలని, రోజు వారీ వేతనం రూ. 600 ఇవ్వాలన్నారు. గ్రామాల్లోని అర్హులైన దళితులందరికీ దళితబంధు ఇవ్వాలన్నారు. 57 సంవత్సరాలు నిండిన ప్రతి వ్యవసాయ కారి ్మకుడికి పెన్షన్ సౌకర్యం కల్పించాలని, కొత్త రేషన్ కార్డులు మంజూరు చేయాలని, ఉపాధి హామీ పథక పెండింగ్ బిల్లులు వెంటనే మంజూరు చేయాలన్నారు. అనంతరం పలు సమస్యలతో కూడిన వినతిపత్రాన్ని ఆర్డీవోకు అందజేశారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు వీరభద్రం, మాతంగి సైదులు తదితరులు పాల్గొన్నారు.

## పంచాయితీ కార్మికుల సమస్యల పరిష్కారంలో నిర్లక్ష్యం చేస్తున్న ప్రభుత్వం

*మునగాల, జూలై 24 ప్రభాతవార్త*

మండల కేంద్రంలోని ఎంపిడివో కార్యాలయం ముందు గత 19 రోజులుగా నిరవధిక సమ్మె చేస్తున్న గ్రామపంచాయితీ కార్మికులకు ఐఎఫ్‌టియు జిల్లా అధ్యక్షుడు కామళ్ల నవీన్ సంఘీభావం ప్రకటించారు. ఈ సంద ర ్భంగా ఆయన మాట్లాడుతూ 19 రోజులుగా గ్రామపంచాయితీ కార్మికులు రాష్ట్ర వ్యాప్తంగా సమ్మె చేస్తున్నా ప్రభుత్వానికి చీమకుట్టినట్లుగా కూడా లేదని విమర్శించారు. పనికి తగిన వేతనం ఇవ్వకుండా ప్రభుత్వం గ్రామ పంచా



యితీ కార్మికులతో వెట్టి చాకిరీ చేయిస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. గ్రామపంచాయితీ కార్మికుల న్యాయమైన డిమాండ్లు అయిన కనీస వేతనం రూ. 19500 ఇవ్వాలన్నారు. గ్రామపంచాయితీ కార్మికులను పర్మినెంట్ చేసి ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని, మల్టీపర్పస్ విధానాన్ని రద్దు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో బచ్చలకూరి స్వరాజ్యం, బండారు గురవమ్మ, మామిడి వెంకన్న, బజారు సైదమ్మ, రేణుక, ఎల్లమ్మ, రాజు, సైదులు, ముత్తయ్య, భిక్షం, చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## భోజనశాల నిర్మాణానికి రూ. 30 వేలు విరాళం

*నడిగూడెం, జూలై 24 ప్రభాతవార్త*

స్థానిక శ్రీ షిర్డి సాయిబాబా మందిరానికి దాత ముందుకు వచ్చి సోమవారం విరాళం ప్రకటించారు. మునగాల మండలం బరాఖత్‌గూడెం గ్రామానికి చెందిన జెట్టి శ్రీనివాసరెడ్డి – అనిత దంపతులు రూ. 30 వేలు ఆలయంలో భోజనశాల నిర్మాణానికి గాను అందజేశారు. ఈ సందర్భంగా దాతలను ట్రస్టు సమితి అధ్యక్షుడు మండవ వెంకటేశ్వరరావు, ప్రధాన కార్యదర్శి అనంతుల కృష్ణయ్య, సభ్యులు అభినందించారు. దాతలు ముందుకు వచ్చి ఆలయ అభివృద్ధికి సహకరించాలని కోరారు.






## ఆర్థిక అక్షరాస్యత అవగాహన సదస్సు

*అనంతగిరి, జూలై 24 ప్రభాతవార్త*



మండల పరిధిలోని వెంకట్రాంపురం గ్రామంలో సోమవారం స్వయం సహాయక సంఘాల సభ్యులకు ఎస్‌బిఐ వారి సౌజన్యంతో విడ్స్ నిర ్వహణలో ఆర్థిక అక్షరాస్యత అవగాహన సదస్సు నిర్వహించారు. ఆర్థిక అక్ష రాస్యత వలన కలిగే ప్రయోజనాలు, ఖర్చుల విషయంలో తీసు కోవాల్సి న జాగ్రత్తలు, కుటుంబంలో బడ్జెట్ విషయంలో తీసుకోవాల్సి న జాగ్రత్తలు, బ్యాంకుల్లో పొదుపు చేయడం దా ్వరా కలిగే ప్రయోజనాలు, బా ్యంకులు అందిస్తున్న వివిధ సేవల గురించి వివరించారు. బ్యాంకుల్లో పొదుపు చేయడం ద్వారా ఎటువంటి లబ్ది పొందవచ్చునో , వివిధ రకాల బ్యాంకు బ్యాంకుల పథకాల గురించి వివరించారు. జన్‌ధన్ యోజన, కెవైసి, ఎటిఎం వినియోగం, రూపీ కార్డు వినియోగం, అంబుడ్స్ మన్ పథకం, ఆన్‌లైన్ మోసాలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ రాణి, కార్యదర్శి గోపి, విఓఎ దేవకరుణ, ఫీల్డ్ అసిసెట ంట్ శ్రీదేవి, సిఎఫ్ఎల్ కోదాడ కౌన్సిలర్లు చింతకుంట్ల సతీష్, చిలుముల అశోక్, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## మున్నూరు కాపు స్మశానవాటికను సర్వే చేయించాలి

*మునగాల, జూలై 24 ప్రభాతవార్త*



మండల కేంద్రంలోని బిసి కాలనీలో ఉన్న మున్నూరు కాపు స్మశాన వాటిక అభివృద్ధిలో భాగంగా సోమవారం స్మశానవాటికకు సంబం ధించిన భూమిని సర్వే చేయించాలని మున్నూరు కాపు డెవలప్‌మెంట్ కమిటీ ఆధ్వర్యంలో తహసీల్దార్‌కు వినతిపత్రాన్ని అందేశారు. ఈ కార్యక్రమంలో ఆ సంఘం అధ్యక్షుడు తాటికొండ సురేష్, ఉపాధ్యక్షుడు గంధం సైదులు, పసుపులేటి గోపి, సహాయ కార్యదర్శి పరమాత్ముల మధు, గుంటుపల్లి వెంకటేశ్వర్లు, కాసర్ల అఖిల్ తదితరులు పాల్గొన్నారు.

## విఆర్‌ఎల క్షీరాభిషేకం

*నడిగూడెం, జూలై 24 ప్రభాతవార్త*

విఆర్‌ఎలను పలు ప్రభుత్వ శాఖల్లో సర్దుబాటు చేస్తూ పే స్కేల్ అమలుపరుస్తూ ముఖ్యమంత్రి కెసిఆర్ ఉత్తర్వులు జారీ చేయడం పట్ల విఆర్‌ఎలు నడిగూడెంలో సోమవారం కెసిఆర్ ఫ్లెక్సీకి క్షీరాభిషేకం చేశారు. ఈ సందర్భంగా స్వీట్లు పంపిణీ చేశారు. నాలుగు శాఖల్లో అర్హతను బట్టి విఆర్‌ఎలను సర్దుబాటు చేయాలని ప్రభుత ్వ నిర్ణయం పట్ల వారు హర్షం ప్రకటించారు. ఈ కార్యక్రమంలో పల్లపు శ్రీనివాస్, ప్రదీప్, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.



## కేంద్ర ప్రభుత్వ అవార్డులకు గ్రామాలను పరిశీలించిన డిపిఓ


వేములపల్లి, జూలై 24 ప్రభాతవార్త



కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన స్వచ్ఛ సర్వేక్షణ్ గ్రామీణ 2023 అవార్డులను అందజేయడంలో భాగంగా పలు గ్రామాలను జిల్లా పంచాయితీ అధికారి విష్ణువర్ధన్ రెడ్డి పరిశీలించారు. సోమవారం వేములపల్లి మండలంలోని శెట్టిపాలెం గ్రామంలో జరిగిన పలు అభివృద్ధి కార్యక్రమాలను ఆయన పరిశీలించారు. ఈసందర్భంగా డిపిఓ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వ సహకారంతో గ్రామీణ ప్రనాంతాలలో జరిగిన అభివృద్ధి కార్యక్రమాలను పరిశీలన కోసం ముందస్తుగా కేంద్ర ప్రభుత్వ బృందాలు పరిశీలన చేస్తారని అనంతరం ఉత్తమ గ్రామం ఎంపిక చేసి గ్రామాలకు స్వచ్ఛ సర్వేక్షన్ గ్రామీ 2023 అవార్డులను అందజేస్తారని తెలిపారు. ఈకార్యక్రమంలో డిఎల్పిఓ ప్రతాప్ నాయక్, ఎంపిఓ సంగీత, ఎపిఓ మిరాజ్ అలీ, గ్రామపంచాయితీ సర్పంచ్ మజ్జిగపు పద్మసుధకార్ రెడ్డి, కార్యదర్శి దివ్య తదితరులు పాల్గొన్నారు.

## మాడ్గులపల్లి విద్యుత్ ఎఈగా మణిదీప్

మాడ్గులపల్లి, జూలై 24 ప్రభాతవార్త



ప్రజలకు పరిపాలన సౌలభ్యం కోసం నూతనంగా ఏర్పాటు చేసిన మాడ్గులపల్లి మండల విద్యుత్‌శాఖ ఏఈగా మణిదీప్ సోమవారం బాధ్యతలు చేప ట్టారు. మండల ఏఈగా బాధ్యతలు చేపట్టిన మణిదీప్‌కు జిల్లాపరిషత్ కో-ఆప్షన్ సభ్యుడు తీగల జాన్‌శాస్త్రి, ఎంపిపి సలహాదారు పోకల రాజులు శాలు వాతో సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈకార్యక్రమంలో వేములపల్లి ఏఈ శ్రీకాంత్‌రెడ్డితోపాటు విద్యుత్ సిబ్బంది పాల్గొన్నారు.

## పైళ్ల ఉచిత లైసెన్సు కార్యక్రమానికి అపూర్వ స్పందన

బీబీనగర్, జూలై 24 ప్రభాతవార్త



బీబీనగర్ మండల కేంద్రంలోని పోచంపల్లి రోడ్డులో భువనగిరి ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన ఉచిత డ్రైవింగ్ లైసెన్సు కార్యక్రమ శిబిరాన్ని బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు గోళి పింగల్‌రెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు రాచమల్ల శ్రీనివాస్‌లు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ డ్రైవింగ్ చేస్తున్న ప్రతి ఒక్కరు డ్రైవింగ్ లైసెన్సు తప్పనిసరి అని, 18 ఏళ్లు నిండిన ప్రతి యువతీ, యువకుడు ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డి తన సొంత నిధులతో డ్రైవింగ్ టెస్టు పాస్ అయిన వారికి లైసెన్సులు ఇప్పించడం జరుగుతుందని, వారికి ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రైతు సమన్వయ సమితి కో-ఆర్డినేటర్ బొక్క జైపాల్‌రెడ్డి, ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షులు మల్లగారి శ్రీనివాస్‌గుప్తా, ఉప సర్పంచ దస్తగిరి, ప్రధాన కార్యదర్శి చింతల సుదర్శన్‌రెడ్డి, నారగోని మహేష్, కాసుల రఘునందన్, ఎండి.మోయిన్, ఎలుగల నరేందర్, ఆస్గర్ అలీ, జక్కి నగేష్, సోము రమేష్, మంగ అశోక్, నరహరి, తుమ్మల నరసింహారెడ్డి, బొర్ర వెంకట్‌రెడ్డి, పొట్ట అంజి, గుంటిపల్లి లక్ష్మీనారాయణ, బింగి చంద్రశేఖర్, బోయిన కృష్ణ, శ్రీనివాస్‌రెడ్డి, నరసింహా, ఎల్లస్వామి, శ్రీధర్, సుమన్‌రెడ్డి, శివ, మహేష్, పవన్, టంటం గణేష్ తదితరులున్నారు.

## బిజెపి ఇందిరా పార్కు ధర్నాను విజయవంతం చేయాలి

### బిజెపి రాష్ట్ర నాయకులు పల్నాటి వెంకటరెడ్డి

మాడ్గులపల్లి, జూలై 24 ప్రభాతవార్త



భారతీయ జనతాపార్టీ ఆధ్వర్యంలో హైద్రాబాద్ ఇందిరాపార్కు వద్ద మంగళవారం జరిగే ధర్నా కార్యక్రమానికి భారతీయ జనతా పార్టీ శ్రేణులు పెద్దఎత్తున తరలివచ్చి విజయవంతం చేయాలని భారతీయ జనతా పార్టీ రాష్ట్ర నాయకులు పల్నాటి వెంకట్‌రెడ్డి కోరారు. సోమవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ భారత రాష్ట్ర సమితి ప్రభుత్వం తొమ్మిది సంవత్సరాలు గడుస్తున్నటికీ పేద ప్రజలకు డబుల్ బెడ్‌రూమ్ ఇండ్లు, రేషన్ కార్డులు, ఆసరా పెన్షన్లు అందించకపోవడమే కాకుండా నిరుద్యోగ విద్యార్థులకు ఇస్తామన్న నిరుద్యోగ భృతి, రైతులకు లక్ష రూపాయల రుణమాఫీ చేయకుండా మోసం చేస్తుందన్నారు. ఈనేపథ్యంలో టిఆర్ఎస్ ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలకు నిరసనగా ఈనెల 25వ తేదీ మంగళవారం హైదరాబాద్ ఇందిరాపార్కు వద్ద కేంద్రమంత్రి, భారతీయ జనతాపార్టీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు జి.కిషన్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించే భారీ ధర్నాకు మిర్యాలగూడ నియోజకవర్గ పరిధిలోని అన్ని మండలాల నుంచి నిరుద్యోగులు, రైతులు, ప్రజలు పెద్దఎత్తున హాజరుకావాలని పిలుపునిచ్చారు.

## ఘనంగా మంత్రి కెటిఆర్ జన్మదిన వేడుకలు

చౌటుప్పల్, జూలై 24 ప్రభాతవార్త

బిఆర్ఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రసిడెంట్, ఐటి, పురపాలక శాఖా మంత్రి కల్వకుంట్ల తారక రామారావు జన్మదిన వేడుకలను బిఆర్ఎస్ మండల పార్టీ ఆధ్వర్యంలో సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి మిఠాయిలు పంపిణీ చేశారు. వేడుకల్లో సింగిల్‌విండో ఛైర్మన్ చింతల దామోదర్‌రెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు నిరంజన్, బొడ్డు శ్రీనివాస్‌రెడ్డి, కొత్త పర్వతాలు, ముప్పిడి శ్రీనివాస్, డిల్లీ మాధవరెడ్డి, చిన్నం బాలరాజు, పర్నె శ్రీధర్‌రెడ్డి, తాడూరి పరమేష్, బొడిగె బాలక్రిష్ణ, చౌట వేణుగోపాల్, ఎలువర్తి యాదగిరి, చెక్క శ్రీనివాస్, దొడ్డి లింగస్వామి, మస్తాన్, గాలయ్య, శ్రీనివాస్, మల్లేశం, రాములు, రమేష్, శేఖర్, శ్రీనివాసచారి, నాగరాజు, లవకుమార్, విజయ్ తదితరులున్నారు. అదే విధంగా మంత్రి కేటిఆర్ జన్మదిన వేడుకల సందర్ భంగా స్థానిక బాలికల గురుకుల పాఠశాలలో బిఆర్ఎస్ నాయకులు పిల్లలమర్రి శ్రీనివాస్ ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి వేడుకలను నిర్వహించారు. పాఠశాల విద్యార్థినీల కోసం రూ.10 వేల చెక్ అందజేశారు. మొక్కలను నాటారు. వేడుకల్లో పాఠశాల ప్రదానోపాధ్యాయులు సరోజనమ్మ, బిఆర్ఎస్‌వి నాయకులు ముటుకుల్లోజు రాఘవ, సాయికుమార్, గజేందర్, సాయి తదితరులున్నారు.

## బాధిత కుటుంబాలకు అమిత్‌రెడ్డి ఆర్థిక సహాయం

సంస్థాన్‌నారాయణపురం, జూలై 24 ప్రభాతవార్త



సంస్థాన్‌నారాయణపురం మండల కేంద్రానికి చెందిన వినుకొండ తారకమ్మ, వినుకొండ నీరజ దయనీయ స్థితిలో జీవనం సాగిస్తుండగా చలించిపోయిన గుత్తా వెంకటరెడ్డి మెమోరియల్ రటస్టు ఛైర్మన్ గుత్తా అమిత్‌రెడ్డి వారి ఇంటికి వెళ్లి వారి కోసం సమకూర్చిన రూ.20 వేల ఆర్థిక సహాయాన్ని సోమవారం అందజేశారు. ఈ కార్యక్రమాల్లో ఎంపిపి గుత్తా ఉమాదేవి ప్రేమ్‌చందర్‌రెడ్డి, కొప్పు రామకృష్ణ, కొండ నవీన్‌గౌడ్, బిఆర్ఎస్ నాయకులు తదితరులున్నారు.

## నాగార్జున సాగర్ జలాశయ నీటిమట్టం

నాగార్జునసాగర్, జూలై 24 ప్రభాతవార్త:

నాగార్జునసాగర్ జలాశయం నీటిమట్టం రోజురోజుకు తగ్గుతుంది. సోమవారం సాయంత్రానికి 590 అడుగులకు గాను 516.50 అడుగులు 142.9715 టిఎంసిలకు సమానంగా ఉన్నది. కుడి కాలువకు 5088 క్యూసెక్కులు, ఎస్ఎల్‌బిసికి 1350 క్యూసెక్కులు, మొత్తం నీటి విడుదల 6438 క్యూసెక్కులుగా ఉన్నది.

## స్వచ్ఛా సర్వేక్షన్ పరిశీలన

సంస్థాన్‌నారాయణపురం, జూలై 24 ప్రభాతవార్త

సంస్థాన్‌నారాయణపురం మండలంలో స్వచ్ఛా సర్వేక్షన్ కార్యక్రమాలను స్వచ్ఛా సర్వేక్షన్ పరిశీలకులు సోమవారం సందర్శించి పరిశీలించారు. నారాయణపురంలో వినీత, సరే వ్వల్‌లో ప్రవళికలు సందర్శించి పరిశీలించారు. అంగన్‌వాడి కేంద్రం, ఆరోగ్య కేంద్రం, ప్రార్థనా స్థలాలు, పాఠశాలలు, వ్యక్తిగత మరుగుదొడ్లును పరిశీలించారు. కార్యక్రమాల్లో ఎంపిడిఓ ఆవుల రాములు, ఎంపిఓ నరసింహారావు, డిఎల్‌పిఓ సాధన, సర్పంచు శ్రీహరి, కార్యదర్శులు నరేష్, చంద్రశేఖర్ తదితరులున్నారు.

## అనారోగ్యంతో విఆర్ఎ మృతి

పెన్‌పహాడ్, జూలై 24 ప్రభాతవార్త

పెన్‌పహాడ్ గ్రామంలో విఆర్ఎగా విధులు నిర్వహిస్తున్న రాయి చంద్రయ్య(58) గత కొన్ని రోజులుగా అనారోగ్యంతో బాధపడుతూ సోమవారం మృతి చెందారు. ఆయన మృతి పట్ల తహసీల్దార్ శేషగిరిరావు, డిటి పద్మ, ఆర్‌ఐలు స్వప్న, మట్టయ్యతో పాటు విఆర్ఎలు సంతాపం తెలిపి కుటుంబాన్ని పరామర్శించి ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు. మృతునికి భార్య, కుమారుడు, కుమార్తె ఉన్నారు.

## ఘనంగా కెటిఆర్ జన్మదిన వేడుకలు

కొండమల్లేపల్లి, జూలై 24 ప్రభాతవార్త



పమండల కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తాలో బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్, ఐటి శాఖామాత్యులు కెటిఆర్ జన్మదిన వేడుకలను బిఆర్ఎస్ పార్టీ నాయకులు కేక్‌కట్ చేసి, పండ్లు పంపిణీ చేసి ఘనంగా జరుపుకున్నారు. ఈకార్యక్రమంలో రైతుబంధు మండల అధ్యక్షులు కేసాని లింగారెడ్డి, బిఆర్ఎస్ మండల అధ్యక్ష, కార్యదర్శులు రమావత్ దస్రూనాయక్, పసునూరి యుగేందర్ రెడ్డి, మండల సర్పంచుల ఫోరం అధ్యక్షుడు కుంభం శ్రీనివాస్ గౌడ్, బిఆర్ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు ఎలిమినేటి సాయి, ఉపసర్పంచ్ గంధం సురేష్, మాజీ ఎంపిపి మేక శ్రీనివాస్ యాదవ్, సర్పంచులు లింగం యాదవ్, బలరాం యాదవ్, దాస్యానాయక్, రమేష్ నాయక్, బీంసింగ్ నాయక్, రాములు నాయక్, పవన్ నాయక్, లాలునాయక్, మాడ్గుల యాదగిరి, వస్కుల కాశయ్య, రావుల సత్యనారాయణ, దుర్గయ్య, కొడిదాల వెంకటయ్య, తోటపల్లి శ్రీను, గుమ్మడవెల్లి జనార్దన్, వస్కుల శ్రీను, కూర సిద్దు; గోవింద్, అందుగుల వెంకటేశ్, బిఆర్ఎస్ పార్టీ మహిళా మండల అధ్యక్షురాలు కలమ్మ, ధనమ్మ, సంధ్య, పద్మ, బిఆర్ఎస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## మహిళలు స్వయం సమృద్ధి సాధించాలి : పద్మశ్రీ డా॥ఎఎస్.నారాయణ

సంస్థాన్‌నారాయణపురం, జూలై 24 ప్రభాతవార్త



మహిళలు తమలోని శక్తి సామర్థ్యాలతో స్వచం ఉపాది చేపట్టి ఆర్థిక అభివృద్ధి సాధించాలని పద్మశ్రీ డా॥ ఎఎస్.నారాయణ ఉద్భోదించారు. స్వామి రామానంద తీర్థ గ్రామీణ సంస్థ సౌజన్యంతో సాయి ఓరల్ హెల్త్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నారాయణపురంలో నిర్వహించిన ట్రైలరింగ్, ఎబ్రాయిడరీ ఉచిత శిక్షణ శిబిరంలో శిక్షణ పొందిన 74 మంది మహిళలకు సోమవారం సర్టిఫికేట్లు అందజేశారు. మొక్కలను ఆయన చేతుల మీదుగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహిళలు అన్ని రంగాల్లో తమ శకిత సామర్థ్యాలను నిరూపించుకోవాలన్నారు. నారాయణపురంలో గత 15 ఏళ్లగా సుమారు 1200 మంది మహిళలకు వివిధ రంగాల్లో ఉచిత శిక్షణ ఇచ్చామని ఎస్ఆర్‌టిఆర్ఐ డైరెక్టర్ ప్రొఫెసర్ సాయి రామలక్ష్మి తెలిపారు. రాష్ట్రంలోని 40 కేంద్రాల్లో ఇలాంటి శిక్షణా శిబిరాలను నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమాల్లో ఎంపిపి గుత్తా ఉమాదేవి ప్రేమ్‌చందర్‌రెడ్డి, సర్పంచుల ఫోరం జిల్లా అధ్యక్షులు శ్రీహరి, ఎస్ఆర్‌టిఆర్ఐ అధికారులు విహారి కృష్ణ, డిజైనర్ కె.కృష్ణమూర్తి, పర్నె శివారెడ్డి, ఆముదాల పరమేష్, వినోద, వాలంటీర్లు హరి ప్రసాద్, చారి తదితరులున్నారు.

# యువతకు మార్గనిర్దేశకులు మంత్రి కేటీఆర్

### ఎంపిపి జెల్లా, జడ్పీటిసి బలరామ్

కట్టంగూర్, జూలై 24 ప్రభాతవార్త

తెలంగాణ ఐటీకి బ్రాండ్ అంబాసిడర్‌గా ఉంటూ యువతకు మార్గదర్శకంగా నిలుస్తున్న కేటీఆర్ చిరకాలం ప్రజాసేవలో సేవ కొనసాగాలని కట్టంగూర్ ఎంపిపి జెల్లా ముత్తిలింగయ్య,జడ్పీటిసి తరాల బలరామ్, బిఆర్ ఎస్ మండలపార్టీ అధ్యక్షులు ఊట్కూరి ఏడుకొండలు పేర్కొన్నారు. సోమవారం పట్టణంలో మంత్రి కేటీఆర్ పురస్కరించుకొని కేక్‌కట్ చేశారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజలందరి ఆశీర్వాదంతో కేటీఆర్ నిండ నూరేళ్ల ఆయురారోగ్యాలతో, అష్టైశ్వర్యాలతో వర్ధిల్లాలని ఆకాంక్షించారు. లక్ష్యంతో రాష్ట్ర ప్రజల ఆకాంక్షల మేరకు ఉన్నతస్థాయి ఉద్యోగాన్ని వదిలి, రాష్ట్ర రాజకీయాల్లో అడుగు వేసి ప్రజలసంక్షేమం కోసం జీవితాన్ని త్యాగం చేస్తున్న గొప్ప నాయకుడు కేటీఆర్ అన్నారు. ఏఆశయంతో నైతే టిఆర్ఎస్ పార్టీ ఆవిర్భవించిందో ఆ ఆశయ సాధనకోసం తండ్రి ముఖ్యమంత్రి కేసీఆర్ అడుగుజాడల్లో నడుస్తూ ప్రతిపక్ష పార్టీలకు సింహస్వప్నంగా మారి రాజకీయాల్లో అపర చాణక్యుడిగా మీరు విజయాలు సాధిస్తున్నారని కొనియాడారు. నేడు యువత అంతా కేటీఆర్ బాటలో పరిగెడుతున్నారని వారు పేర్కొ న్నారు. ఈకార్యక్రమంలో నకిరేకల్ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ పోగుల నర్సింహ, పిఏసిఎస్ చైర్మన్ నూక సైదులు, వైస్ ఎంపిపి గడుసు కోటిరెడ్డి, రైతు సమన్వయ సమితి మండల కన్వీనర్ గుండగోని



రాములుగౌడ్, మండల కోఆప్షన్ సభ్యులు షేక్ జానిపాష, బిఆర్ఎస్ మండల నాయకులు పెద్ది బాలనర్సింహగౌడ్, ఊట్కూరి శంకర్, బొల్లెద్దు యాదయ్య, చౌగోని జనార్ధన్, పనస సైదులు, చిన్నపాక పరశురాములు, చెరుకు నర్సింహ పాల్గొన్నారు.

### పత్తిచేలలో కెటిఆర్ జన్మదిన వేడుకలు...

బిఆర్ఎస్ మహిళా విభాగం ఆధ్వర్యంలో సోమవారం పత్తిచేలలో మంత్రి కెటిఆర్ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈకార్యక్రమంలో తండు సాలమ్మ, రేణుక, అలివేలు, కానుగు కోటమ్మ, మహిళలు పాల్గొన్నారు.




## ఘనంగా మంత్రి కెటిఆర్ జన్మదిన వేడుకలు

నల్లగొండటౌన్ జూలై 24 ప్రభాతవార్త



రాష్ట్ర పురపాలకశాఖ మంత్రి కల్వకుంట్ల తారక రామారావు జన్మదిన వేడుకలు సోమవారం జిల్లాకేంద్రంలోని పార్టీకార్యాలయంలో కేక్ కట్‌చేసి ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా ప్రజా పరిషత్ చైర్మన్ బండ నరేందర్‌రెడ్డి, పార్టీ నల్లగొండ జిల్లా అధ్యక్షులు, దేవరకొండ శాసన సభ్యులు రామావత్ రవీంద్రకుమార్, నల్లగొండ శాసనసభ్యులు కంచర్ల భూపాల్ రెడ్డిలు మాట్లాడుతూ పార్టీ కార్యనిర్వాహక అధ్యక్షులు, మంత్రి కెటిఆర్ మున్ముందు మంచి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని, భగవంతుడు ఆయురారోగ్యాలను ప్రసాదించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ చైర్మన్ రేగట్టె మల్లికార్జున్‌రెడ్డి, నల్లగొండ వ్యవసాయ మార్కెట్ కమిటి చైర్మన్ పంకజ్‌యాదవ్, నల్లగొండ మున్సిపల్ చైర్మన్ మందడి సైదిరెడ్డి, వైస్ చైర్మన్ అబ్బగోని రమేష్, కౌన్సిలర్లు, పార్టీ రాష్ట్ర నాయకులు, జిల్లా నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# శతాధిక వృద్ధురాలు మృతి

చిట్యాల రూరల్, జూలై 24 ప్రభాతవార్త

నల్లగొండ జిల్లా చిట్యాల మండలం వనిపాకల గ్రామానికి చెందిన శతాధిక వృద్ధురాలు బుర్ర ముత్తమ్మ(102) వయోభారంతో తన నివాసంలో తుదిశ్వాస విడిచారు. ఆమె మనవడు మల్లేష్ తెలిపిన వివరాల ప్రకారం బుర్ర ముత్తమ్మ 1921 సంవత్సరంలో జన్మించారని, ఆమె భర్త బుర్ర గోపయ్య 26 ఏళ్ల క్రితమే అనారోగ్యంతో మరణించగా వారికి ఒక కుమారుడు, నలుగురు కుమార్తెలు ఉన్నారు. అందరి పెళ్లిల్లు చేశారు. గత కొద్ది రోజు లుగా ఆమె వృద్ధాప్య సమస్యలతో భాదపడుతుంది. ప్రస్తుతం కుమారుడు బుర్రా రాములుతోనే కలిసి తన ఇంట్లోనే ఉంటుంది. చనిపోవడానికి 20 రోజుల ముందు మాత్రమే మంచం పట్టారు. ఆరోగ్యం విషమించడంతో ఆదివారం సాయంత్రం మృతి చెందింది. ఆమె స్వగ్రామమైన వనిపాకలో



కుటుంబ సభ్యులు అంత్యక్రియలు నిర్వహించారు. కుటుంబ సభ్యులు, బంధువులు, గ్రామస్తులు, ఆమెకు కన్నీటి వీడ్కోలు పలికారు. గ్రామంలో 102 ఏళ్ల జీవించిన కురువృద్ధురాలు ముత్తమ్మ అని చెప్పారు. 1952 నుండి ఇప్పటి వరకు జరిగిన ప్రతి పార్లమెంట్ అసెంబ్లీ ఎన్నికల్లో ఆమె ఓటు హక్కు విని యోగించుకున్నారు. చనిపోయే వరకు తన పని తానే చేసుకునే వారన్నారు. ముత్తమ్మ కు కుమారుడు, కుమార్తెలు, మన వళ్ళు, మనుమరాళ్లు, ముని మన వళ్లు, మనుమరాల్లు సుమారు 80 మందికి పైగా ఉండగా ఆమె నాలుగు తరాలను చూసిందని ఆయన పేర్కొన్నారు.

## పిల్లి రామరాజు ఆధ్వర్యంలో కెటిఆర్ జన్మదిన వేడుకలు

నల్లగొండటౌన్ జూలై 24 ప్రభాతవార్త



కార్యసాధకుడు, బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్, రాష్ట్ర మున్సిపల్ ఐటి శాఖ మంత్రి కల్వకుంట్ల తారకరామారావు పుట్టిన రోజు వేడుకలను సోమవారం జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ఆస్పత్రిలో రాష్ట్ర నాయకులు, ఆర్‌కెఎస్. ఫౌండేషన్ చైర్మన్ పిల్లి రామరాజు యాదవ్ ఆధ్వర్యంలో లయన్స్ క్లబ్ సహకారంతో అల్పాహారం, కేక్ కటింగ్ ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో 26వ వార్డ్ కౌన్సిలర్, హాజ్ కమిటి సభ్యులు మహ్మద్ బషీరుద్దీన్, 20వవార్డు అధ్యక్షులు జక్కుల సత్తయ్య, ముఖ్య కార్యకర్తలు, నాయకులు, ఆర్‌కెఎస్ టీం, లయన్స్‌క్లబ్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా మంత్రి కెటిఆర్ జన్మదిన వేడుకలు

చిట్యాల, జూలై 24 ప్రభాతవార్త

చిట్యాల మున్సిపాలిటీ కేంద్రంలో సోమవారం బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్, రాష్ట్ర ఐటి, పురపాలక శాఖ మంత్రి కల్వకుంట్ల తారక రామారావు జన్మదిన వేడుకలను మున్సిపల్ చైర్మన్ కోమటిరెడ్డి చిన్న వెంకటరెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న నకిరేకల్ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య కేక్ కట్ చేసి మంత్రి కెటిఆర్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మంత్రి కెటిఆర్ రాష్ట్రానికి అనేక పరిశ్రమలను తీసుకువస్తూ తెలంగాణ రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో ముందుకు తీసుకుపోతున్నారని, ఆయన నిండు నూరేళ్ళ ఆయురారోగ్యాలతో ఉంటూ ప్రజాక్షేత్రంలో ఎన్నో పదోన్నతులు పొందుతూ సమాజానికి సేవలు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ కూరెళ్ల లింగస్వామి, మెండే సైదులు, గుండెబోయిన సైదులు, పాటి మాధవరెడ్డి, పట్టణ అధ్యక్షుడు పొన్నం లక్ష్మయ్య, జిట్టా చంద్రకాంత్, కౌన్సిలర్లు బెల్లి



సత్తయ్య, కోనేటి కృష్ణ, నాయకులు జగిని భిక్షంరెడ్డి, జిట్టా బొందయ్య, సిలివేరు శేఖర్, వంతరి రమేష్, దాసరి నరసింహ, చిత్రగంటి ప్రవీణ్, కుక్కల మోహన్, రుద్రవరం యాదయ్య, జయరావు శివ, ఎండి శుకూర్, శీల సత్యనారాయణ, ఎండి ముబీన్, ఆవుల ఆనంద్, సంసింగ్, జోగు శ్రీకాంత్, సాగర్ల గోవర్ధన్, పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## డిండిలో ఘనంగా కెటిఆర్ జన్మదిన వేడుకలు

డిండి, జూలై 24 ప్రభాతవార్త

మండల కేంద్రంలోని రాజీవ్‌గాంధీచౌరస్తా వద్ద కేటీఆర్ జన్మదిన వేడుకలు టిఆర్ఎస్ పార్టీ శ్రేణులు ఘనంగా నిర్వహించారు.అనంతరం కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలియజేశారు. కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ మేకల సాయమ్మకాశన్న,బిఆర్ఎస్ నాయకులు గిరమోని శ్రీను, మేకల కాశన్న, బాధమోని శ్రీనివాస్‌గౌడ్, ఎంఎ కలీం, తండు శ్రీను, ఈశ్వరయ్య, గొడుగు శ్రీశైలం, జయవర్ధన్, రామస్వామి, బాలయ్య, కృష్ణయ్య, పురుషోత్తం, మహమూద్ పాల్గొన్నారు.



# కొనసాగుతున్న పంచాయతీ కార్మికుల సమ్మె

కట్టంగూర్, జూలై 24 ప్రభాతవార్త

మండలకేంద్రంలోని ఎంపిడిఓ కార్యాలయం ఎదుట జరుగుతున్న పంచాయతీ కార్మికుల సమ్మె సోమవారం నాటికి 19వ రోజుకు చేరుకుంది. ఈసందర్భంగా సమ్మెకు సిఐటియు జిల్లా కమిటీ సభ్యులు పెంజర్ల సైదులు పార్టీ నాయకులతో కలిసి తమ సంఘీభావం ప్రకటించారు. ఈ సందర్భంగా మండలకేంద్రంలో వేరే గ్రామానికి చెందిన దినసరి కూలీలతో పారిశుద్ధ్య పనులను చేయిస్తుండగా పంచాయతీ సిబ్బంది అడ్డుకున్నారు. ఈకార్యక్రమంలో గ్రామపంచాయతీ కార్మికుల మండల అధ్యక్షులు కత్తుల రామలింగయ్య, మండల ప్రధాన కార్యదర్శి, పొన్న అంజయ్య,కాపుగంటి శ్రీనివాస్, తాటి కొండయ్య ,కానుగు వెంకన్న,బట్టు ముత్తయ్య,పుణ్ణంరాజు వెంకన్న,పాలడుగు బాలకృష్ణ,చిలుముల రవి,పల్లె జానయ్య, రాంబాబు, ఏకుల యాదమ్మ, వినోద్, మేడి లచ్చమ్మ, జంజిరాల వెంకన్న, రత్నం, మైసయ్య, గునుగుంట్ల వెంకటయ్య, గిరి, మచ్చ ఎల్లమ్మ, కత్తుల శ్రీను, సలోని పాల్గొన్నారు.



# తెలంగాణను ఐటిలో మేటిగా నిలిపిన ఘనత మంత్రి కేటిఆర్‌దే

**: ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య**

*నకిరేకల్, జూలై 24 ప్రభాతవార్త :*




తెలంగాణను ఐటి పరిశ్రమను మేటిగా నిలిపిన ఘనత మంత్రి కేటిఆర్‌దేనని నకిరేకల్ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య అన్నారు. నకిరేకల్‌లోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో సోమవారం రాష్ట్ర ఐటి, పురపాలక శాఖల మంత్రి కల్వకుంట్ల తారకరామారావు జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణి చేశారు. అనంతరం మొక్కలు నాటారు. గిఫ్ట్ ఏ స్మైల్ కార్యక్రమంలో భాగంగా ప్రభుత్వ ఆసుపత్రిలో డ్రింకింగ్ వాటర్ ప్లాంట్ ప్రారంభించి, రోగులకు పండ్లు పంపిణి చేశారు. ఈ కార్యక్రమంలో ఈ కార్యక్రమంలో నకిరేకల్ మున్సిపల్ చైర్మన్ రాచకొండ శ్రీనివాస్‌గౌడ్, జెడ్పిటిసి మాధ ధనలక్ష్మినగేష్, నాయకులు బడుగుల శ్రీనివాస్ యాదవ్, గడ్డం స్వామి, నడికుడి వెంకటేశ్వర్లు, రాచ కొండ వెంకన్న, పెండెం సదా నందం, సోమా యాదగిరి, కొండ జానయ్యగౌడ్ తది తరులు ఉన్నారు.

**చిరుమర్తి యువసేన ఆధ్వర్యంలో:**

నకిరేకల్‌లోని 17వ వార్డులో చిరుమర్తి యువసేన ఆధ్వర్యంలో మంత్రి కేటిఆర్ జన్మదినం సందర్భంగా మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో వార్డు కౌన్సిలర్ పల్లె విజయ్, రాచకొండ వెంకన్న, ఆరుట్ల శ్రవణ్, వంటెపాక బన్ని, వంటెపాక నరేష్, గుండ్లపల్లి గౌతమ్, దైద అఖిల్, మేడి ప్రశాంత్, పవన్, శ్రీను, మహేష్, జగదగ్ని, హైమత్ తదితరులు ఉన్నారు.

# ఘనంగా మంత్రి కెటిఆర్ జన్మదిన వేడుకలు

*గుర్రంపోడ్, జులై 24, ప్రభాతవార్త:*

గుర్రంపోడ్ మండల కేంద్రంలోని ఎంపిడిఓ కార్యాలయం ఆవరణలో ఎంపిపిల ఫోరం జిల్లా అధ్యక్షులు మంచికంటి వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో నాగార్జునసాగర్ శాసన సభ్యులు నోముల భగత్‌కుమార్ ఆదేశానుసారం బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర వర్కింగ్ ప్రసిడెంట్ మున్సిపల్ అండ్ ఐటి శాఖ మంత్రి కల్వకుంట్ల తారక రామారావు జన్మదిన వేడుకలను కేక్‌కట్ చేసి మండల బిఆర్ఎస్ పార్టీ, అభిమానుల మధ్య ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు గజ్జల చెన్నారెడ్డి,జిల్లా నాయకులు పోలేని ముత్యాలు, మాజీ ఎంపిపి సామల బొజ్జయ్య, సర్పంచ్ చాడ చక్రవర్తి, సీనియర్ నాయకులు తరి వెంకటయ్య, రేపాక పుల్లయ్య, మండల సంయుక్త కార్యదర్శి పోలే చక్రవర్తి, సంఘం అధ్యక్షులు తేలుకుంట్ల కురుమారెడ్డి, మైనార్టీ సెల్ అధ్యక్షులు సిరాజు, విద్యార్థి సంఘం అధ్యక్షులు ఏలుకొండ నగేష్, తేనెపల్లి గ్రామశాఖ అధ్యక్షులు పూల సహదేవ్, పోచంపల్లి గ్రామశాఖ అధ్యక్షులు



పోలేని నరసింహ, సయ్యద్‌బాబా, శివర్ల శ్రీను, మేడి లింగయ్య, నిరసనమెట్ల శ్రీను, కున్‌రెడ్డి, పగిడిమర్రి వెంకటేశం, శిర్ల రామలింగం, పగిడిమర్రి భిక్షపతి, కార్యకర్తలు, అభిమానులు, తదితరులు పాల్గొన్నారు.

# కెసిఆర్ ఇచ్చిన వాగ్ధానాన్ని నిలబెట్టుకొని ముస్లీం మైనార్టీలను ఆదుకోవాలి

*కేతేపల్లి, జులై 24, ప్రభాతవార్త:*

ముస్లీం మైనార్టీలకు ఒక లక్ష రూపాయలు నిరుపేద కుటుంబాలకు దశలవారీగా స్థానిక ఎమ్మెల్యే ప్రతిపాదించి ఇంచార్జి మంత్రి ఫైనల్ లీస్ట్‌లో సంతకం చేసిన కుటుంబాలకు మాత్రమే లక్ష రూపాయలు అని కెసిఆర్ ప్రకటించారు. మా ముస్లీం మైనార్టీలకు ఒక లక్ష అక్కర్లేదు ముస్లిం బంధు కింద ప్రతి ముస్లిం మైనార్టీ కుటుంబానకి రూ.10లక్షలు చొప్పున ఇవ్వాలి. 12శాతం రిజర్వేషన్ అమలు చేయాలని కెసిఆర్ ముఖ్యమంత్రి వాగ్ధానం చేశఙ. ముస్లీం మైనార్టీలకు ఈ వాగ్దానాన్ని నిలబెట్టుకోవాలి చదువు ఉద్యోగాలలో 12శాతం రిజర్వేషన్‌ని అమలుపరచాలి కమిటిలు అన్ని కూడా ఎస్సి, ఎస్టీ కన్నా చాలా వెనుకబడి ఉన్నారు. ముస్లీం మైనార్టీలు అని సుధీర్ కమిటి సచార్ కమిటి అన్ని కూడా తేల్చి లెక్కలు చెప్పినారు. తెలంగాణలో 16శాతం ఉన్న ముస్లీం మైనార్టీ ప్రజలకు మోసం చేస్తున్న కెసిఆర్ ముఖ్యమంత్రి మీరు ఇచ్చిన వాగ్ధానాన్ని నిలబెట్టుకొని ముస్లీం మైనార్టీలను ఆదుకోవాలని భరోసా కల్పించాలని టిపిసిసి ముస్లీం మైనార్టీ సెల్ రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీగా డిమాండ్ చేస్తున్నాను.


# అభివృద్ధి పేరుతో ప్రైవేటీకరణ చేస్తున్నారు - తుమ్మల

*నార్కట్‌పల్లి, జూలై 24 ప్రభాతవార్త*

దేశభక్తి , అభివృద్ధి పేరుతో ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటు పరం చేస్తూ దేశ ఆర్థిక వ్యవస్థను కేంద్ర ప్రభుత్వం దెబ్బతీస్తుందని సిపిఎం రాష్ట్ర కమిటి సభ్యులు తుమ్మల వీరారెడ్డి అన్నారు.ఆదివారం మండలంలోని యల్లారెడ్డిగూడెం గ్రామంలో సిపిఎం ఆధ్వర్యంలో జరిగిన నియోజకవర్గ స్థాయి రాజకీయ శిక్షణ తరగతులను ఆయన ప్రారంభించి మాట్లాడారు. కేంద్రంలో బిజెపి హయాంలో మహిళలు , మైనార్టీలపై దాడులు దౌర్జన్యాలు, హత్యలు పెరిగాయని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.అదానీ అంబానీ లాంటి కార్పొరేట్లకు దేశసంపదను ధారాదత్తంచేస్తున్నారని ఆరోపించారు. ఉద్యోగాల నిస్తామని మభ్యపెట్టి నిరుద్యోగులను మోసగించారని, రైతులు, కార్మికులు, ఉద్యోగులు, మహిళలు ఏవర్గానికి కూడా బిజెపి ప్రభుత్వం వల్ల ప్రయోజనం కలుగలేదని ఆవేదన వ్యక్తం చేశారు. కమ్యునిస్టు కార్యకర్తల ప్రజా సమస్యల కోసం నిరంతరం పనిచేసి పార్టీ అభివృద్ధికి కృషి చేయాలని ఆయన కోరారు.అంతకుముందు శిక్షణా తరగతుల ప్రారంభోత్సవానికి సూసచికగా సీనియర్ నాయకులు ఎస్.ఆర్.వెంకటేశ్వర్లు పార్టీ జెండాను ఆవిష్కరించారు.జిల్లా కమిటి సభ్యులు జిట్ట నగేశ్ ప్రిన్సిపాల్‌గా వ్యవహరించిన శిక్షణా తరగతులలో పార్టీ జిల్లా కమిటి సభ్యులు యస్ ఆర్ వెంకటేశ్వర్లు, అవిశెట్టి శంకరయ్య, పెంజర్ల సైదులు, జిట్ట సరోజ, నార్కట్‌పల్లి, చిట్యాల మండల పార్టీ కార్యదర్శులు చెరుకు పెద్దులు, అరూరి శ్రీను, మండల నాయకులు చింతపల్లి బయ్యన్న, గాలి నరసింహ, దండు రవి, శంకర్ రెడ్డి, దండు నాగరాజు, మురాల మోహన్, రామస్వామి తదితరులు పాల్గొన్నారు.

# బాల్య మిత్రుడి కుటుంబానికి ఆర్థిక భరోసా

*చిట్యాల రూరల్, జూలై 24 ప్రభాతవార్త*



తమతో పాటు కలిసి చదువుకున్న బాల్యమిత్రుడు ఇటీవల మృతి చెందడంతో తోటి మిత్రులు స్పందించి శోక సంద్రంలో ఉన్న మిత్రుడు కుటుంబానికి ఆర్థిక భరోసా కల్పించి ఉదారతను చాటుకున్నారు. చిట్యాల మండలం చిన్నకాపర్తి గ్రామానికి చెందిన మామిడి పరమేష్ ఇటీవల మృతి చెందారు. సోమవారం కుటుంబ సభ్యులు నిర్వహించిన దశదినకర్మకు పరమేష్‌తో 2000-01 విద్యా సంవత్సరంలో ఆ గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 10వ తరగతి చదివిన తోటి మిత్రులు హాజరై ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం వారు పోగు చేసిన రూ. 60 వేల నగదును భాధిత కుటుంబానికి అందజేసి ఆర్థిక భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు రొండి వెంకటేష్, రొండి సైదులు, పాకాల రవి, కొండ నగేష్, అజ్మత్, పెర్క సైదులు, గురిజ లెనిన్, గురిజ యాదగిరి, లోడె సత్యనారాయణ, పచ్చిపాల శివశంకర్ తదితరులు పాల్గొన్నారు.




# కోలాట బృందానికి గజ్జెలు పంపిణి

*నకిరేకల్, జూలై 24 ప్రభాతవార్త :*



నకిరేకల్ పట్టణంలోని 6వ వార్డు చీమలగడ్డలో కోలాట ప్రదర్శణలు చేస్తూ స్వయం ఉపాధి పొందుతున్న 30మంది మహిళా కోలాట బృందానికి సోమవారం రూ.12వేల విలువైన గజ్జెలను కాంగ్రెస్ నకిరేకల్ నియోజకవర్గ ఇంచార్జి దైద రవీందర్ పంపిణి చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు గార్లపాటి రవీందర్‌రెడ్డి, బొబ్బలి నర్సింహ్మారెడ్డి, దేవులపల్లి వెంకన్న, కొండ కౌసల్య, మహ్మద్ సర్వర్ మియా, దేవిక, ధనమ్మ, యూసుఫ్, అబ్దుల్ మజీద్, చెరుపల్లి సైదులు, పశుపతి, రాజశేఖర్‌గౌడ్, మహేష్, వంటెపాక సతీష్, సాయి, నాగరాజు, రమాకాంత్, చాణిక్య, మహేష్ తదితరులు ఉన్నారు.

# పల్లె పల్లెకు కాంగ్రెస్ పాదయాత్ర ప్రారంభం

*నకిరేకల్, జూలై 24 ప్రభాతవార్త :*



ప్రజా సమస్యలు తెలుసుకునేందుకు కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో భువనగిరి ఎంపి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి నాయకత్వంలో పల్లెపల్లెకు కాంగ్రెస్ పాదయాత్రను నిర్వహిస్తున్నట్లు కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు వేదాసు శ్రీధర్ తెలిపారు. నకిరేకల్ మండలం పాలెం గ్రామంలో శ్రీ లక్ష్మినర్సింహ్మాస్వామి దేవాలయంలో సోమవారం పూజలు నిర్వహించి పాదయాత్రను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే వేదాసు వెంకయ్య, నాయకులు గుండా జలెందర్‌రెడ్డి, గాజుల సుకన్య తదితరులు ఉన్నారు.

# ఈవీఎం మరియు వివి పేట్ల అవగాహన సదస్సు

*కేతేపల్లి, జులై 24, ప్రభాతవార్త:*



కేతేపల్లి మండలంలోని 95 నకిరేకల్ నియోజకవర్గం 277,278,279,282,283 ఇనుపాముల మరియు నందికొండగూడెం గ్రామాల్లో ఎలక్ట్రానిక్ ఓటింగ్‌యంత్రం మరియు వివి ప్యాట్ సంచార ప్రదర్శన వాహనం ద్వారా ఈవీఎం మరియు వివి పేట్ల అవగాహన సదస్సు కార్యక్రమమును అధనపు కలెక్టర్ కుష్బూగుప్తా విజిట్ చేశారు. వారి వెంట కేతేపల్లి తహశీల్దార్ మధుసుధన్‌రెడ్డి, ఆర్ఐ రాజ్యలక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

# పూర్తిగా శిథిలమైన ఇటుకలపహాడ్ రోడ్డు

**శాలిగౌరారం 24 ప్రభాతవార్త:** ఐదు సంవత్సరాల క్రితం పూర్తిగా శిథిలావస్థకు చేరిన మాదారం కలాన్ నుంచి ఇటుకలపహాడ్ వరకు ఉన్న పంచాయతీరాజ్ బిటి రోడ్డు మరమ్మత్తులు చేయడంలో నియోజకవర్గ పాలకులు, అధికారులు నిర్లక్ష్యం చేస్తున్నారని యూత్ కాంగ్రెస్ పార్టీ జాతీయ కార్యదర్శి, భువనగిరి పార్లమెంటరీ ఎన్నికల ఇన్‌చార్జి మమతా నాగిరెడ్డి ఆందోళన వ్యక్తం చేశారు. శాలిగౌరారం మండలం ఇటుకలపహాడ్ గ్రామం రోడ్డుపై సోమవారం రోడ్డు ఇలా..రాకపోకలు సాగేదెలా శీర్షికతో వార్త కథనానికి ఆమె ఇటుకలపహాడ్ సర్పంచ్ అల్లి సైదులుతో కలిసి శిథిలమైన 4 కిలోమీటర్ల పొడవున్న మాదారం కలాన్-ఇటుకలపహాడ్ రోడ్డును గ్రామంలోని వీధుల గుండా నడుచుకుంటూ వెళ్లి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మూసి ప్రాజెక్టు పరిధిలోని ఇటుకలపహాడ్ గ్రామంలో ప్రభుత్వ ఇసుక క్వారీ కొనసాగడంతో లారీలతో ఇసుకను తరలించడం వల్ల ఇటుకలపహాడ్ రోడ్డు పూర్తిగా గుంతలమయమైన మరమ్మత్తులు లేక వాహనాలు వెళ్లలేక ప్రమాదాలు జరుగుతున్నాయన్నారు. గ్రామానికి అంబులెన్స్ వచ్చే అవకాశం లేదన్నారు. ప్రస్తుతం వర్షాలు కురుస్తున్నందున రోడ్డంతా బురదమయంగా ఉన్న సంబంధిత ప్రజాప్రతినిధులు, పంచాయతీరాజ్ విభాగం అధికారులు పట్టించుకోక పోవడం విచారకరమన్నారు. ప్రజల అవస్థలు గ్రహించి



ఇప్పటికైనా అధికారులు స్పందించి నూతన రోడ్డు వేయాలన్నారు. లేని పక్షంలో ఇటుకలపహాడ్ గ్రామస్తులచే శిథిలమై బురదగా ఉన్న రోడ్డు మీద నాట్లు వేయిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ గ్రామశాఖ అధ్యక్షుడు నాగరాజు, ఉప సర్పంచ్ సునిత రామచంద్రు, వార్డు మెంబర్లు కృష్ణమూర్తి, మన్నెమ్మ వసంతరావు, శ్రీనివాస్, వెంకట శ్రీనివాస్, శ్రావణ్, నాయకులు పరమేష్, ఐలయ్య, కాంగ్రెస్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## యువతకు మార్గనిర్దేశకులు మంత్రి కెటిఆర్

**చింతపల్లి,24జులై,ప్రభాతవార్త:** కెటిఆర్ రాష్ట్రానికి దిక్సూచి, యువతకు మార్గదర్శి అని ,అయన రాష్ట్రాన్ని అన్నివిధాలుగా ముందుకు తీసుకువెళుతున్నారని, ఆయనతోనే ఐటి రంగం ,పరిశ్రమలు పుట్టుకొచ్చాయని బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు కంకణాల వెంకట్‌రెడ్డి అన్నారు. తెలంగాణ రాష్ట్ర మంత్రివర్యులు కెటిఆర్ పుట్టిన రోజు సందర్భంగా చింతపల్లి మండల పార్టీ కార్యాలయం వద్ద బిఆర్ఎస్ మండలపార్టీ ఆధ్వర్యంలో సోమవారం ఘనంగా కెటిఆర్ పుట్టినరోజు వేడుకలు నిర్వహించారు.కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు కంకణాల వెంకట్‌రెడ్డి హాజరై కేక్ కట్ చేశారు.అనంతరం ఆదర్శ వృద్ధాశ్రమంలో వృద్ధులకు ,మండల ప్రాథమిక దవాఖానాలో పేషంట్‌లకు పండ్లు పంపిణి చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర మంత్రివర్యులు కెటిఆర్ రాష్ట్రానికి ఒక దిక్సూచి, యువతకు మార్గదర్శి అని ,అయన రాష్ట్రాన్ని అన్నివిధాలుగా ముందుకు తీసుకువెళుతున్నారని కొనియాడారు.ఆయనకు బగవంతుడు ఆయురారోగ్యాలు, అష్టైశ్వర్యాలు ప్రసాదించాలని ఆ దేవుడిని వేడుకుంటున్నామన్నారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు దొంతం చంద్రశేఖర్‌రెడ్డి,మండల సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షులు గున్రెడ్డి శ్రీనివాస్‌రెడ్డి, రైతుబంధు అధ్యక్షులు ఉజ్జయిని విద్యాసాగర్‌రావు, మాల్



వ్యవసాయ మార్కెట్ కమిటి వైస్ చైర్మన్ గోపిడి కృష్ణారెడ్డి, ప్రధాన కార్యదర్శి ఉజ్జయిని నరేందర్‌రావు, బిఆర్ఎస్ పార్టీ ప్రచార కార్యదర్శి వింజమూరి రవి, ఉపాధ్యక్షులు ఉజ్జయిని రఘు రాంరావు,ఎస్సీ సెల్ అధ్యక్షులు ఆదిరాల కృష్ణయ్య, బిఆర్ఎస్ పార్టీ నాయకులు ఉడుత అక్రమంయాదవ్, మాస బాస్కర్, రాటకొండ నరేంద్రప్రసాద్, దండేటికార్ ప్రసాద్, దండేటికార్ మోహన్ బాదేపల్లి పులిరాజు, బిచ్య నాయక్, చందర్‌నాయక్, రాజునాయక్, ఈరటి శేఖర్, బాదేపల్లి నిరంజన్,ముద్దం జోగయ్య,దామెర సత్యవతి, ఆరెకంటి జంగయ్య, మైనార్టీ నాయకులు ఎండి ఖాలేద్, వందనపు ఆంజనేయులు, ఉప్పల యాదయ్య, జర్పుల రాజు నాయక్,సిమర్ల శ్రీను యాదవ్, తదితరులు పాల్గొన్నారు.

# గ్రామపంచాయితీ కార్మికులను రెగ్యులర్ చేయాలి

**- తెలంగాణ ప్రజా నాట్యమండలి సూర్యాపేట జిల్లా కార్యదర్శి బాదే నర్సయ్య**

**మోతె, జూలై 24, ప్రభాతవార్త:** గ్రామపంచాయితీ కార్మికుల న్యాయమైన సమస్యలను పరిష్కరించాలని ప్రజానాట్యమండలి జిల్లా ప్రధాన కార్యదర్శి బాదే నర్సయ్య అన్నారు. సోమవారం మోతె మండల కేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయం ముందు గత 19 రోజులుగా నిరసన దీక్ష కొనసాగిస్తున్న గ్రామపంచాయితీ కార్మికులకు మద్దతు తెలిపి ఆయన మాట్లాడుతూ తమ న్యాయమైన సమస్యలను పరిష్కరించాలని గత 19 రోజులుగా శాంతియుతంగా ఆందోళన చేస్తున్న ప్రభుత్వం తక్షణమే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. గ్రామపంచాయితీ కార్మికుల మనికడకే నష్టం కలిగించే విధంగా ఉన్న మల్టీ పర్పస్ విధానాన్ని వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. జీవో నెంబర్ 60 ప్రకారం కనీస వేతనం 19 వేల రూపాయలు ఇవ్వాలని కోరారు. ప్రమాదం వల్ల చనిపోయిన గ్రామపంచాయితీ కార్మికుడికి పది లక్షల రూపాయలు ఎక్స్‌గ్రేసియా చెల్లించాలని కోరారు. గ్రామపంచాయితీ కార్మికులకు ఉద్యోగ భద్రత కల్పించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గ్రామపంచాయితీ కార్మికులకు ఈఎఫ్, పీఎఫ్ సౌకర్యం కల్పించాలన్నారు. న్యాయమైన సమస్యలు పరిష్కరించే అంతవరకు పోరాటాన్ని కొనసాగించాలని



గ్రామపంచాయితీ కార్మికులు చేసే పోరాటానికి తమ సంపూర్ణ మద్దతు ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయితీ వర్కస్ యూనియన్ మండల అద్యక్షులు చిట్యాల రవిచంద్ర, నాయకులు జలగం తిరుపతయ్య, పరుశరాములు, పొడపంగి లక్ష్మీనారాయణ, వెంకటేష్, వీరయ్య తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ భూమిని ఆక్రమించుకున్న సర్పంచ్‌పై చర్యలు తీసుకోవాలి

**కొండమల్లేపల్లి, జులై 24 ప్రభాతవార్త:** మండలంలోని కోల్‌ముంతల్ పహాడ్ గ్రామంలోని జాతీయ రహదారిపైగల 202 సర్వే నంబర్‌లోని కోట్లు విలువచేసే ప్రభుత్వ భూమిని ఆక్రమించుకున్న స్థానిక సర్పంచ్‌పై చర్యలు తీసుకోవాలంటూ సోమవారం బిఎస్‌పి అసెంబ్లీ నియోజకవర్గం అధ్యక్షుడు రమావత్ రమేష్



నాయక్ ఆధ్వర్యంలో తహశీల్దార్ మహేందర్ రెడ్డికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కొండమల్లేపల్లి-జడ్చర్ల జాతీయ రహదారిపై కొన్ని కోట్ల విలువగల ప్రభుత్వ భూమి సర్వే నెంబర్ 202లో స్థానిక కాంగ్రెస్ పార్టీకి చెందిన సర్పంచ్ రవినాయక్ తన అధికారాన్ని అడ్డుపెట్టుకుని కోట్ల విలువచేసే ప్రభుత్వ భూమిని కాజేయాలని దురుద్దేశంతో అక్కడ అక్రమ నిర్మాణం చేపట్టడమే కాకుండా తన అక్రమ నిర్మాణానికి గ్రామపంచాయితీ ట్రాక్టర్ వినియోగించుకోవడం ఎంతో దారుణమని అన్నారు. కోట్ల విలువైన భూమి ఆక్రమణకు జరుగుతున్న సంబంధిత అధికారులు అటువైపు నుంచి నిత్యం ప్రయాణిస్తూ చూస్తుపోతున్నారే తప్ప ఏ అధికారి కానీ, ప్రజాప్రతినిధి కానీ ఆక్రమణకు గురవుతున్న ప్రభుత్వ భూమిని కాపాడాలనే ద్యాస లేకపోవడం విడ్డూరంగా ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. ఆక్రమణకు గురైన ప్రభుత్వ భూమిని వెంటనే స్వాధీనం చేసుకొని భూములు లేని నిరుపేదలకు అందజేయాలని కోరారు. ఆయన వెంట బిఎస్‌పి మండల అధ్యక్షుడు గ్యార యాదగిరి, హరి, శ్రీకాంత్, కిన్నెర యాదయ్య, మురళి, నగేష్ పేర్కొన్నారు.

# త్యాగాలకు ప్రతీక మొహర్రం

**- పీర్ల కొట్టాల్లో కొలువుదీరిన సవార్లు - కులమతాలకతీతంగా గ్రామాల్లో సందడి**



**చిట్యాల రూరల్, జూలై 24 ప్రభాతవార్త :** ధర్మం కోసం పోరాడేటప్పుడు ప్రాణం గురించి ఆలోచించకూడదని, ఎలాంటి త్యాగానికైనా సిద్ధపడాలని నమ్మిన ధర్మాన్ని ఎట్టి పరిస్థితుల్లోనూ విడనాడొద్దంటూ మొహర్రం నెల హితబోధ చేస్తుంది. ముస్లింలు నమ్మే హిజ్రీ క్యాలెండర్ ప్రకారం నూతన సంవత్సరం ప్రారంభమయ్యే మాసమే మొహర్రం. ఈ నెలలోనే ఇస్లాం మత ప్రధాన ప్రవక్త మహ్మద్ మహ్మద్ సల్లల్లాహు అలైవ సల్లం మనవడు ఇమామే హుస్సేన్‌తో పాటు ఆయన అనుచరులు, కుటుంబ సభ్యులు ఈ నెలలోనే వీరమరణం పొందారు. వారి వీరత్వాని న్ని స్మరిస్తూ వారి పేర్లతో పీర్లను నిలుపుతారు. అత్యంత భక్తిశ్రద్ధలతో ప్రార్ధనలు, సంప్రదాయబద్ధంగా వివిధ కార్యక్రమాలు నిర్వహిస్తారు. ఇసా ్లం మతస్థులు సంతాప సూచకంగా ఈ నెలను శోక మాసంగా భావిస్తారు.

**ఇమామ్ హుస్సేన్ అమరత్వాన్ని స్మరించుకుంటూ...** 61వ హిజ్రీ కాలంలో అప్పటి రాజు అమీర్ మౌలానా తన కుమారుడు యజీద్‌కు వారసత్వంగా రాజ్యాధికారాన్ని కట్టబెట్టారు. దీనిని హుస్సేన్ తీవ్రంగా వ్యతిరేకిస్తాడు. ప్రజాభిప్రాయం మేరకే రాజు ఎంపిక జరగాలని, అందుకు భిన్నంగా వారసులకు రాజ్యాధికారం అప్పగించడం ఇసా ్లం మతానికి విరుద్ధమని చెబుతూ ఆ విధానం రద్దు చేయాలంటాడు. దీంతో యజీద్ హుస్సేన్‌పై కక్ష పెంచుకుని అతన్ని నేటి ఇరాక్ ప్రాంతంలోని కర్బలా మైదానానికి రప్పిస్తాడు. తన బంధుమిత్రులు, అనుచరులు 72 మందితో కలిసి అక్కడికి చేరుకున్న హుస్సేన్‌ను యజీద్ సైనికులు ఆ మైదానంలోనే నిర్బంధిస్తాడు. వారికి కనీసం మంచి నీరు కూడా దొరకకుండా కట్టడి చేస్తారు. ఈ క్రమంలో పది రోజుల పాటు జరిగిన యుద్ధంలో చివరి రోజు హుస్సేన్, అతని కుటుంబ సభ్యులు, అనుచరులు వీరమరణం పొందుతారు. ఆ రోజును యౌమె ఆషూరా అని పిలుస్తారు. ఇస్లాం మతం కోసం పుణ్యం చేకూరాలంటూ ముస్లింలు మొహర్రం నెలలోని 9, 10వ రోజు ఉపవాస దీక్షలు చేపడతారు. ఈ నెలను శోకమాసంగా భావించడం వల్ల చాలా మంది ముస్లింలు ఎలాంటి వేడుకలు చేయరు. కొత్త బట్టలు, సామాగ్రి కొనుగోలు చేయరు.

**షర్బత్... రోటీ, మలీద ముద్దలు పంపిణీ...** కర్బలా మైదానంలో ఇమామె హుస్సేన్, కుటుంబ సభ్యులు ఆహార పానీయాలు లేక అలమటించిన పరిస్థితి ఎవరికీ రాకూడదని మొహర్రం రోజు నీరు, బెల్లం, సోంపు కలిపి తయారు చేసిన షర్బత్‌ను అందరికీ పంపిణీ చేస్తారు. ఆకలితో ఎవరూ మరణించొద్దని బెల్లం, ఎండు ఫలాలతో తయారు చేసిన రోటీలు, మలీద ముద్దలు తయారు చేసి పంచుతారు. రోజంతా అల్లాహ్ నామస్మరణ, ఇమామ్ హుస్సేన్ వీరత్వాన్ని స్మరిస్తారు. ముస్లింలో షియా తెగ వారు తమను తాము గాయపర్చుకుని రక్తం చిందిస్తూ మాతమ్ నిర్వహిస్తారు.

**మతసామరస్యానికి ప్రతీక మొహర్రం...** మొహర్రం సందర్భంగా గ్రామాల్లో, పట్టణాల్లో అషుర్‌ఖానా(పీర్లకొట్టం)లో పీర్లను ప్రతిష్టిస్తారు. అషుర్‌ఖానాలు లేని చోట్ల తాత్కాలికంగా పందిళ్లు వేసి పీర్లను నిలుపుతారు. నిజాం పాలిత ప్రాంతాల్లో ముస్లింలే కాకుండా అన్ని వర్గాల ప్రజలు మొహర్రంను జరుపుకోవడం ఆనవాయితీగా వస్తుంది. సవార్లకు దట్టీలు కట్టి, కుడకలు, బెల్లం పువ్వులతో సంప్రదాయబద్ధంగా అలంకరిస్తారు. సవార్లకు ప్రజలు కుడకలు, బెల్లం, దట్టీలు, డబ్బులు కట్టి మొక్కులు చెల్లించుకుంటారు. 10 రోజుల పాటు ముస్లింలతో పాటు హిందువులు సైతం భక్తిశ్రద్ధలతో ప్రార్ధనలు నిర్వహిస్తారు. సవార్లను ప్రతిష్టించిన ఆషుర్‌ఖానా ముందు గుండ్రంగా అలావా నిర్మించి అందులో అగ్ని గుండాలు ఏర్పాటు చేసి చుట్టూరా అసైదులా, అసైదులా అంటూ ఆలావా చుట్టూ ఆటలు కాళ్లకు గజ్జెలు కట్టుకుని పీర్లను ఎత్తుకుని ఎగురుతూ ఊదు పొగ వాసనతో భక్తిపారవశ్యంతో మునిగిపోతూ గ్రామాల్లో సందడి చేస్తారు. సంతాప దినాలు ముగిసిన అనంతరం పీర్లను గ్రామంలోని ప్రధాన వీధుల్లో మేళతాళాల మధ్య ఊరేగించి చెరువుల్లో నిమజ్జనం చేస్తారు. చాలా గ్రామాల్లో పీర్ల ఊరేగింపు వేడుకలు ఘనంగా జరుగుతాయి. ఎలాంటి భేదాభిప్రాయాలు లేకుండా కులమతాలకతీతంగా ముస్లింలు, హిందువులు కలిసి జరుపుకునే మొహర్రం పండుగ మత సామరస్యానికి ప్రతీకగా నిలుస్తోంది.



# కాంట్రాక్టు ఉద్యోగుల సర్వీస్‌ను క్రమబద్ధీకరించాలి



కోదాడ రూరల్, జూలై 24 ప్రభాతవార్త

విద్యాశాఖలో భాగమైన సమగ్ర శిక్ష, కెజిబివి, యుఆర్ఎస్‌లలో పనిచేస్తున్న కాంట్రాక్టు ఉద్యోగులను క్రమబద్ధీకరించి సుప్రీం కోర్టుకు తీర్పుకు అనుగుణంగా కనీస వేతనం అమలు చేయాలని తెలంగాణ సమగ్ర శిక్ష కాంట్రాక్టు ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో సోమవారం ఎమ్మెల్యే బొల్లం మల్లయ్యయాదవ్‌కు వినతిపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తమ న్యాయమైన డిమాండ్లను శాసనసభలో ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి తమ సమస్యలను పరిష్కరించాలని ఎమ్మెల్యేను కోరారు. తమను విద్యాశాఖలో విలీనం చేసి కాంట్రాక్టు ఉద్యోగులను క్రమబద్ధీకరణ చేయడంతో పాటు సుప్రీం కోర్టు తీర్పు ప్రకారం ఉద్యోగులందరికీ కనీస వేతనం అమలు చేయాలన్నారు. మహిళా ఉద్యోగులకు వేతనంతో కూడిన 180 రోజుల ప్రసూతి సెలవులు ఇవ్వడంతో పాటు గ్రూప్ ఇన్సూరెన్స్ కల్పించి ఉచితంగా నగదు రహిత వైద్య సేవలు అందించాలన్నారు. విద్యాశాఖలో చేపట్టే ప్రభుత్వ ఉద్యోగ నియామకాల్లో వెయిటేజీ కల్పించాలన్నారు. మరణించిన, గాయపడిన కాంట్రాక్టు ఉద్యోగులకు ప్రభుత్వమే పరిహారం చెల్లించాలని వినతిపత్రంలో పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సీతారాం, సుజాత, సురేష్, శంకరాచారి, శ్రీనివాసరావు, ప్రమీల, శ్రీనివాస్, అనురాధ, వెంకటరమణ, హైమావతి, హేమలత, కృష్ణకుమారి, విజయనిర్మల, కవిత తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా కేటీఆర్ జన్మదిన వేడుకలు



హాలియా, ప్రభాతవార్త, జూలై 24:

బీఆర్ఎస్ పార్టీ కార్యనిర్వాహక అధ్యక్షులు, ఐటీ శాఖ మంత్రి కల్వకుంట్ల తారకరామారావు జన్మదిన వేడుకలను సాగర్ ఎమ్మెల్యే నోముల భగత్ అధ్వర్యంలో హాలియాలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే నోముల భగత్ బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, అభిమానుల మధ్య కేక్‌ను కట్ చేసి కేటీఆర్‌కు జన్మదిన శుభాకాంక్షలను తెలియజేశారు. అదే విధంగా క్యాంపు కార్యాయలంలో రక్తదానం శిబిరం ఏర్పాటు చేసి ఎమ్మెల్యే భగత్ రక్తదానం చేశారు. కార్యక్రమంలో జెడ్పీ వైస్ చైర్మన్ ఇరిగి పెద్దులు, రాష్ట్ర అప్కాబ్ మాజీ చైర్మన్ యడవల్లి విజయేందర్‌రెడ్డి, జెడ్పీటీసీ అబ్బిడి కృష్ణారెడ్డి, మున్సిపాల్ కమీషనర్ వెంపటి పార్వతమ్మశంకరయ్య, మార్కెట్ చైర్మన్లు జవ్వాజి వెంకటేశ్వర్లు, మర్ల చంద్రారెడ్డి, పీఏసీఎస్ చైర్మ న్ గుంటుక వెంకట్‌రెడ్డి, రాష్ట్ర నాయకులు సొదం సంపత్‌కుమార్, కర్ణ బ్రహ్మారెడ్డి, నల్లగొండ సుధాకర్, కూరాకుల వెంకటేశ్వర్లు, బహునూత నరేందర్, పిడిగం నాగయ్య, రవినాయక్, తాటి సత్యపాల్, చెరుపల్లి ముత్యాలు, యడవల్లి మహేంద్రర్‌రెడ్డి, దూళిపాల రామచంద్రయ్య, కామెర్ల జానయ్య, ఎంపీటీసీలు , సర్పంచళులు, మార్కెట్ వైస్ చైర్మన్లు, డైరెక్టర్లు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఒంటికాలుపై నిరసన తెలిపిన గ్రామ పంచాయితీ కార్మికులు

## 19వ రోజుకు చేరిన నిరవధిక సమ్మె

మునుగోడు జూలై 24 ప్రభాతవార్త

గ్రామ పంచాయితీ కార్మికులు తమ న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని వినూత్నంగా ఒంటికాలుపై నిలబడి సోమవారం ప్రభుత్వాన్ని కోరారు. గ్రామ పంచాయితీ కార్మికులు గత 19రోజులుగా నిరవధిక సమ్మెను నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా కార్మికులు మాట్లాడుతూ ఉద్యోగ భద్రత కల్పించాలని, గ్రామ పంచాయితీ కార్మికుడు చనిపోతే రూ.10లక్షల ఎక్స్‌గ్రేషియా ఇవ్వాలన్నారు. కార్మికుల జీతాలు నేరుగా ట్రెజరీ ద్వారా ఇవ్వాలని కోరారు. కారోబార్, బిల్ కలెక్టర్లను సహాయ కార్యదర్శిగా నియమించాలని, మల్టీపర్పస్ వర్కర్ విధానాన్ని రద్దు చేస్తూ 51వ జీవోను సవరించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయితీ కార్మికుల మండల అధ్య క్షులు రెడ్డిమల్ల యాదగిరి, ఉపాధ్యక్షుడు పందుల నర్సింహా, కంభంపాటి లక్ష్మయ్య, లింగయ్య, కొండోజు సత్యనా రాయణ, గోస్కొండ లక్ష్మయ్య, నందిపాటి జలంధర్, ప్రవీణ్, ఇస్తారి, ఏర్పుల బాబు, తలకొప్పుల శంకర్, ఎర్ర అరుణ, పెద్దమ్మ, ఆండాలు, గ్రామ పంచాయితీ కార్మికులు పాల్గొన్నారు.



# అభివృద్ధికి ఆకర్షితులై బిఆర్ఎస్‌లో చేరిక



ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి

చండూరురూరల్, 24జులై, ప్రభాతవార్త:

మునుగోడు నియోజకవర్గంలో జరుగుతున్న అభివృద్ధికి ఆకర్షితులై బిఆర్ఎస్‌లోకి చేరికలు, వలసలు కొనసాగుతున్నాయని ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి అన్నారు. సోమవారం మండల పరిధిలోని చామలపల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్, బిజెపి కార్యకర్తలు 60మంది ఆయన సమక్షంలో బిఆర్ఎస్ పార్టీలో చేరారు. వారికి ఆయన గులాబి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ గత 6ఏళ్లలో జరగని అభివృద్ధి తెలంగాణ రాష్ట్రం స్వరాష్ట్రంలో మునుగోడు నియోజకవర్గంలో పరుగులు పెడుతుందని అన్నారు. అనంతరం సామర్లపల్లి గ్రామానికి చెందిన మరల శంకర్ యాదవ్ ప్రభుత్వ పథకాలపై రచించి నిర్మించిన పాటల సిడిని ఆయన ఆవిష్కరించారు. పార్టీలో చేరినవారిలో తనుకునూరి కృష్ణయ్య, ఆవుల యాలాద్రి, నాగటి కుశలయ్య, నాగులు, మాజీ సర్పంచ్ కలకొండ మారయ్య, రాములు, వెంకటయ్య, యాదాద్రి, మంగళపల్లి వెంకటయ్య, రాచకొండ వెంకటాచారి, జంగయ్య, రాములు, ఆచారి, ఆంజనేయులు, లక్ష్మయ్య, మల్లయ్య రఘుపతి, యేసు ఉన్నారు. కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల యువజన విభాగం అధ్యక్షులు ఉజ్జిని అనిల్ రావు, గ్రామ శాఖ అధ్యక్షుడు మేక బాస్కర్ రెడ్డి, ఎంపిటిసి పెందోట వెంకటమ్మ వెంకటయ్య, మేక కరుణాకర్‌రెడ్డి, గొల్లూరి యాదగిరి, తదితరులు పాల్గొన్నారు.

# సొంత నిధులతో గుంతలు పూడ్చివేత



ఆలేరు, జూలై 24, ప్రభాతవార్త:

ఆలేరు మున్సిపల్ పరిధిలో రఘునాథపురం, పోచమ్మ గుడి వెళ్లే మార్గంలో అండర్‌పాస్ పనులు చేపడుగుతుండడంతో సిద్దిపేట, పోచన్నపేట, కొలనుపాక, వైపు వెళ్లే వాహనాలు దుర్గమ్మగుడి నుండి హైవే వెహికల్ పోతుండడంతో గుంతలు ఏర్పడి వాహనాదారులకు తీవ్ర ఇబ్బంది పడుతుండడంతో కాంగ్రెస్ పార్టీ మొదటి వార్డు కౌన్సిలర్ చింతలపాణి సునీత శ్రీనివాస్‌రెడ్డి వెంటనే స్పందించి తన సొంత నిదులతో దుర్గమ్మ గుడి వద్ద గల రైల్వే బ్రిడ్జి కింద జేసీబీ పెట్టి గుంతలను పూర్తి వేయించారు. వాహనాదారులు గుంతలను పూడ్చి వేయించినందుకు కౌన్సిలర్‌కు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ అద్యక్షులు ఎంఎ ఇజాజ్, ఎండి బాబా, శేకర్ తదితరులు పాల్గొన్నారు.

# గ్రీవెన్స్‌లో పలు ఫిర్యాదులను పరిశీలించిన జిల్లా ఎస్పి కె.అపూర్వరావు



ప్రభాతవార్త ప్రతినిధి, నల్లగొండ:

ప్రతి సోమవారం ప్రజలకు సౌకర్యార్థం నిర్వహించే గ్రీవెన్స్‌డేలో భాగంగా ఈ రోజు జిల్లా పోలీస్ కార్యాలయంలో జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన దాదాపు 40 మంది అర్జీదారులతో నేరుగా మాట్లాడి తమ సమస్యల ను తెలుసుకొని సంబంధిత అధికారులతో ఫోన్‌లో మాట్లాడి పూర్తి వివరాలు సమర్పించాలని ఆదేశించారు. ఈరోజు వచ్చిన ఫిర్యాదులు భూ సమస్యలు, భార్యభర్తల మధ్య విభేదాలు, ఫైనాన్స్ సమస్యల పైన ఫిర్యాదులు రావడం జరిగిందని తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రజలకు పోలీస్‌శాఖను మరింత చేరువ చేయడం లక్ష్యంగా ప్రజా సమస్యలను పరిష్కరించే విధంగా కృషి చేస్తున్నామని అన్నారు. పోలీస్ స్టేషన్‌కి వచ్చిన ఫిర్యాదుదారులతో మర్యాదగా మాట్లాడి వినతులు స్వీకరించి సంబంధిత ఫిర్యాదులపై క్షేత్రస్థాయిలో పరిశీలించి వేగంగా స్పందించి బాధితులకు న్యాయం జరిగే విధంగా చూడాలని, ఫిర్యాదుదారునికి భరోసా, నమ్మకం కలిగించాలని అన్నారు. ఎవరైనా చట్టవ్యతిరేకమైన చర్యలు చేస్తూ శాంతి భద్రతలకు భంగం కలిగించే వారి పట్ల కఠినంగా వ్యవహరించాలని అన్నారు.

# స్కూల్ స్వీపర్లను పర్మినెంట్ చేయాలి

నల్లగొండటౌన్ జూలై 24 ప్రభాతవార్త

జిల్లా పరిషత్, మండల పరిషత్ పాఠశాలల్లో పని చేస్తున్న స్కూల్ స్వీపర్లను పర్మినెంట్ చేయాలని సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు ఎండి.సలీం ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం నల్లగొండ జిల్లా పరిషత్ కార్యాలయం ముందు రిలే నిరాహార దీక్షలు చేస్తున్న స్కూల్ స్వీపర్ల దీక్ష శిబిరానికి హాజరై మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా సలీం మాట్లాడుతూ పాఠశాలల్లో అతి తక్కువ వేతనాలకు పని చేస్తున్న స్వీపర్లను పర్మినెంట్ చేయాలని డిమాండ్‌చేశారు. రిటైర్డ్ అయిన వారిస్థానంలో వారసులకు ఉద్యోగాలివ్వాలని, రిటైర్ మెంట్ బెనిఫిట్ కింద రూ.15లక్షలు ఇవ్వాలని, నెలకు రూ.10,500లు పెన్షన్ సౌకర్యం కల్పించే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు. ఖాళీ పోస్టులు భర్తీ చేయాలని, అర్హత కలిగిన వారికి జూనియర్ అసిస్టెంట్లుగా పదోన్నతి కల్పించాలని కోరారు. ఈ కార్య క్రమంలో జిల్లా సహాయ కార్యదర్శి దండెంపల్లి సత్తయ్య, స్వీపర్ల సంఘం జిల్లా అధ్యక్షులు పనస నర్సింహగౌడ్, ఎల్లయ్య, హనీఫ్, మేడిగ నాగయ్య, పూలమ్మ, ఇస్మాయిల్, స్వామి, అజిత్, సోమలింగమ్మ , చాంద్‌పాషా, యాదయ్య, ఎల్లమ్మ, వెంకన్న, గౌసియాబేగం తదితరులు పాల్గొన్నారు.

# మోకాళ్లపై నిలబడి నిరసన

గుర్రంపోడ్, జూలై 24, ప్రభాతవార్త:

గుర్రంపోడ్ మండల కేంద్రంలోని ఎంపిడిఓ ఆఫీస్ ముందు గ్రామపంచాయతీ కార్మికులు చేస్తున్న సమ్మె 19వ రోజుకు నిరసనగా కార్మికులందరూ మోకాళ్లపై నిలబడి నిరసనలు తెలిపారు. ఈ సందర్భంగా వాళ్ళు మాట్లాడుతూ కనీస వేతనాలు ఇవ్వాలని, పంచాయతీలలో కొత్త చేరిక కార్మికులకు తీర్మానం ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు సర్వయ్య, కామేశ్వర్, ఉపాధ్యక్షులు, ఆంజనేయులు, క్రాంతికుమార్, నరేష్ గ్రామపంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# మాదిగలు ఐక్యమై రాజ్యాధికారం సాధించుకోవాలి

## -వ్యవస్థాపక అధ్యక్షులు మంద కృష్ణమాదిగ

*మిర్యాలగూడ రూరల్, జూలై 24 ప్రభాతవార్త*

ఎస్సీ వర్గీకరణ సాధించే వరకు ఎంఆర్పిఎస్ ఉద్యమం ఆగదని సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు మంద కృష్ణమాదిగ అన్నారు. మిర్యాలగూడ మండలం సుబ్బారెడ్డిగూడెంలో డాక్టర్ అంబేద్కర్, బాబు జగ్జీవన్‌రాంల విగ్రహాలను ఆవిష్కరించిన అనంతరం ఏర్పాటు చేసిన సభలో ఆయన మాట్లాడుతూ వెనుకబడిన కులాల తరగతుల అభివృద్ధికి సంక్షేమం కోసం ముందు చూపుతో రాజ్యాంగం రిజర్వేషన్ కల్పించిన మహనీయుడు అంబేద్కర్ అని కొనియాడారు. రాష్ట్ర ప్రభుత్వం వివక్ష మానుకోవాలని, 1శాతం జనాభా లేని వెలమలకు 4మంత్రి పదవులు, రెడ్లకు 6 మంత్రి పదవులు ఇచ్చిన సిఎం కెసిఆర్ 10మంది దళిత ఎమ్మెల్యేలుంటే ఒక్కరికి మంత్రి పదవి ఇవ్వలేదన్నారు. మాదిగలు ఐక్యమై రాజ్యాధికారం సాధించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ఆగ్రో చైర్మన్ తిప్పన విజయసింహారెడ్డి, ప్రొఫెసర్ ఖాసీం, అంబటి నాగయ్య, మట్టిమనిషి వేనేపల్లి పాండురంగారావు, కొమ్ము శ్రీనివాస్, మంద సైదులు, మంద శివ, నాగేష్, రమేష్, సతీష్, మదువు శ్రీనివాస్, నాగయ్య తదితరులు పాల్గొన్నారు.



# పంచాయతీ కార్మికుల సమస్యలను పరిష్కరించాలి:

*మిర్యాలగూడ రూరల్, జూలై 24 ప్రభాతవార్త*

పంచాయతీ కార్మికుల సమస్యలను పరిష్కరించాలని చేస్తున్న నిరవధిక సమ్మెకు సోమవారం స్థానిక మిర్యాలగూడ మండల పరిషత్ కార్యాలయంలో కాంగ్రెస్ యువ నాయకులు చల్ల తేజ ఆర్థిక సహాయం అందజేసి అండగా నిలిచారు. అనంతరం సంఘీభావం తెలిపారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మల్టీపర్పస్ వర్కర్ విధానంతో పంచాయతీ కార్మికులకు తీరని అన్యాయం జరుగుతుందన్నారు. అర్హులైన వారందరినీ క్రమబద్ధీకరించాలని, ప్రత్యేక గ్రాంట్ ద్వారా వేతనాలను అందించాలన్నారు. కార్మికులకు అండగా కాంగ్రెస్ పార్టీ ఉంటుందన్నారు. జనాభా ప్రాతిపదికన కార్మికులను నియమించి వేతనాలతో పాటు ప్రతి నెల వేతనాలు చెల్లించే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు చెన్నబోయిన వీరయ్య, బుచ్చయ్య, శివ, అనూక్, దైద నాగయ్య, నీరుడు రామయ్య, ముద్దం మట్టయ్య, దైద వెంకటయ్య, సరస్వతి, మట్టయ్య, బిక్షం, కోటయ్య, శ్రీను తదితరులు పాల్గొన్నారు.



# బిఆర్ఎస్ మండల కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా కేటీఆర్ జన్మదిన వేడుకలు

*గుండాల ప్రభాతవార్త:*

బిఆర్ఎస్ మండల కమిటీ ఆధ్వర్యంలో రాష్ట్ర మంత్రి కల్వకుంట్ల తారక రామారావు జన్మదిన వేడుకలను సోమవారం మండల కేంద్రంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి మిఠాయిల పంపిణీ నిర్వహించారు. అనంతరం రోగులకు పండ్లు, బ్రెడ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు ఎండి.ఖలీల్, మాజీ ఎంపీపీ సంఘీ వేణుగోపాల్ యాదవ్, మాజీ జెడ్పీ వైస్ చైర్మన్ గడ్డమీద పండరి, వైస్ ఎంపీపీ మహేశ్వరం, మహేందర్‌రెడ్డి, ఆల్డా డైరెక్టర్ ఇమ్మడి దశరథ గుప్తా, సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షులు ధార సైదులు, నాయకులు గార్లపాటి సోమిరెడ్డి, గిరి కత్తుల శ్రీనివాస్ గౌడ్, కొమ్ము గళ్ళ దయాక్, మొగులాల్, అట్లా రంజిత్‌రెడ్డి, పిట్టల పూర్ణచందర్, పురుగుల మచ్చగిరి, గూడ మధుసూదన్ గౌడ్, రాగం సోమన్న, కాసం నగేష్ తదితరులు పాల్గొన్నారు.



# ప్రజలను మోసం చేయడంలో కేసీఆర్ దిట్ట

## -డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు ఇవ్వాలని భువనగిరిలో బీజేపీ ధర్నా

*భువనగిరి ప్రభాతవార్త:*

బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు కిషన్‌రెడ్డి పిలుపు మేరకు యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టరేట్ ముందు డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు ఇవ్వాలని బీజేపీ ఆధ్వర్యంలో కలెక్టర్ ధర్నా నిర్వహించారు. బీజేపీ సీనియర్ నాయకులు నల్ల నర్సింగ్‌రావు అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో మాజీ ఎంపీ బూర నర్సయ్య గౌడ్, బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గూడూరు నారాయణరెడ్డి పాల్గొని మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చకుండా కాలయాపన చేస్తున్నాడని విమర్శించారు. కాళేశ్వరం, మిషన్ కాకతీయ వంటి పథకాలలో కమీషన్లు వస్తే అమలు చేశారని, ఇంటికో ఉద్యోగం, నిరుద్యోగ భృతి, డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు, దళిత, గిరిజనుల కోసం మూడెకరాల భూమి, కేజీ టూ పీజీ ఉచిత విద్య వంటి పథకాలలో కమిషన్లు లేవు కాబట్టి వాటిని అమలు చేయలేదని, దళిత బంధ ఆశా చూపి దళితులను మోసం చేస్తున్నాడని విమర్శించారు. రాష్ట్రంలో 23 లక్షల పేద, మధ్యతరగతి వాళ్లకు సొంత ఇళ్ల లేక అవస్థలు పడుతుంటే, ముఖ్యమంత్రి కేసీఆర్ మాత్రం 70 వేల డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను కట్టించి, 30 వేల ఇండ్లు మాత్రమే పంపిణీ చేసి గొప్పలు చెప్పుకుంటున్నాడని అన్నారు. ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డి నియోజకవర్గ ప్రజల అభివృద్ధి కోసం కాకుండా బస్వాపూర్ ప్రాజెక్ట్‌లో ముంపుగ్రామాల ప్రజలను మోసం చేశారని, ట్రిబుల్ ఆర్ భూ బాధితులకు అలైన్‌మెంట్ మార్పించకుండా అన్యాయం చేశారని అన్నారు. రాబోయే కాలంలో కిషన్‌రెడ్డి నాయకత్వంలో బీజేపీ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసి పేద, మధ్యతరగతి కుటుంబాల సొంత ఇళ్ల కలను సాకారం చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర క్యావర్గ సభ్యులు పాశం భాస్కర్, దాసరి మల్లేశం, పడాల శ్రీనివాస్, వట్టిపల్లి శ్రీనివాస్ గౌడ్, సుదగాని హరిశంకర్ గౌడ్, పోతవిశెట్టి రవీందర్, కిసాన్ మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పడమటి జగన్మోహన్‌రెడ్డి, మైనార్టీ రాష్ట్ర నాయకులు మహమూద్, జిల్లా మహిళా మోర్చా అధ్యక్షురాలు సువి లావణ్య, ఓబీసీ జిల్లా అధ్యక్షుడు దుర్గాపతి లక్ష్మీనారాయణ గౌడ్, పార్లమెంట్ కన్వీనర్ బంగారావు రంగస్వామి, అసెంబ్లీ కన్వీనర్లు చిక్కా కృష్ణ, శ్రీనివాస్, పట్టణ పార్టీ అధ్యక్షులు పాదరాజు ఉమాశంకర్, మండల పార్టీ అధ్యక్షులు నల్ల మాస శేఖర్ గౌడ్, సూర్యకంటి జంగారెడ్డి, చొక్కా రెడ్డి, సుధాకర్, సత్యం, రాఘవేందర్, మల్లారెడ్డి, జహంగీర్, ఫకీర్ రాజేందర్‌రెడ్డి, బలరాం, దొంత సుమిత్ర, వైజయంతి, మల్లికా తదితరులు పాల్గొన్నారు.



## మిర్యాలగూడ వార్త



# ఎన్‌బిఆర్ ఫౌండేషన్ అధ్వర్యంలో..మంత్రి కెటిఆర్ జన్మదిన వేడుకలు

*మిర్యాలగూడ క్రైం, జూలై 24 ప్రభాతవార్త*



బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్ పుట్టిన రోజు సందర్భంగా సోమవారం మిర్యాలగూడ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎన్‌బిఆర్‌ఫౌండేషన్ చైర్మన్ నల్లమోతు సిద్ధార్థ అధ్వర్యంలో కేక్‌కట్ చేసి నాయకులు, కార్యకర్తలకు మిఠాయి పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ బుచ్చయ్య, వైస్‌చైర్మన్ వీరకోటిరెడ్డి, కౌన్సిలర్లు రమేష్, ఇలియాస్‌తో పాటు దినేష్,శ్రావణ్‌రెడ్డి, వినోద్, మహేష్, గయాజ్, ముబీన్ తదితరులు పాల్గొన్నారు.

# బిటెక్ విద్యార్థి అదృశ్యం

*మిర్యాలగూడ క్రైం, జూలై 24 ప్రభాతవార్త*



బిటెక్ విద్యనభ్యసిస్తున్న విద్యార్థి అదృశ్యమైన ఘటన సోమవారం ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. మిర్యాలగూడ మండలం వాటర్ ట్యాంక్‌తండాకు చెందిన బిటెక్ ద్వితీయ సంవత్సరం చదువుతున్న ధానావత్ కార్తీక్(20) అదృశ్యమయ్యారు. కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం సంగారెడ్డిలోని ఐఐటిలో మ్యాథమెటిక్స్ అండ్ కంప్యూటర్ ఇంజనీరింగ్ ద్వితీయ సంవత్సరం చదరువుతున్న కార్తీక్ ఈనెల 17న సికింద్రాబాద్‌లోని రైల్వే స్టేషన్ నుండి బయలు దేరి 18న వైజాగ్ రైల్వేస్టేషన్ వరకు వెళ్లినట్లు సిసి పుటేజిలో ఆధారాలున్నాయని తెలిపారు. అక్కడ బేకరి, బీచ్‌లలో తచ్చాడిన అనంతరం సెల్ స్విచ్ ఆఫ్ కావడంతో తల్లిదండ్రులు కన్నీరుమున్నీరుగా విలపిస్తున్నారు. సమాచారం తెలిసిన వారు సెల్: 7995703845,7893101821లకు సమాచారం ఇస్తే పారితోషికం ఇవ్వబడుతుందని పేర్కొన్నారు.

# సిఎం చిత్రపటానికి పాలాభిషేకం

*మిర్యాలగూడ క్రైం, జూలై 24 ప్రభాతవార్త*



రెవిన్యూశాఖలో మస్నూరిలుగా పనిచేస్తున్న వీఆర్ఎలను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తిస్తూ సోమవారం తెలంగాణ ప్రభుత్వం జిఓ నెం: 81 విడుదల చేసింది. ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తిస్తూ జిఓ విడుదల పట్ల విఆర్ఎలు మిర్యాలగూడ తహశీల్దార్ కార్యాలయం వద్ద సిఎం కెసిఆర్ చిత్రపటానికి పాలాభిషేకం చేసి హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో విఆర్ఎలు సురేష్, సైదులు, నాగయ్య, చంద్రయ్య, శ్రావణ్, భాషా, చాంద్, రామచంద్రు, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# పత్తి పంటలను పరిశీలించిన వ్యవసాయ అధికారులు

*మోటకొండూరు ప్రభాతవార్త:*

మండలంలోని సికిందర్ నగర్ గ్రామ పరిధిలోని పత్తి పంట ఇటీవల కురిసిన భారీ వర్షాలకు పంటలన్నీ దెబ్బ తిన్నాయని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. సోమవారం మండల వ్యవసాయ అధికారి సుబ్బూరి సుజాత, ఏరువాక భువనగిరి శాస్త్రవేత్త మధు శేఖరతో కలిసి పత్తి పంటలను సందర్శించారు. రైతులకు పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో ఏఈఓ సంధ్య, విద్యార్థులు, రైతులు బాల్ద వెంకటేశం, బుగ్గ సత్యనారాయణ, బచ్చ శ్రీశైలం, బుగ్గ జనార్ధన్, నారి మల్లయ్య, రేగు ఉపేందర్, అమరేశ్, బలస్వామి, మద్దయ్య పాల్గొన్నారు.

# ఘనంగా మంత్రి కేటీఆర్ జన్మదిన వేడుకలు

మోతె, జూలై 24, ప్రభాతవార్త:

తెలంగాణ రాష్ట్ర ఐటీ, మున్సిపల్ శాఖ మంత్రి, బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారకరామారావు జన్మదిన వేడుకలను స్థానిక శాసనసభ్యులు బొల్లం మల్లయ్యయాదవ్ ఆదేశానుసారం బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు శీలం సైదులు యాదవ్, జిల్లా నాయకులు ఏలూరు వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో సోమవారం మండల కేంద్రంలోని కస్తూరిబా నాయకులు విద్యార్థుల సమక్షంలో కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేసి, పాఠశాలలో మొక్కలు నాటారు. అనంతరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో రోగులకు పండ్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఐటీశాఖ మంత్రిగా ఉంటూ దేశంలోనే తెలంగాణ రాష్ట్రాన్ని నెంబర్‌వన్‌గా





నిలిపిన ఘనత కేటీఆర్‌కే దక్కుతుందని ప్రభుత్వ పాలనతో పాటు పార్టీ బాధ్యత చేపట్టి పార్టీని మరింత బలోపేతం చేసే దిశగా కేటీఆర్ ప్రణాళికలు రూపొందిస్తున్నారని రానున్న ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీని గెలిపించి హ్యాట్రిక్ సాధించడంలో కేటీఆర్ ఎంతో ప్రాముఖ్యత వహించనున్నారని ఇలాంటి నాయకులు నిండు నూరేళ్ల పుట్టినరోజు వేడుకలు జరుపుకోవాలని ఆకాంక్షిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి మద్ది మధుసుదన్‌రెడ్డి, మండల నాయకులు మిక్కిలిని సతీష్‌బాబు, యూత్ అద్యక్షులు జానీపాషా, ఎంపీటీసీలు విద్యావతి వెంకటరెడ్డి, సంగ్రబ మధు, సర్వారం సొసైటీ వైస్ చైర్మన్ పల్స్ మల్సూరు, మాజీ జెడ్‌పీటీసీ నవెలే పుష్ప రామకోటయ్య, జిల్లపెల్లి ముత్తయ్య, దోసపాటి నరేష్, సాజ్య నాయక్, దేవేందర్, అశోక్, రాము, సుధాకర్, నవీన్, మహేష్, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# ఆలేరులో కేటీఆర్ కాలనీ

ఆలేరు, జూలై 24, ప్రభాతవార్త:

ఆలేరు మున్సిపల్ పరిధిలో ఇటీవల ఆలేరు అభివృద్ధిలో బాగంగా చేపట్టిన అండర్‌పాస్ నిర్మాణంలో ఇండ్లు కోల్పోయిన బాదితులకు ఆలేరు ఎమ్మెల్యే సునీత మహేందర్‌రెడ్డి సహకారంతో బీరప్పగడ్డకు కేటాయించిన స్థలానికి తెలంగాణ రాష్ట్ర ఐటీ, పురపాలక శాఖమంత్రి వర్యులు కల్వకుంట్ల తారక రామారావు జన్మదిన సందర్భంగా మున్సిపల్ చైర్మన్ వస్పరి శంకరయ్య ప్రారంబోత్సవం చేసి కేటీఆర్ కాలనీగా నామకరణం చేశామని అన్నారు. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ అండర్‌పాస్ నిర్మాణంలో నష్టపోయిన అందరికీ పరిహారం అందించేలా సహకరించిన ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ సునీత మహేందర్‌రెడ్డి ప్రత్యేక దన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పట్టణ అద్యక్షులు పుట్ట మల్లేష్, కౌన్సిలర్లు బేతి రాములు,



మోర్తల సునీత రమణారెడ్డి, కందుల శ్రీకాంత్, మాజీ అద్యక్షులు మొరిగాడి వెంకటేస్, ఏఎంసీ వైస్ చైర్మన్ పోరెడ్డి శ్రీనివాస్, జిల్లా గ్రంథాలయ డైరెక్టర్ ఆడెపు బాలస్వామి, ఏఎంసీ డైరెక్టర్ పత్తి వెంకటేష్, ఎండి ఫయాజ్, బింగి గణేష్, కాసుల బాద బన్నీ తదితరులు పాల్గొన్నారు.

# అర్హులైన నిరుపేదలందరికీ ఇళ్లు ఇవ్వాలి

ప్రభాతవార్త, సూర్యాపేట

అర్హులైన నిరుపేదలందరికీ డబుల్ బెడ్ రూమ్ ఇళ్లు ఇవ్వాలని డిమాండ్ చేస్తూ బిజెపి ఆధ్వర్యంలో సోమవారం కలెక్టర్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు. పెద్ద ఎత్తున పార్టీ శ్రేణులు నినాదాలు చేశారు. ముఖ్య అతిథిగా హాజరైన మాజీ ఎంపి రవీందర్‌నాయక్ మాట్లాడుతూ అర్హులైన పేదలందరికీ స్వంత ఇళ్లు నిర్మించి ఇవ్వాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అర్హులందరికీ ఇళ్లు ఇవ్వడంలో రాష్ట్ర ప్రభుత్వం విఫలమైందన్నారు. రూ. 30 వేల కోట్లతో ప్రారంభమైన కాళేశ్వరం ప్రాజెక్టును లక్షా నలబై వేల కోట్లతో నిర్మించారంటే ప్రజలు అర్థం చేసుకోవాలన్నారు. మిషన్ భగీరథ పూర్తి స్థాయిలో అమలు జరగలేదన్నారు. నేటికీ గ్రామాల్లో మిషన్ భగీరథ ట్యాంకులు నిరుపయోగంగా ఉన్నాయన్నారు. జిల్లా బిజెపి అధ్యక్షుడు బొబ్బా భాగ్యరెడ్డి ఆధ్వర్యంలో జరిగిన ధర్నాలో బిజెవైఎం రాష్ట్ర నాయకులు సంకినేని వరుణ్‌రావు మాట్లాడుతూ స్వంత ఇంటి కల కలగానే మిగిలిందన్నారు. ఆంధ్రప్రదేశ్‌లో ప్రధాన మంత్రి ఆవాజ్ యోజన పథకం ద్వారా 20 లక్షలకు పైగా ఇళ్లు నిర్మిస్తే తెలంగాణలో ముఖ్యమంత్రి కెసిఆర్ లక్ష ఇళ్లు కూడా నిర్మించకపోవడం శోచనీయమన్నారు. ధనిక రాష్ట్రమని చెప్పుకునే కెసిఆర్ తెలంగాణను అప్పుల రాష్ట్రంగా మార్చారన్నారు. సూర్యాపేట నియోజకవర్గంలో నిర్మించిన ఇళ్లు అర్హులందరికీ అందించాలన్నారు. రాష్ట్రంలో బిజెపి అధికారంలోకి వస్తే ప్రధాన మంత్రి ఆవాజ్ యోజన పథకం కింద రాష్ట్రంలోని నిరుపేదలందరికీ స్వంత ఇంటి కల నెరవేరుతుందన్నారు. బిజెపి నాయకులు పాల్గొన్నారు.

# దేవాలయ నిర్మాణానికి విరాళం

మద్దిరాల 24 ప్రభాతవార్త



మండలంలోని చిన్న నెమిల ఆవాస ప్రాంతమైన గుట్టకాడి తండాలో తండా వాసులు నిర్మించ తలపెట్టిన శ్రీ శివుడు సురేష్ దేవాలయం నిర్మాణానికి ఆరాధ్య ఫౌండేషన్ చైర్మెన్ తాడోజు వాణి శ్రీకాంత్ దేవాలయ కమిటీకి లక్ష రూపాయల భారీ విరాళాన్ని అందించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రజలు కులమతాలకతీతంగా భక్తి భావాన్ని అలవర్చుకోవాలని అన్నారు. అనంతరం మండలంలోని చౌల్ల తండాలో స్వతంత్ర సమర యోధులు సిపిఎం పార్టీ నాయకులు లచ్చిరామ్ నాయక్ అనారోగ్యంతో మృతి చెందగా మృతదేహంపై పూలమాలలు వేసి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆరాధ్య ఫౌండేషన్ మండల బాధ్యులు తన్నీరు మహేష్, బద్రి, యాదగిరి, మధు, ఆచారి, సురేష్, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# పశు వైద్యశాల తీసేదెప్పుడు

తిరుమలగిరి 24 ప్రభాతవార్త

తిరుమలగిరి మండల కేంద్రంలో ఉన్న పశు వైద్య శాల ఎప్పుడు తీస్తారో ఎప్పుడు తీయరో అధికారులకే తెలియాలని గొర్రెల మేకల పెంపకందారుల సంఘం జిల్లా అధ్యక్షుడు కడెం లింగయ్య అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని తాళం వేసి ఉన్న పశువుల దవాఖానాను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పశు వైద్య శాల ఎప్పుడు తాళం వేసే ఉంటుందని ఎప్పుడైన తాళం తీసే అధికారులు ఉంటున్నారా అని అధికారులు ఉన్న వైద్యానికి గోళీలు లేవంటున్నారని ఈ విషయాన్ని జిల్లా అధికారుల దృష్టికి అనేక దఫాలుగా తీసుకెళ్లిన ఫలితం లేదన్నారు. పశు వైద్యాధికారి ఇక్కడ అనేక సంవత్సరాలుగా పనిచేయడం వలన విధులకు సక్రమంగా హాజరుకావడం లేదని ఆయన అన్నారు. రైతులు, గొర్రెల కాపరులు అనేక ఇబ్బందులు పడుతున్నారని తక్షణమే అధికారులు స్పందించి ఇక్కడ నుండి ట్రాన్స్‌ఫర్ చేసి కొత్త పశు వైద్య డాక్టర్‌ను నియమించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో సత్యనారాయణ తదితరులు ఉన్నారు.

## సూర్యాపేట వార్త

# ట్రాక్టర్ యూనియన్ ఆధ్వర్యంలో టిఫిన్ బాక్సులు పంపిణీ

ఆలేరు, జూలై 24, ప్రభాతవార్త:



ఆలేరు మున్సిపల్ పరిధిలో 10వ వార్డుకు చెందిన గూడేపు వెంకటేస్ ఇటీవల మృతి చెందడంతో ఈ విషయాన్ని తెలుసుకుని సోమవారం రోజున శ్రీ మల్లికార్జున ట్రాక్టర్ యూనియన్ సభ్యులు యూనియన్ అధ్యక్షులు, కమిటీ మెంబర్స్ ఆధ్వర్యంలో వెంకటేష్ జ్ఞాపకార్ధంగా సందర్భంగా టిపిన్ బాక్సులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా అద్యక్షులు జూకంటి ఐలయ్య మాట్లాడుతూ వెంకటేష్ మృతితో ట్రాక్టర్ యూనియన్‌కు తీరనిలోటని, ఆయన పవిత్రమైన ఆత్మకు శాంతి చేకూరాలని కోరారు. ఈ కార్యక్రమంలో యూనియన్ సభ్యులు నర్సిరెడ్డి, మండల రాంమూర్తి, కోనపురం నాగరాజు, సుక్క పరుశరాములు, సుక్క చంద్రయ్య, చుక్క రామస్వామి, విక్రమ్, కరుణాకర్, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# గ్రామపంచాయితీ కార్మికుల సమస్యలను వెంటనే పరిష్కరించాలి

ఆలేరు, జూలై 24, ప్రభాతవార్త:



గ్రామపంచాయితీ కార్మికుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని తెలుగుదేశం పార్టీ నియోజకవర్గ కోఆర్డినేటర్ రేగుబాల నర్సయ్య డిమాండ్ చేశారు. సోమవారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో గ్రామపంచాయితీ కార్మికులు చేస్తున్న సమ్మెకు సంఘీబావం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాలు వాటి పరిసరాలు శుభ్రంగా ఉండాలి అన్నారు. గ్రామపంచాయితీ కార్మికుల పాత్ర కీలకమని అలాంటి వారి న్యాయమైన డిమాండ్ల సాధన కోసం గత 19 రోజులుగా విద్దూరమని ఇకనైనా వారి డిమాండ్లను వెంటనే పరిష్కరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆలేరు పట్టణ తెలుగుదేశం పార్టీ అద్యక్షులు రాచర్ల నర్సింహులు, ప్రధాన కార్యదర్శి వడ్డెమాన్ వెంకటేష్, టీఎన్ఎస్ రాష్ట్రకార్య నిర్వాహక కార్యదర్శి బోగ సంతోష్, కొల్లూరు గ్రామశాఖ అద్యక్షులు కొంతం సిద్దార్ధ, యాదగిరి గుట్ట నాయకులు, కల్లెం బాబురావు, బండకింది కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# పరీక్షలు వాయిదా

నార్కట్‌పల్లి, జూలై 24 ప్రభాతవార్త

కేజీబివి పరీక్షల కారణంగా జూలై 25న జరగాల్సిన పిజి నాలుగవ సెమిస్టర్ పరీక్షలు వియిదా వేస్తున్నట్లు మహాత్మాగాంధి విశ్వవిద్యాలయం పరీక్షల నియంత్రణ అధికారి డా॥మిర్యాల రమేశ్ ఒక ప్రకటనలో తెలిపారు. ఎంబిఏ, ఎంసిఏ, బీటెక్, ఎల్ఎల్‌బి, ఐఎంబిఏ పరీక్షలు యధావిధిగా జరుగనున్నట్లు ఆయన తెలిపారు. 26వ తేదనుండి జరగాల్సిన పరీక్షలు ముందుగా ప్రకటించిన టైం టైబుల్ ప్రకారమే నిర్వహించబడతాయని, పూర్తి వివరాలను విశ్వవిద్యాలయ వైబ్సైట్‌లో పొందుపరిచినట్లు ఆయన తెలిపారు.

# గ్రామపంచాయతీ కార్మికుల సమస్యలను పరిష్కరించాలి

భూధాన్‌పోచంపల్లి, ప్రభాతవార్త :
గ్రామపంచాయతీ కార్మికుల సమస్యలను పరిష్కరించాలని సీఐటీయూ (సీపీయం అనుబంధం) మండల కన్వీనర్ మంచాల మధు రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం గ్రామపంచాయతీ కార్మికులు చేస్తున్న రాస్తారోకో మద్దతు తెలిపిన అనంతరం ఆయన మాట్లాడుతూ .. పంచాయతీ కార్మికుల సమ్యలను పరిష్కరించడంలో రాష్ట్ర ప్రభుత్వం పూర్తి విఫలమైందని, గ్రామపంచాయతీ కార్మికులను సమస్యలు వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. గ్రామపంచాయతీ కార్మికులు కొన్ని సంవత్సరాలుగా రూ.100 నుండి కష్టపడుతూ గ్రామాలలో సేవలందిస్తూ గ్రామాన్ని అందచిందంగా కీలక పాత్ర పోషిస్తూ గ్రామాన్ని నిత్యం శుభ్రపరుస్తూ ఇంటింటికి నీటినందిస్తూ గ్రామంలో ఎలాంటి అపరిశుభ్రంగా ఉండకుండా జాగ్రత్తలు తీసుకుంటూ రోజు గ్రామంలో పనిచేస్తూ కాలం గడుపుతూ వచ్చారు కానీ వారి బ్రతుకులు మాత్రం ప్రభుత్వం మారినా కార్మికుల బ్రతుకుల మారలేదని, అనేక పోరాటాల ద్వారా కొంత వేతనం పెరిగిన కార్మికుల కుటుంబాలు గడిచే పరిస్థితి లేదని, చాలి చాలని వేతనాలతో కుటుంబాన్ని లాగుతూ గ్రామంలో అనేక సేవలు అందిస్తున్నారని, అలాంటి వారిని రాష్ట్ర ప్రభుత్వం కనీస వేతనాలు ఇవ్వకుండా వెట్టి చాకిరి చేయిస్తుందని ఆరోపించారు. ఇప్పటికైనా గ్రామపంచాయతీ కార్మికుల సమస్యలను తక్షణమే పరిష్కరించాలని లేకుండా సీపీయం పార్టీ ఆధ్వర్యంలో కార్మికులకు అండగా ఉండి పెద్ద ఎత్తున ఆందోళనలు నిర్వహిస్తామని వారు ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ కార్మికులు చాన్‌పాషా, లింగస్వామి, ఉపేందర్‌బాబు, శారద, శంకర్‌స్వామి, పద్మ, నరసింహా, రాణి, శైలజ, యాదమ్మ, రామచంద్రం, నరేష్, లక్ష్మమ్మ, శశికళ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ జన్మదిన వేడుకలు

ఆత్మకూరు(ఎం) ప్రభాతవార్త:
తెలంగాణ రాష్ట్ర పురపాలక శాఖ, ఐటీ శాఖ మంత్రి, బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారకరామారావు జన్మదినం సందర్భంగా సోమవారం ఆత్మకూరు(ఎం) మండల కేంద్రంలో మండల పార్టీ అధ్యక్షులు బీసు చందర్ గౌడ్ ఆధ్వర్యంలో కేక్ కట్ చేయడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. యాదగిరిగుట్ట లక్ష్మీ నర్సింహస్వామి వారి ఆశీస్సులుతో భవిష్యత్‌లో ఇంకా ఎన్నో పదవులు పొందాలని, తెలంగాణ రాష్ట్రంను ఐటీ రంగంలో ఇంకా అభివృద్ధి చేస్తూ, తెలంగాణ రాష్ట్రమును ప్రపంచంలో అగ్రగామిగా నిలబెట్టాలని కోరుకుంటూ జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. అదేవిధంగా స్థానిక ప్రభుత్వ ఆసుపత్రిలో పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ మండల పార్టీ అధ్యక్షులు, కూరెళ్ళ సర్పంచ్ బాషబోయిన ఉప్పలయ్య యాదవ్, రైతుబంధు సమితి జిల్లా డైరెక్టర్ కోరె బిక్షపతి, సర్పంచుల ఫోరం అధ్యక్షులు లగ్గాని రమేష్



గౌడ్, జిల్లా నాయకులు కాంబోజు భానుప్రకాష్; మండల సెక్రెటరీ జనరల్ యాస రంగారెడ్డి, మోత్కూరు మార్కెట్ కమిటీ డైరెక్టర్ గడ్డం దశరథ గౌడ్, మండల మహిళా విభాగం అధ్యక్షురాలు సోలిపురం అరుణ, మండల ఉపాధ్యక్షులు బెజ్జంకి బిక్షం, కొరటికల్ సర్పంచ్ కోల సత్తయ్య గౌడ్, దొంద పురుషోత్తం రెడ్డి, మైనార్టీ సెల్ అధ్యక్షులు ఎండీ.అజీమొద్దీన్, ఆత్మకూరు గ్రామశాఖ అధ్యక్షులు కోరె వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

# భువనగిరిలో అంబేద్కర్ భవనం పూర్తికి కావల్సినన్ని నిధులను విడుదల చేస్తాం

భువనగిరి ప్రభాతవార్త:
యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రంలో అంబేద్కర్ భవన నిర్మాణం పూర్తి చేయడానికి కావలసినన్ని నిధులు విడుదల చేసి అన్ని చర్యలు తీసుకుంటామని రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గుంటకండ్ల జగదీష్‌రెడ్డి తెలిపారు. ఈ మేరకు సోమవారం ఉదయం భువనగిరి బార్ అసోసియేషన్ అధ్యక్షుడు నాగరం అంజయ్య ఆధ్వర్యంలో న్యాయవాదుల బృందం హైదరాబాదులో మంత్రి జగదీషన రెడ్డిని కలిసి, అంబేద్కర్ భవన నిర్మాణ విషయాన్ని ప్రస్తావించారు. ఈ మేరకు మంత్రి జగదీష్ రెడ్డి మాట్లాడుతూ.. అంబేద్కర్ భవన నిర్మాణానికి మంజూరు అయిన రెండు కోట్ల నిధుల నుండి 40 లక్షల వ్యయం చేసి నిర్మాణం కొనసాగిస్తున్నట్లు చెప్పారు. మిగిలిఉన్న



40 లక్షలతో పాటు అవసరమైన నిధులు మంజూరు చేసి అంబేద్కర్ భవనాన్ని పూర్తి చేయనున్నట్లు ఆయన తెలిపారు.

# నైట్‌హాల్ట్ బస్సును నడిపించాలని ఆర్టీసీ అధికారులకు వినతి

మోత్కూరు ప్రభాతవార్త:
నల్లగొండ జిల్లా కేంద్రం నుండి మోత్కూరుకు నైట్ హాల్ట్ బస్సు ను నడిపించాలని బీసీ రిజర్వేషన్ సాధన సమితి(బీఆర్ఎస్ఎస్) రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులు బుర్ర శ్రీనివాస్ గౌడ్ డిమాండ్ చేశారు. సోమవారం బీసీ రిజర్వేషన్ సాధన సమితి ఆధన్వర్యంలో నల్లగొండ ఆర్టీసీ రీజినల్ మేనేజర్ కార్యాలయంలో ఆర్ఎం అందుబాటులో లేనందున పిఏటూ ఆర్ఎం పాండయ్యకు వినతిపత్రాన్ని అందజేయడం జరిగింది. అనంతరం నల్లగొండ నల్లగొండ డిపో మేనేజర్ కార్యాలయంలో మరో వినతిపత్రం అక్కడ సిబ్బందికి అందజేశారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ మాట్లాడుతూ.. రెండున్నర దశాబ్దాలుగా నార్కట్‌పల్లి డిపో నుండి మోత్కూరుకు నైట్ హాల్ట్ కొనసాగిన ఈ బస్సు అక్కడి డిపో అర్ధంతరంగా ఎత్తి వేయడంలో మోత్కూరు నైట్ హాల్ట్ రాకుండా ఆర్టీసీ అధికారులు కుట్ర చేశాని ఆరోపించారు. ఈ బస్సు లేకపోవడం వల్ల పేద, మధ్య తరగతి విద్యార్థులు, యువకులు, ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం



చేశారు. ఈ బస్సును కొనసాగించినట్లైతే మోత్కూరుతోపాటు గుండాల, అడ్డగూడూరు, ఆత్మకూరు(ఎం), నార్కట్‌పల్లి మండల, ఆయా గ్రామాల ప్రజలకు ఎంతో సౌకర్యం ఉంటుందని తెలిపారు. పీఏటూ ఆర్ఎంను కోరగా ఆయన సానుకూలంగా స్పందించి ఈ బస్సును కొనసాగించే విధంగా చర్యలుతీసుకుంటామని తెలిపారని శ్రీనివాస్ గౌడ్ ఒక ప్రకటనలో తెలిపారు.

# నిష్పక్షపాతంగా ఓటరు సవరణ జరగాలి

గుండాల ప్రభాతవార్త:
ఓటర్ సవరణ కార్యక్రమం నిష్పక్షపాతంగా నిర్వహించాలని జెడ్పీ సీఈఓ కృష్ణారెడ్డి బిఎల్ఓలను ఆదేశించారు. మండల పరిషత్ కార్యాలయంలో బిఎల్ఓలకు నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. 18 ఏళ్ళు నిండిన ప్రతి ఒక్కరు ఓటు హక్కు కోసం దరఖాస్తు చేసుకునేలాగా ఇంటింటి సర్వే చేపట్టాలని బిఎల్ఓలను కోరారు. ఎవరైనా ఓటరు చనిపోతే ఓటర్ జాబితా నుంచి తొలగించాలని ఆయన కోరారు. ఓటర్ జాబితాలు నిష్పక్షపాతంగా తయారుచేస్తే ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు కొనసాగించే అవకాశం



ఉంటుందన్నారు. మొక్కుబడిగా విధులు నిర్వహిస్తే బాధ్యులపై చర్యలు తప్పవని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎండిఓ శ్రీనివాస్, తహసిల్దార్ జ్యోతి, ఎంపీడీఓ శ్రీనివాసులు, ఆర్ఐ వెంకటేశ్వర్లు, ఎవ్ఎం టి.శ్రీధర్, అశోక్ తదితరులు పాల్గొన్నారు.

యాదాద్రి భువనగిరి వార్త

# విద్యుత్‌ఘాతానికి గురై పాడిగేదె మృతి

భూధాన్‌పోచంపల్లి, ప్రభాతవార్త :
భూధాన్‌పోచంపల్లి మండలంలోని పిల్లాయిపల్లి గ్రామంలో కొలనుబాల్‌రెడ్డికు చెందిన పాడి గేదె సోమవారం విద్యుత్ ఘాతానికి గురై మృతిచెందింది. దీంతో రైతు కొలనుబాల్‌రెడ్డి బోరున రోదించారు. పాడి గేదె విలువ రూ.1లక్షల 10వేలు ఉంటుందని పేర్కొన్నారు. కావున రైతును కొలనుబాల్‌రెడ్డి రాష్ట్ర ఆదుకుని విచారణ జరిపి తగు న్యాయం చేయాలని సదరు రైతులు కోరుతున్నారు.

# ఓటర్ లిస్టు తయారీలో బీఎల్‌వోఎస్‌లది ప్రధాన పాత్ర

భూధాన్‌పోచంపల్లి, ప్రభాతవార్త :
భూధాన్‌పోచంపల్లిలోని ఎంపీడీవో కార్యాలయంలో మండల స్థాయి బీఎల్‌వోఎస్ ఒక రోజు శిక్షణా కార్యక్రమాన్ని సోమవారం స్థానిక తహసిల్దార్ బీ.వీరాబాయ్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన కే.వెంకట ఉపేందర్‌రెడ్డి మాట్లాడుతూ .. ఓటర్ లిస్టు తయారీలో బీఎల్‌వోఎస్‌ది ముఖ్య పాత్ర అని, కావున ఖచ్చితంగా ఓటరు లిస్టు తయారీలో బీఎల్‌వోఎస్‌కు సరైన అవగాహన కోసం ఈ శిక్షణ ఉపయోగపడుతుందని తెలిపారు. మాస్టర్ ట్రైనీలు డా.ఎస్.వీ.రామరాజే, ఎం.నరేందర్‌రెడ్డి బీఎల్‌వోఎస్‌కు శిక్షణ ఇప్పించారు. ఈ శిక్షణలో ఫాం 6,7,8 ఇతర అంశాలపై శిక్షణ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మండల డీటీ ఉపేందర్, ఆర్ఐలు గుత్త వెంకటేరెడ్డి, ఏఎస్‌వో నర్సిరెడ్డి, సీనియర్ అసిస్టెంట్ సైదిరెడ్డి, వలిగొండ మండలం ఆర్.ఐ మనోహర్, సీ.స నరేష్, బీఎల్‌వోఎస్‌లు సూపర్స్, గ్రామ రెవెన్యూ సహాయకులు పాల్గొన్నారు.

# పోలింగ్ కేంద్రాలు పరిశీలన

ఆత్మకూరు(ఎం) ప్రభాతవార్త:



సోమవారం మండలంలోని సోమవారం పోలింగ్ అధికారులు పలు గ్రామాలలో గల పోలింగ్ కేంద్రాలను పరిశీలించారు. ఆత్మకూరు, కొరటికల్, పారుపల్లి, పల్లెర్ల పోలింగ్ కేంద్రాలను తహసిల్దార్ ఎం.జయమ్మ, ఎస్ఐ నాగరాజు, ఆర్ఐ యాదగిరి, ఆయా గ్రామాల ప్రధానోపాధ్యాయులు పరిశీలించారు.

# జడ్పీ సీఈఓ కృష్ణారెడ్డికి వినతి

గుండాల ప్రభాతవార్త:



తమ సమస్యలను పరిష్కరించేలా ప్రభుత్వానికి నివేదికలు పంపించాలని గ్రామపంచాయతీ కార్మికులు జిల్లా జడ్పీ సీఈఓ కృష్ణారెడ్డికి వినతిపత్రం అందజేశారు. సోమవారం ఆయన గుండాల మండల పరిషత్ కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో పాల్గొనడానికి వచ్చిన సందర్భంగా సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ గత 19 రోజులుగా సమ్మె చేస్తున్నామని, తమకు ఉద్యోగ భద్రత కల్పించాలని జడ్పీ సీఈఓకు ఇచ్చిన వినతిపత్రంలో వారు కోరారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు ఇటుకల పరుశరామ్, ప్రధాన కార్యదర్శి డి.శ్రీను, గిరిబాబు, బాషా, భాను నర్సింహా, యాదయ్య, రామకృష్ణ, సాయి, సురేష్, భాగ్య, సామెల్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా మంత్రి కేటీఆర్ జన్మదిన వేడుకలు

మోత్కూరు ప్రభాతవార్త:

మోత్కూర్ బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి, బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావు జన్మదిన వేడుకలు సందర్భంగా మోత్కూరు మున్సిపాలిటీ కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తా దగ్గర కేక్ కట్టింగ్ చెయ్యడం జరిగింది. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు పొన్నెబోయిన రమేష్, టౌన్ పార్టీ అధ్యక్షులు బొడ్డుపల్లి కళ్యాణ్, చక్రవర్తి, మున్సిపల్ చైర్ పర్సన్ తీపిరెడ్డి సావిత్రి మెగారెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ కొనతం యాకూబ్‌రెడ్డి, మాజీ మార్కెట్ చైర్మన్ తీపిరెడ్డి మెగా రెడ్డి, రైతుబంధు మండల అధ్యక్షులు కొండ సోమలు, మున్సిపల్ వైస్ చైర్మన్ బొల్లేపల్లి వెంకటయ్య, సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షులు



రాంపాక నాగయ్య, కౌన్సిలర్స్ పురుగుల వెంకన్న, కూరెళ్ళ కుమారస్వామి బిఆర్ఎస్ పార్టీ ప్రధాన కార్యదర్శి గజ్జి మల్లేష్, మాజీ ఎంపీటీసీ జంగా శ్రీను, సర్పంచ్ బత్తిని తిరుమలేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఆలయ అభివృద్ధికి సహకరిస్తాం - జడ్పీ చైర్మన్, ఎమ్మెల్యే

నార్కట్‌పల్లి, జూలై 24 ప్రభాతవార్త

మండలంలోని చిన్నతుమ్మలగూడెం గ్రామ శివారులోని స్వర్ణగిరి శ్రీ పట్టాభిరామచంద్రస్వామి దేవాలయంలో నిర్వహించిన మండల పూజా కార్యక్రమాలకు జిల్లా పరిషత్ చైర్మన్ బండ నరేందర్ రెడ్డి, నకిరేకల్ శాసన సభ్యులు చిరుమర్తి లింగయ్యలు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ వ్యవస్థాపకులు ఎంపిటిసి ఉంద్ర భాగ్యమ్మ లింగారెడ్డి దంపతులు, ఆలయ అర్చకులు వారికి పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. అనంతరం హోమం, ప్రత్యేక అభిషేకములలో పాల్గొన్నారు. అనంతరం విలేకరులతో మాట్లాడుతూ ఆలయ అభివృద్ధికి పూర్తి సహాయ సహకారాలను అందజేస్తామని అన్నారు. కార్యక్రమంలో జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ రేగట్టె మల్లికార్జున్ రెడ్డి, ఎంపిపి సూదిరెడ్డి నరేందర్ రెడ్డి, నల్లగొండ గద్దర్ నరసింహారెడ్డి, నకిరేకల్ మున్సిపల్ చైర్మన్ శ్రీనివాస్, కట్టంగూరు జడ్పీటిసి, స్థానిక సర్పంచ్ దొండ సౌమ్య రమేశ్, మాజి సర్పంచ్ బొక్క భూపాల్ రెడ్డి, మాజి సర్పంచ్ సైదులు, పసునూరి శ్రీనివాస్, గుండె రవి, ఉపేందర్, రవీందర్ రెడ్డి, మండలంలోని వివిధ గ్రామాల ప్రజలు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామి వారిని పూజించారు. అనంతరం స్వామి వారి తీర్థ ప్రసాద వినియోగం , అన్నప్రసాద వితరణ ఏర్పాటు చేశారు.

## మతోన్మాదనికి పరాకాష్ట మణిపూర్ ఘటన

మోత్కూరు ప్రభాతవార్త:

మణిపూర్ రాష్ట్రంలో గిరిజనులపై వరుసగా జరుగుతున్న దాడులు, హత్యలు, హత్యచారాలు, కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వ మతోన్మాదానికి పరాకాష్ట అని, దీన్ని ప్రతిఘటించి, మతోన్మాదాన్ని తరిమికొట్టవలసిన బాధ్యత ప్రతి ఒక్కరిపైన ఉందని, సీపీఎం పార్టీ మండల కార్యదర్శి గుండు పిలుపు మేరకు మణిపూర్ ఘటనకు నిరసనగా మోత్కూరు మండలం పాలడుగు గ్రామంలో మోడీ దిష్టి బొమ్మ దహనం చేయడం జరిగింది. అనంతరం ఆయన మాట్లాడుతూ.. మతోన్మాద శక్తులు బీజేపీ అండతోనే రెండున్నర నెలలుగా తీవ్రమైన దాడులకు తెగబడుతున్నారని, గృహదహనాలు, ఆస్తులద్వంసం, హత్యలు, మహిళలపై అఘాయిత్యాలు, అత్యాచారాలకు పాల్పడుతున్నారని అన్నారు. దీనికి కేంద్ర, రాష్ట్ర పాలకులు



నైతిక బాధ్యత వహించి, దోషులను కఠినంగా శిక్షించాలని, బాధితులకు న్యాయం చేసి, ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చర్యలు చేపట్టాలని కోరారు.

## మత్స్యకారులకు అన్ని సదుపాయాలు కల్పిస్తాం - ఎమ్మెల్యే

నార్కట్‌పల్లి, జూలై 24 ప్రభాతవార్త

మత్స్యకారులకు అన్ని రకాల వసతులను కల్పించి వారి అభివృద్ధికి కృషి చేయడమే లక్ష్యంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మత్స్యకారులకు ఉచిత చేపపిల్లల పంపిణీ, సొసైటీలకు సబ్సిడీ వంటి పధకాలను అమలు చేస్తుందని నకిరేకల్ శాసన సభ్యులు చిరుమర్తి లింగయ్య అన్నారు. సోమవారం మండలంలోని చెర్వుగట్టు గుమ్మలబావి మత్స్యకారుల సొసైటీ ఏర్పడిన సందర్భంగా వారికి ఆయన శుభాకాంక్షలు తెలిపారు. తమ సొసైటీ ఏర్పాటుకు సహకరించిన ఎమ్మెల్యేను మర్యాద పూర్వకంగా కలిసి కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో నల్లగొండ జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ రేగట్టె మల్లికార్జున్ రెడ్డి, చెర్వుగట్టు సర్పంచ్ మల్ల బాలకృష్ణ, వీరి వెంట దాసోజు కోటి, వంపు శివ, కంకాల సతీష్, బండమీది లింగస్వామి, ఎల్ఐసి శంకర్, పిట్టల నాగన్న, వనం రాజు, బండమీది



రవి, పిట్టల రమేశ్, వనం కృష్ణయ్య, వనం ధవరధ, కుక్కల నర్సింహ్మా, వనం రవి,, సొసైటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ యువతకు రోల్ మోడల్ కేటీఆర్ - మనోజ్

నార్కట్‌పల్లి, జూలై 24 ప్రభాతవార్త

రోజుకో కొత్త పుంతలు తొక్కుతూ ఉరకువేస్తూ ముందుకు సాగుతున్న ఐటి ప్రపంచంలో తెలంగాణను నెంబర్ ఒన్‌గా నిలబెట్టడానికి అహర్నిషలు కృషి చేస్తున్న టిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ ఐటి మరియు పురపాలక శాఖామాత్యులు కల్వకుంట్ల తారక రామారావు(కేటీఆర్) తెలంగాణ యువతకు రోల్ మోడల్ అని చిరుమర్తి చేయూత ఫౌండేషన్ చైర్మన్ చిరుమర్తి మనోజ్ అన్నారు. సోమవారం కేటీఆర్ పుట్టినరోజు సందర్భంగా మండల కేంద్రంలోని అక్షర కిరణం మానసిక వికలాంగుల ఆశ్రమంలో అక్కడి పిల్లల మధ్య కేక్ కట్ చేసి కేటీఆర్‌కు శుభాకాంక్షలు తెలిపారు. అదేవిధంగా మండలంలోని అన్ని వృద్ధా, అనాధ ఆశ్రమాలలో అన్నదాన కార్యక్రమాలను చేపట్టారు. పట్టణ కేంద్రంలోని ప్రధాన కూడలిలో కూడా పుట్టినరోజు వేడుకలను గ్రామ యువత ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. కార్యక్రమాలలో యువజన పార్టీ మండల అధ్యక్షుడు పుల్లెంల వెంకట్, బిఆర్ఎస్ పట్టణ శాఖ అధ్యక్షుడు దోసపాటి




విష్ణుమూర్తి, యువజన శాఖ పట్టణ అధ్యక్షుడు నడింపల్లి మహేశ్, నడింపల్లి నాగరాజు, జనిగె నాగరాజు, బొబ్బలి శ్రవణ్, శ్రీను, రవి, రాజు తదితరులు పాల్గొన్నారు.




## పంచాయతీ కార్మికులకు అన్నదానం

శాలిగౌరారం 24 ప్రభాతవార్త



మండల కేంద్రంలో 19 రోజులుగా నిరవధిక సమ్మె చేస్తున్న గ్రామపంచాయతీ కార్మికులకు తిరుమలరాయినిగూడెం గ్రామానికి చెందిన ఆర్ఎంపి డాక్టర్ కొండ సతీష్ సోమవారం సంఘీభావం ప్రకటించి అన్నదానం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కార్మికుల న్యాయపరమైన డిమాండ్లను పరిష్కరించాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో కార్మికుల జిల్లా అధ్యక్షులు గూని గంగరాములు, మండల అధ్యక్షులు చర్లపల్లి వెంకటేశ్వర్లు, మందుల సాయిలు, మల్లేష్, నగేష్, వెంకన్న, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## హాస్టల్ విద్యార్థులకు మెస్ ఛార్జీలు పెంపు పట్ల హర్షం

తుంగతుర్తి 24 ప్రభాతవార్త

గురుకుల, సంక్షేమ హాస్టల్‌లో చదువుతున్న విద్యార్థులకు ప్రభుత్వం మెస్ ఛార్జీల పెంపు పట్ల బిఆర్ఎస్‌వి నియోజకవర్గ అధ్యక్షులు గునిగంటి సంతోష్ గౌడ్ హర్షం వ్యక్తం చేశారు. సోమవారం మండల కేంద్రంలో ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలోని గురుకుల, సంక్షేమ హాస్టల్‌లో చదువుతున్న ఎస్సీ, ఎస్టీ, బిసి, మైనార్టీ విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలనే ఆలోచనతో ప్రభుత్వం మెస్ ఛార్జీలు పెంచిందన్నారు. గత పాలకుల హయాంలో ధర్నాలు, రాస్తారోకోలు చేసిన కూడా రూ.50, రూ.100 కూడా పెంచలేదని నీళ్ల చారు, పురుగుల అన్నంతో ఇబ్బంది పడేవారని కాని తెలంగాణ రాష్ట్రం ఏర్పడినప్పటి నుండి సంక్షేమ హాస్టల్‌లో చదువుకుంటున్న విద్యార్థులు పౌష్టికరమైన ఆహారం అందించాలన్న ఉద్దేశంతో సిఎం కెసిఆర్ ప్రత్యేక చొరవ తీసుకోవడంతో పాటు మెష్ ఛార్జీలు పెంచుతున్నారని అన్నారు. పెంచిన మెస్ చార్జీలతో రాష్ట్రంలోని దాదాపు 9 లక్షల మంది విద్యార్థులకు లబ్ది చేకూరుతుందన్నారు. మెస్ ఛార్జీలు పెంచిన సిఎం కెసిఆర్‌కు విద్యార్థులంతా రుణపడి ఉంటారని వారి పక్షాన సిఎం కెసిఆర్‌కు కృతజ్ఞతలు తెలిపారు.

## అస్గర్ కుటుంబానికి అండగా ఉంటాం

త్రిపురారం, 24జులై, ప్రభాతవార్త:



మండలంలోని పెద్దదేవులపల్లి గ్రామానికి చెందిన షేక్ అస్గర్ సోమవారం గుండెపోటుతో ఆకస్మికంగా మృతి చెందారు. ఆయన మృత దేహాన్ని సాగర్ ఎమ్మెల్యే నోముల భగత్‌కుమార్ సందర్శించి ,పూలమాలలు వేసి నివాళులర్పించారు మృతుని కుటుంబానికి అండగా ఉంటానని, ఆయన లేని లోటు తీరనిదని అన్నారు. ఎమ్మెల్యే వెంట ఏఎంసి చైర్మన్ మర్ల చంద్రారెడ్డి, టిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు నరేందర్, ఎంపిటిసి అంబటి రాము, నాయకులు రామచంద్రయ్య, గుండెబోయిన కోటేష్ యాదవ్, ఏఎంసి డైరెక్టర్ దైద రవి, ఫాక్స్ వైస్ చైర్మన్ గుండెబోయిన వెంకన్న, ఉన్నారు.

## గ్రామ పంచాయితీ సిబ్బందిని పర్మినెంట్ చేసి ప్రభుత్వ ఉద్యోగులుగా క్రమబద్ధీకరించాలి

మేళ్ళచెరువు జూలై 24 ప్రభాతవార్త

స్థానిక మండలపరిషత్ కార్యాలయ ఆవరణలో సోమవారం 19వరోజు గ్రామ పంచాయితీల పారిశుద్ధ్య కార్మికుల ఉద్యోగుల సమ్మె శిబిరంలో సిఐటియు, సిపిఎం సంఘాల బాధ్యులు పాల్గొని మద్దతు పలికారు. ఈ సందర్భంగా సమ్మె శిబిరంలో సిఐటియు జిల్లాబాధ్యులు, సిపిఎం మండల కార్యదర్శి వట్టెపు సైదులు మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి కెసిఆర్ తక్షణమే జోక్యం చేసుకొని గ్రామ పంచాయితీ పారిశుద్ధ్య కార్మికులను, అన్ని స్థాయిలలో పని చేస్తున్న ఉద్యోగులను పర్మినెంట్ చేసి ప్రభుత్వ ఉద్యోగులుగా క్రమబద్ధీకరించాలని ముఖ్యమంత్రిని కోరారు. వివిధ రకాల నిరసనల కార్యక్రమాలను నిర్వహించారు. ఈ సమ్మె శిబిరంలో అన్నెపంగు వెంకటేశ్వర్లు, పసుపులేటి మల్లికార్జున్‌రావు, జనిగె వెంకటేశ్వర్లు, సంకూరి శ్రీనివాసరావు, కోడె సత్యం, చినపంగు కోటయ్య, సాదా వెంకన్న,



కేతవరపు సైదులు, నాగిరెడ్డి, సైదా, మోషయ్య, చలమంచి వెంకటేశ్వర్లు, కాశయ్య, వీరయ్య, ఉపేందర్, సైదాచారి, నవీన్, కిరణ్, నాగరాజు, అపమ్మ, కుమారి, భూలక్ష్మి, మరియమ్మ, వనిత, రాణి, జ్యోతి, సీతమ్మతోపాటు అన్ని గ్రామ పంచాయితీల పారిశుద్ధ్య కార్మికులు, సిబ్బంది పాల్గొన్నారు.

## కాంగ్రెస్ ఎస్సీసెల్ జిల్లా కన్వీనర్‌గా పందిరి అశోక్ నియామకం

నల్లగొండటౌన్ జూలై 24 ప్రభాతవార్త

కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ జిల్లా కన్వీనర్‌గా మాడుగులపల్లికి చెందిన పందిరి అశోక్‌ను నియమించారు. సోమవారంనల్లగొండ పట్టణంలోని ఎంపి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి క్యాంప్ కార్యాలయంలో కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షుడు ఆదిమల్ల శంకర్ నియామకపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఆదిమల్ల శంకర్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్‌ను మరింత బలపరిచేందుకు మిర్యాలగూడ నియోజకవర్గం మాడుగులపల్లికి చెందిన పందిరి అశోక్‌నుకన్వీనర్‌గా నియమించడం జరిగిందన్నారు. రాబోయే ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీని గెలిపించేందుకు పార్టీ చేపట్టే అన్ని కార్య క్రమాలను విజయవంతం చేయాలని కోరారు. గ్రామాలలో మండల కమిటి అధ్యక్షులను కలుపుకొనిపోతుగ్రామ కమిటిలు వేయాలని సూచించారు. కాంగ్రెస్ పార్టీని ఇంటింటికి తీసుకెళుతూ అందరం పార్టీకోసం



పని చేయాలని అన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తేనే అన్ని వర్గాలకు న్యాయం జరుగుతుందన్నారు.ఆ దిశగా పార్టీ శ్రేణులంతా ఐక్యతగా పని చేస్తూ ముందుకు వెళ్లాలని సూచించారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఎండి.జహంగీర్, మిర్యాలగూడ కాంగ్రెస్ పార్టీ మైనార్టీసెల్ నాయకుడు సలీం, నూకపంగు నాగయ్య, పుట్ట నాగరాజు తదితరులున్నారు.

## గిరిజన పాఠశాల ప్రిన్సిపాల్‌పై చర్యలు తీసుకోవాలి

తుంగతుర్తి 24 ప్రభాతవార్త

కుళ్లిపోయిన కూరగాయలు వడ్డించడం వల్లనే విద్యార్థినీలకు ఫుడ్ పాయిజన్ జరిగిందని ఇందుకు నిర్లక్ష్యం వహించిన పాఠశాల ప్రిన్సిపాల్‌పై చర్యలు తీసుకోవాలని బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి మల్లేపాక సాయిబాబా డిమాండ్ చేశారు. సోమవారం మండల కేంద్రంలోని గిరిజన సంక్షేమ గురుకుల బాలికల పాఠశాలలో అస్వస్థతకు గురి కావడంతో బిజెపి నాయకులతో కలిసి పాఠశాలను సందర్శించి మాట్లాడారు. మెను సరిగా పాటించడం లేదని కుళ్లిపోయిన కూరగాయలు పెడుతుంటే ప్రిన్సిపాల్ ఏం చేస్తుందని ప్రశ్నించారు. పాఠశాలలో అపరిశుభ్రత కొట్టిచ్చినట్లు కనిపిస్తుందని విద్యార్థుల సంఖ్యకు సరైన విధంగా మరుగుదొడ్లు లేవని ఫ్యాన్లు సరిగా పనిచేయడం లేదని ఒకే గదిలోనే మూడు తరగతుల పిల్లలు చదువులు, నిద్ర కొనసాగిస్తున్నారని పిల్లలు తాగడానికి పాఠశాలలో మినరల్ వాటర్ సౌకర్యం లేదని దీంతో కలుషితమైన మంచినీరు తాగడంతో విద్యార్థులు తరచుగా వాంతులు, విరేచనాలకు గురవుతున్నారని విద్యార్థుల ఆరోగ్యాన్ని



పరిరక్షించేందుకు పాఠశాలలో ఏఎన్ఎం కూడా ఏర్పాటు చేయకపోవడం విచారకరమన్నారు. ఇప్పటికైనా స్థానిక ఎమ్మెల్యే స్పందించి పాఠశాలను సందర్శించి విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి మండల అధ్యక్షుడు మహేందర్, ఉపాధ్యక్షులు నరేష్, లక్ష్మణ్, నాగరాజు, సాయికృష్ణ, నవీన్, సందీప్, ప్రవీణ్, భాషా తదితరులు పాల్గొన్నారు.

## గ్రామ పంచాయితీ కార్మికుల సమస్య పరిష్కరించాలి

హుజూర్‌నగర్‌రూరల్ జూలై 24 ప్రభాతవార్త

గత 19రోజులుగా గ్రామ పంచాయితీ ఉద్యోగ కార్మికుల సంఘాలు రాష్ట్రవ్యాప్తంగా తమ సమస్యల పరిష్కారం కోసం సమ్మె చేస్తున్నారని ప్రభుత్వం వారి సమస్యలను పరిష్కారం చేయాలని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు పాలకూరి బాబు అన్నారు. సోమవారం ఎంపిడివో కార్యాలయం ముందు మండలంలోని గ్రామ పంచాయితీ కార్మికులు చేస్తున్న సమ్మెకు సిపిఐ ఆధ్వర్యంలో సంఘీబావం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఏర్పాటైన తర్వాత కూడా గ్రామ పంచాయితీ సమస్యలను పరిష్కరించకపోగా కొత్త జీవోలు తెచ్చి మల్టీపర్పస్ విధానం అమలు చేసి ఇబ్బందులకు గురి చేస్తున్నారని అన్నారు. కార్మికుల కనీస వేతనచట్టం అమలు చేసి రూ.19,500లు ఇవ్వాలన్నారు. కాంట్రాక్ట్, ఔట్‌సోర్సింగ్ కార్మికులను రెగ్యులర్



చేయడంలాంటి న్యాయమైన సమస్యలను వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఏఐటియుసి జిల్లా అధ్యక్షులు జడ శ్రీనివాస్, రాష్ట్ర కౌలు రైతుల సంఘం ప్రధాన కార్యదర్శి కొప్పోజు సూర్యనారాయణ, సిపిఐ నాయకులు జక్కుల శ్రీనివాస్, మీసాల గాంధీ, జక్కుల రమణ, యల్లావుల లింగయ్య, సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు శీలం శ్రీను, పోసనబోయిన హుస్సేన్ తదితరులున్నారు.

## మండల కోఆర్డినేటర్‌గా నాగరాజు యామకం

నార్కట్‌పల్లి, జూలై 24 ప్రభాతవార్త

యువ సంఘర్షణ ఫౌండేషన్ నార్కట్‌పల్లి మండల కోఆర్డినేటర్‌గా నార్కట్‌పల్లి పట్టణానికి చెందిన నల్లగొండ నాగరాజును నియామకం చేసినట్లు ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు అనుమోజు రామాచారి తెలిపారు. ఆదివారం నాగరాజుకు వారు నియామక పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా నాగరాజు మాట్లాడుతూ రానున్న రోజుల్లో సమాజానికి నా వంతు సేవా కార్యక్రమాలను నిష్పక్షపాతంగా నిర్వర్తిస్తామని అదేవిధంగా శక్తివంతమైన యువత ఆదాన యువత నిర్మాణం కావడమే ధ్యేయంగా భావించి ముందుకు వెళ్తాం అని అన్నారు. తన నియామకానికి సహకరించిన ఫౌండేషన్ సభ్యులకు కతజ్ఞతలు తెలిపారు.






## ఘనంగా మట్టపల్లి శ్రీలక్ష్మీనరసింహస్వామి నిత్యకళ్యాణం

మఠంపల్లి జూలై 24 ప్రభాతవార్త



ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన మట్టపల్లి లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో శ్రీరాజ్యలక్ష్మి చెంచులక్ష్మి సమేత శ్రీలక్ష్మీనరసింహస్వామి నిత్యకళ్యాణంను అర్చకులు శాస్త్రోక్తంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయంలోసోమవారం ప్రత్యేక పూజలు నిర్వహించి కళ్యాణతంతు కార్యక్రమాన్ని వందలాదిమంది భక్తుల నడుమ అర్చకులు శాస్త్రోక్తంగా నిర్వహించారు. ఈ సందర్భంగా భక్తులు కళ్యాణాన్ని తిలకించి పూజా కార్యక్రమాల్లో పాల్గొని స్వామివారిని దర్శించుకొని తరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ అనువంశిక ధర్మకర్తలు చెన్నూరు విజయ్‌కుమార్, మట్టపల్లిరావు, కార్యనిర్వహణ అధికారి సిరికొండ నవీన్, అర్చకులు రామాచార్యులు, పద్మనాభాచార్యులు, బదరీనారాయణచార్యులు, లక్ష్మీనర్సింహమూర్తి, ఆంజనేయాచార్యులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ఘనంగా మంత్రి కెటిఆర్ జన్మదిన వేడుకలు

మఠంపల్లి జూలై 24 ప్రభాతవార్త



మండలవ్యాప్తంగా మంత్రి కెటిఆర్ జన్మదిన వేడుకలను బిఆర్ఎస్ శ్రేణులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి మంత్రికి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. మండలకేంద్రంలోని ప్రధాన రహదారిపై మండల బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో మంత్రి జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. కేక్ కట్ చేసి మంత్రికి జన్మ దిన శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం పలువురు మాట్లాడుతూ యువతరానికి ఐకాన్‌గా కెటిఆర్ నిలిచారని ఐటి రంగంలో వేలాది మంది యువతకు ఉపాధి కల్పించి బాసటగా నిలిచిన నేత కెటిఆర్ అని అన్నారు. భావితరాల భవిష్యత్‌కు మార్గం చూపిన నాయకుడు కెటిఆర్ అని వారు కొనియాడారు. ఎంపిపి ముడావత్ పార్వతి, బిఆర్ఎస్‌మండల పార్టీ అధ్యక్షుడు ఐరుగు పిచ్చయ్య ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్య క్రమంలో ధరావత్ నవీన్‌నాయక్, సల్వాది సీతారామయ్య, మచ్చ వెంకటేశ్వర్లు, చింతారెడ్డి నాగిరెడ్డి, కుందూరు వెంకటరెడ్డి, రామారావు, వెంకటరెడ్డి, శంకర్ నాయక్, పల్లె మట్టయ్య, వెంకటరమణ, కొమ్ము సైదులు, కంటు లక్ష్మయ్య, సుబ్బయ్యానాయుడు, మురళి, పాండు, వివిధ గ్రామాల సర్పంచ్‌లు, ఎంపిటిసిలు, పిఏసిఎస్ డైరెక్టర్లు, బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలుపెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## తాత్కాలిక అతిథి అధ్యాపకుల నియామకానికి దరఖాస్తుల ఆహ్వానం

హుజూర్‌నగర్‌టౌన్ జూలై 24 ప్రభాతవార్త

హుజూర్‌నగర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో 2023-2024 విద్యాసంవత్సరానికి తాత్కాలిక అతిథి అధ్యాపకుల నియామకానికి అర్హులైన అభ్యర్థుల నుండి దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు కళాశాల ప్రధానాచార్యులు ఎం.భీమార్జున్‌రెడ్డి తెలిపారు. ఈ మేరకు విడుదల చేసిన ఒక ప్రకటనలో కామర్స్ సబ్జెక్ట్‌లో 01, కంప్యూటర్ సైన్స్/ కంప్యూటర్‌అప్లికేషన్‌లో 01 ఖాళీలు ఉన్నాయని, పి.జితో 55శాతం ఉత్తీర్ణత సాధించిన వారు దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు. పిహెచ్‌డి, నెట్, సెట్, బోధనానుభవం కలిగిన వారికి ప్రాధాన్యత ఉంటుందని తెలిపారు.

# కెజెఆర్ ఫౌండేషన్ ద్వారా స్పోర్ట్స్ కిట్ల పంపిణీ

**- కెటిఆర్ పుట్టినరోజు సందర్భంగా పంపిణీ చేసిన శ్రీనివాసరెడ్డి**

<u>మునుగోడు జూలై 24 ప్రభాతవార్త</u>

బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్, ఐటి శాఖ మంత్రి కెటిఆర్ పుట్టినరోజు వేడుకలను కెజెఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక జిల్లా ప్రజాపరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థి ని, విద్యార్థులకు గిఫ్ట్ఏ స్మైల్ కార యక్రమం ద్వారా ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి ప్రభాకర్‌రెడ్డి తనయుడు కూసుకుంట్ల శ్రీనివాసరెడ్డి స్పోర్ట్స్ కిట్‌లను పంపిణీ చేశారు. అనంతరం కూసుకుంట్ల శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ ఇపుడున్న స్మార్ట్ ప్రపంచంలో విద్యార్థులు, యువకులలో క్రీడాస్ఫూర్తిని పెంపొందించే విధంగా నియోజకవర్గవ్యాప్తంగా అని్న ప్రభుత్వ పాఠశాలల్లో రూ.50లక్షల విలువ చేసే 750 స్పోర్ట్స్ కిట్లను కెజెఆర్ ఫౌండేషన్ ద్వారా పంపిణీ చేయనున్నట్లు తెలిపారు. మొట్టమొదటగా మునుగోడు జిల్లా పరిషత్, కస్తూరిబా పాఠశాలల విద్యార్థులకు అందజేస్తున్నట్లు పేర్కొన్నారు. విద్యార్థుల సమక్షంలో కేక్ కట్ చేసి మంత్రి కెటిఆర్ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో



ఎంపిపి కర్నాటి స్వామియాదవ్, బిఆర్ఎస్ మండలపార్టీ అధ్యక్షుడు బండా పురుషోత్తంరెడ్డి, నాయకులు పాల్వాయి గోవర్ధన్‌రెడ్డి, పోలగోని సైదులుగౌడ్, ఈద శరత్‌బాబు, గుర్రాల పరమేశం, బొజ్జ శ్రీను, బండారు వెంకన్న, బోయపర్తి సురేందర్, మాస జగన్,రావిరాల కుమారస్వామి, పందుల పాపయ్య, పూల వెంకటేశం, బొడ్డు నాగరాజుగౌడ్, వంటెపాక వెంకన్న, యడవెల్లి సురేష్‌కుమార్, బోయ లింగస్వామి,ఏరుకొండ నాగరాజు, సింఘం సైదులు తదితరులు పాల్గొన్నారు.

# గ్రామ పరిశుభ్రత కోసం చెత్తను తీసిన సర్పంచ్

**....ముచ్చర్ల యాదగిరి**

<u>చింతపల్లి,24జులై,ప్రభాతవార్త:</u>

పాలకులు అంటే ఖద్దరు బట్టలేకాదు అవసరంఅయితే కార్మికుల్లా మారి ప్రజా సేవ చేయడమే అని చింతపల్లి గ్రామ సర్పంచ్ ముచ్చర్ల యాదగిరి నిరూపిస్తున్నారు.చింతపల్లి గ్రామ పంచాయితీ పారిశుధ్య కార్మికులు విధులను బహిష్కరించి సమ్మెకు వెళ్లడంతో గ్రామంల పారిశుధ్య పనులు కుంటుపడ్డాయి.దీంతో స్వయంగా సర్పంచ్ పారిశుధ్య కార్మికుడిగా మారి ఇంటింటి చెత్త సేకరణ చేస్తున్నారు. ప్రభుత్వ ఆదేశానుసారం తాత్కాలిక సిబ్బందిని రోజువారి వేతనం ఇస్తామన్నా గ్రామంలో ఎవరుకూడా ఆసక్తి చూపకపోవడంతో గ్రామ శుభ్రతకోసం సర్పంచ్,వార్డు మెంబర్లు అందరూ కలిసి ఇంటింటి చెత్తను సేకరిస్తున్నారు.గ్రామ పంచాయితీ కార్మికులు తమ న్యాయమైన డిమాండ్‌లనుపరిష్కరించాలని సమ్మె చేయడంతో గ్రామంలో చెత్త ఎక్కడికక్కడ మురికి చెత్త ప్రత్యక్షం కావడడంతో దానిని చూసిన సర్పంచ్ గ్రామ పంచాయితీ ట్రాక్టర్‌లో వేసుకుని డంపింగ్ యార్డుకు తరలించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామ పంచాయితీ కార్మికుల సమస్యలను ప్రభుత్వం పరిశీలించి నెరవేర్చాలని కోరారు.వర్షాల కారణంగా సమ్మె సమయంలో పేరుకుపోయిన చెత్త ,మురికితో గ్రామ ప్రజలు రోగాల బారిన పడే అవకాశం ఉందని ,తన వంతు సాయం చేసే




అవకాశం వచ్చినందుకు ఆనందంగా ఉందని ఆయన తెలిపారు.గ్రామాన్ని పరిశుభ్రంగా ఉంచడానికి ప్రయత్నంచేస్తున్న సర్పంచును పలువురు అభినందిస్తున్నారు.ఈ కార్యక్రమంలో ఎంపిటిసి సదానందం, పిఏసిఎస్ లింగంపల్లి వెంకటయ్య, కోఆప్షన్ జాంగీర్, సలీంపాషా, సముద్రాల జ్యోతి, రేహాన బేగం, కాసారపు శ్రీను, ఎలిమినేటి నర్సింహ,చెనమోని రాములు, వెన్నం శేఖర్, గోవిందు రవి, ఎల్లంకి రాధాకిషన్, చిట్ల కిషన్, సముద్రాల నగేష్, సిద్దిక్, కొప్పుల శ్రీను, పానుగంటి రాములు, వార్డు మెంబర్లు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# అయ్యప్పదేవాలయ స్థలాన్ని రిజిస్టర్ చేయాలి

**...ఎంపిడివోకు వినతి**

<u>చింతపల్లి,24జులై,ప్రభాతవార్త:</u>

చింతపల్లి గ్రామ శివారులో 168,169 సర్వే నెంబర్లలోగ్రామ పంచాయితీ తీర్మానం చేసి అయ్యప్ప దేవాలయానికి సుమారు వెయ్యి గజాల స్థలాన్ని కేటాయించడం జరిగిందని, అట్టి స్థలాన్ని చింతపల్లి అయ్యప్ప సేవాసమితి రిజిస్టర్ నెంబర్ 335/2023పై గ్రామ పంచాయితీ రికార్డులు అన్‌లైన్‌లో పొందుపరిచి అన్‌లైన్ రిజిస్టర్ అయ్యప్ప సేవాసమితి మీద జారీ చేయాలని చింతపల్లి అయ్యప్ప సేవాసమితి కమిటి సభ్యులు సోమవారం చింతపల్లి ఎంపిడివోకు వినతి పత్రం అందజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చింత పల్లి మండల కేంద్రంలో ప్రతి ఏటా వందల సంఖ్యలో అయ్యప్ప మాల ధారణ చేసి అయ్యప్ప స్వామిని ఆరాధిస్తూ ప్రతి బుధవారం స్వామి



వారికి అభిషేకాలు, పూజా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారన్నారని, అయ్యప్ప స్వామి భక్తుల మనోభావాలు గౌరవిస్తూ వారి ఆరాధ్యదైవం అయ్యప్ప స్వామి దేవాలయం నిర్మించడానికి సహకరించాలని ,రిజిస్టర్ చేసి ఆన్‌లైన్‌లో గ్రామ పంచాయితీ రికార్డులో పొందు పరిచి అయ్యప్ప సేవాసమితి పైన యాజమాన్య ధ్రువీకరణ పత్రం జారీ చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో అయ్యప్ప సేవాసమితి అధ్యక్షులు చేనమోని రాములు, చెట్లపల్లి హరిప్రసాద్, గోవింద్ యాదగిరి, సముద్రాల నగేష్, ఎలిమినేటి నరసింహ, శివర్ల రమేష్, మల్లారెడ్డి, నాగయ్య,శ్రీను, తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వం స్పందించే వరకు ఉద్యమం ఆగదు

<u>కనగల్, జూలై 24 ప్రభాతవార్త</u>

ప్రభుత్వం స్పందించే వరకు గ్రామపంచాయితీ కారి్మకుల ఉద్యమం ఆగదని సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యురాలు పాలడుగు ప్రభావతి అన్నారు. సోమవారం ఎంపిడివో కార్యాలయం ముందు కొనసాగుతున్న పంచాయితీ కార్మికుల సమ్మె శిబిరాన్ని సందర్శించి ఆమె సంఘీభావం తెలిపారు. ఈ సందర్బంగా ఆమె మాట్లాడుతే కార్మికుల సమస్యలు వెంటనే పరిష్క రించాలని, కార్మికులను పర్మినెంట్ చేసి పనికి తగిన వేతనం అందించాలని, మల్టీపర్పస్ విధానాన్ని రద్దు చేయాలన్నారు. ప్రభుత వ్వం స్పందించే వరకు ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని ఆయన హెచ్చరించారు.

ఈ కార్యక్రమంలో సిఐటియు మండల కన్వీనర్ కానుగు లింగస్వామి, సిపిఎం మండల కమిటీ సభ్యులు ఎండి సుల్తాన, సిఐటియు మండల నాయకులు ముదం లింగయ్య, శంకర్, చౌటుప్పల యాదయ్య, మురుసు మంజుల, రాణి, రవి, దాసరి కిరణ్ తదితరులు పాల్గొన్నారు.






# కమ్యూనికేషన్ స్కిల్స్‌పై అవగాహన సదస్సు

<u>చండూరు,24జులై,ప్రభాతవార్త:</u>



డాన్‌బోస్కో జూనియర్ కళాశాలలో కమ్యూనికేషన్ స్కిల్స్,ఇంటర్వ్యూ స్కిల్స్,ప్రజెంటేషన్ స్కిల్స్ పై సోమవారం కళాశాల ప్రిన్సిపాల్ బాలశౌరి రెడ్డి ఆధ్వర్యంలో కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ విద్యార్థులు ఉద్యోగాలు పొందడానికి కమ్యూనికేషన్ స్కిల్స్ చాలా అవసరం అని పోటీ పరీక్షలలో ఉద్యోగాలు సాధించడానికి ఇలాంటి కార్య క్రమాలు ఉపయోగపడతాయని అన్నారు.అంతర్జాతీయ స్థాయి పెలిసిటేటర్, డాక్టర్ హను,డైరెక్టర్ ఆఫ్ ఇంగ్లీష్ అకాడమీ గుంటూరు వారు ముఖ్య అతిథులుగా హాజరై కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్య క్రమంలో కళాశాల అద్యాపకులు వినోద్ కుమార్, రమేష్; టిఎన్ చారి, శ్రీనివాస్, కిరణ్ కుమార్, కృష్ణ, అనిత ,మధుర,రజిత, పాల్గొన్నారు.

# విఆర్ఎల క్షీరాభిషేకం

<u>నిడమనూరు, జూలై 24 ప్రభాతవార్త</u>



విఆర్ఎలను పలు ప్రభుత్వ శాఖల్లో సర్దుబాటు చేస్తూ పే స్కేల్ అమలుపరుస్తూ ముఖ్యమంత్రి కెసిఆర్ ఉత్తర్వులు జారీ చేయడం పట్ల విఆర్ఎలు నిడమనూరులో సోమవారం కెసిఆర్ ఫ్లెక్సీకి క్షీరాభిషేకం చేశారు. ఈ సందర్బంగా స్వీట్లు పంపిణీ చేశారు. నాలుగు శాఖల్లో అర్హతను బట్టి విఆర్ఎలను సర్దుబాటు చేయాలని ప్రభుత వ నిర్ణయం పట్ల వారు హర్షం ప్రకటించారు. ఈ కార్యక్రమంలో మండల విఆర్ఎల సంఘం అధ్యక్షుడు సింగిరాల నాగయ్య, ఉపాధ్యక్షుడు కొండేటి అంజయ్య, నార్సింగ్ పాపయ్య, చిలుముల రాజు, శ్రీకాంత్, సోమయ్య, కృష్ణవేణి, సుమలత, పాషా, శ్రీరాములు తదితరులు పాల్గొన్నారు.

# బిఎల్‌వోకు శిక్షణా కార్యక్రమం

<u>నిడమనూరు, జూలై 24 ప్రభాతవార్త</u>



స్థానిక మోడల్ స్కూల్‌లో సోమవారం బిఎల్‌వోలకు శిక్షణా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ శిక్షణలో ఈవిఎంలపై డిఎల్ఎంటి జానారెడ్డి, ఎఎల్ఎంటి వెంకట్‌రెడ్డిలు ఓటర్లకు అవగాహన కల్పించారు. ఓటు వేసే విధానం, ఈవిఎంల పనితీరును ఈ సందర్భంగా వారు వివరించారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ కార్యాలయ సిబ్బంది, బిఎల్‌వోలు పాల్గొన్నారు.

# రైతులకు 24 గంటల కరెంట్ ఇచ్చిన ఘనత బిఆర్ఎస్‌దే

*అనంతగిరి, జూలై 24 ప్రభాతవార్త*

రైతులకు ఉచితంగా 24 గంటల కరెంట్, రైతుబంధు, రైతుభీమా అందిస్తున్న ఏకైక రాష్ట్రం తెలంగాణ అని కోదాడ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్యయాదవ్ అన్నారు. ఉచిత కరెంట్‌పై అనుచిత వ్యాఖ్యలు చేసిన కాంగ్రెస్ పార్టీ వైఖరిని నిరసిస్తూ సోమవారం మండల పరిధిలోని త్రిపురవరం రైతు వేదికలో రైతులతో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ తెలివి లేని కాంగ్రెస్ నాయకులు మూడు గంటల కరెంట్ సరిపోతుందంటున్నారని విమర్శించారు. రైతులకు సంక్షేమ పథకాలను అమలు చేయడంలో తెలంగాణ రాష్ట్రం దేశంలోనే అగ్రగామిగా నిలిచిందన్నారు. మూడు గంటల కరెంట్ సరిపోతుందని కాంగ్రెస్ నాయకులు పేర్కొనడం వారి తెలివితక్కువ తనానికి నిదర్శనమన్నారు. 24 గంటలు వ్యవసాయానికి



విద్యుత్ సరఫరా చేసిన ఘనత ముఖ్యమంత్రి కెసిఆర్‌కు దక్కుతుందన్నారు. రైతుబంధు, రైతుభీమా తదితర సంక్షేమ పథకాలు అందిస్తున్న ఏకైక రాష్ట్రం తెలంగాణ అన్నారు. నేడు పక్క రాష్ట్రాల నుండి ఎంతో మంది కార్మికులు తెలంగాణకు వలస వస్తున్నారని పేర్కొన్నారు. కాంగ్రెస్ హయాంలో ట్రాన్స్ ఫార్మర్లు పేలిపోయేవని, మోటార్లు కాలిపోయేవన్నారు. మూడు పంటలు పండించే బిఆర్ఎస్ పార్టీ కావాలో, మూడు గంటలు కరెంట్ ఇచ్చే కాంగ్రెస్ కావాలో రైతులు తేల్చుకోవాలన్నారు. తెలంగాణ రాష్ట్రంలోని అన్ని రంగాలపై సమగ్ర అవగాహన కలిగిన వ్యక్తి ఒక్క సీఎం కెసిఆర్ మాత్రమేనన్నారు. విద్యుత్ కొనుగోలులో కుంభ కోణం జరిగిందని కాంగ్రెస్ నేతలు చేస్తున్న అసత్య ప్రచారాలు మానుకోవాలని హితవు పలికారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు గింజుపల్లి రమేష్, ఎంపిపి చుండూరు వెంకటేశ్వర్లు, ఎంపిటిసి జానకి నారాయణరెడ్డి, వివిధ గ్రామాల సర్పంచ్‌లు, ఎంపిటిసిలు, మండల నాయకులు, గ్రామశాఖ అధ్యక్షులు, రైతు సమన్వయ కమిటీ సభ్యులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజావాణి పెండింగ్ దరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలి

*ప్రభాతవార్త ప్రతినిధి, నల్లగొండ:*

ప్రజావాణి పెండింగ్ దరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలని అధనపు కలెక్టర్ జె. శ్రీనివాస్ అధికారులను ఆదేశించారు. సోమవారం జిల్లా కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో వివిధ శాఖల అధికారులను సమావేశపరిచి ప్రజావాణి కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజావాణి కార్యక్రమం ఎంతో ప్రాధాన్యతతో కూడుకుని ఉన్నందున దరఖాస్తుల పరిష్కారానికి అంకితభావంతో కృషి చేయాలని హితవు పలికారు. జిల్లాలోని అన్ని ప్రాంతాల నుండి దరఖాస్తుదారులు తమ సమస్యలు పరిష్కారం కోసంఎంతో నమ్మకంతో జిల్లా కేంద్రంకు వస్తారని అన్నారు. ప్రజావాణి



కార్యక్రమంకు ఆయా శాఖల జిల్లా అధికారులు తప్పనిసరిగా హాజరు కావాలని, జిల్లా కలెక్టర్ అనుమతి లేకుండా ఎవ్వరూ గైర్హాజరు కావద్దని సూచించారు. వచ్చేప్రజావాణి కార్యక్రమంలో శాఖల వారీగా పెండింగ్ దరఖాస్తులు సమీక్షించనున్నట్లు తెలిపారు. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి తరలివచ్చిన ఫిర్యాదు దారులు తమ సమస్యలను అధనపు కలెక్టర్‌కు విన్నవిస్తూ అర్జీలు సమర్పించారు. కాగా ప్రజావాణి అర్జీలకు ప్రాధాన్య తనిస్తూ వెంటదివెంట పరిష్కరించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ప్రజావాణి వినతులపై తీసుకున్న చర్యలు గురించి ఫిర్యాదుదారులకు తప్పనిసరిగా సమాచారం తెలియజేస్తూ ప్రజావాణి సైట్‌లో పూర్తి వివరాలు అప్లోడ్ చేయాలన్నారు. అధనపుకలెక్టర్ తోపాటు డిఎస్ఓ వెంకటేశ్వర్లు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# పేరుకే నూతన మండలం, వసతులు ఏవి, సౌకర్యాలు..ఎక్కడ ?

**- సమయానుకూలంగా అందుబాటులో ఉండని అధికారులు**

**- సిబ్బంది సరిపోను లేరని మండల అధికారులు ప్రజలకు చెపుతున్న వైనం**

**- సిబ్బంది లేకపోవడంతో పనిభారం ఎక్కువ అవుతుంది అంటూ పనులు తప్పిస్తున్న అధికారులు**

**- రైతులకు అందుబాటులో ఉండని ఇంఛార్జ్ వ్యవసాయాధికారి**

*చింతలపాలెం జూలై 24 ప్రభాతవార్త*

చింతలపాలెం కేంద్రంగా మండలం ఏర్పడి ఆరున్నర ఏండ్లు గడుస్తునా ్నయి. కానీ ఇప్పటికీ అభివృద్ధికి ఆమడదూరంలో ఉన్నది. ప్రభుత్వ కార్యాలయాలకు శాశ్వత భవనాలు లేవు. అద్దె భవనాలలో అరకొర సౌకర్యాల నడుమనే కొట్టు మిట్టాడుతున్నాయి. మండలాల పునర్విభజనలో భాగంగా చింతలపాలెం కేంద్రంగా 16 గ్రామ పంచాయితీలతో 2016 అక్టోబర్ 10న నూతన మండలాన్ని ప్రకటించారు. కొత్త మండలంలో ప్రభుత్వకార్యాలయాలను తాత్కా లికంగా అద్దె భవనాలలో ఏరా ్పటు చేశారు. విద ్య, వైద్యం మరికొన్ని శాఖల కార్యాలయాలను అసలే ఏర్పాటు చేయలేదు. కొత్త మండలం కోసం డిమాండ్ చేసిన ప్రజాప్రతినిధులు మండలం ఏర్పాటైన అనంతరం వసతుల కల్పనపై శ్రద్ధ చూపలేదు. దీంతో జిల్లా అధికారులు సైతం కార్యాలయాలకు శాశ్వత భవనాల ఏర్పాటుకు చొరవ చూపలేదు.

**అద్దె భవనాలే దిక్కు..**

నూతన మండలం ఏర్పడి ఆరున్నరేళ్లవుతున్నా ఇప్పటికీ పలు కార్యాలయాలు అద్దె భవనాల్లోనే కొనసాగుతున్నాయి. తహసిల్దార్, ఎంపిడివో, వ్యవసాయశాఖ కార్యాలయాలు అరకొర వసతుల నడుమ ఇరుకు భవనాల్లోనే కొనసాగుతున్నాయి. కొత్తగూడెం గ్రామానికి వెళ్లే దారిలో ఉన ్నటువంటి పాత సర్వ శిక్ష అభియాన్ భవనంలో పోలీస్ స్టేషన్ కొనసాగుతుంది. సొంత భవనాలు లేకపోవడంతో సిబ్బందితోపాటు



కారా ్యలయాలకు పనుల నిమిత్తం వచ్చే ప్రజలు ఇబ్బందులు ఎదు ర్కొంటు న్నారు. తాతా ్కలిక కార్యాలయాల్లో సౌక ర్యాలు లేకపోవడంతో శిక్షణ తరగతులు, ప్రజావాణి తదితర కార్యక్రమాలు తూతు మం త్రంగా నిర్వహిస్తున్నారు. ప్రభుత్వ కార్యా లయ భవనాల నిర్మాణం కోసం మండల కేంద్రంలో ప్రభుత్వ భూమి అందుబాటులో ఉన్నా అధికారులు ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపడంలో అలసత్వం ప్రదర్శిస్తున్నారు.

**అసలు వీటికింకా దిక్కే లేదు..**

నూతన మండలం ఏర్పాటు సమయంలో ప్రకటించిన ప్రకారం అన్ని ప్రభుత్వ శాఖల కార్యాలయాలతోపాటు పలు సౌకర్యాలు ఏర్పాటు చేయాల్సి ఉంది. మెరుగైన వైద్యం కొరకు వైద్యశాల, ప్రభుత్వ జూనియర్‌కాలేజీ, మార్కెట్ యార్డ్, డంపింగ్ యార్డ్, కస్తూర్బాగాంధీ విద్యాలయం. గురుకుల పాఠశాల ఏరా ్పటు చేయాల్సి ఉంది. దీంతో ప్రమాదాలు జరిగిన సమయంలో పక్క మండలాల నుంచి ఫైరింజన్ వచ్చేసరికి పరిస్థితి చేయిదాటే అవకాశం ఉంది. ప్రజా ప్రతినిధులు చొరవ చూపి మండలకే ంద్రంలో సౌకరా ్యల కల్పనకు కృషి చేయాలని ప్రజలు అభిప్రాయపడుతున్నారు.



# ఏమండి...! ఎంపిడివో గారు...!! సమగ్ర సమాచారం ఉండదా?

## డిఆర్‌డివో పిడి కాళిందిని

*మర్రిగూడ, జూలై 24 ప్రభాతవార్త*



ఏమండీ ఎంపిడివో గారు కార్యదర్శులు, ఫీల్డ్ అసిస్టెంట్ల వద్ద తక్షణం సమగ్ర సమాచారం ఉండదా అంటూ జిల్లా డిఆర్‌డివో పిడి కాళిందిని మండిపడ్డారు. సోమవారం మండలంలోని శివన్నగూడ గ్రామంలో స్వచ్ఛ సర్వేక్షన్ గ్రామీణ్ - 2023లో భాగంగా థర్డ్ పార్టీ వెరిఫికేషన్ నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలో పిడి ఎస్సీ కాలనీలో ఎన్ఆర్ఈజిఎస్ పనుల కింద మంజూరైన మరుగుదొడ్లు, ఇంకుడు గుంతలను పరిశీలించారు. గ్రామంలో గల జనాభా ప్రాతిపదికన మంజూరైనటువంటి పనుల సమగ్ర సమాచారం ఫీల్డ్ అసిస్టెంట్, కార్యదర్శుల వద్ద అందుబాటులో లేకపోవడంతో ఆగ్రహం వ్యక్తం చేస్తూ అసంతృప్తి తెలిపారు. ముందుగా గ్రామపంచాయితీ కార్యాలయంలో డంపింగ్ యార్డు, గ్రామంలో గల అభివృద్ధి పనులపై పర్యవేక్షించాల్సి ందిగా ఇతర అధికారులకు సూచించారు. గ్రామంలో గల పనులు సంబంధిత అధికారులు పూర్తి స్థాయిలో విఫలమయ్యారని అసంతృప్తి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఎన్‌జివో సంస్థ కార్యదర్శి సుధాకర్, ఎపిడి రవీందర్, ఎంపిడివో వెంకటేశ్వరరావు, ఎంపీవో ఝాన్సీ, కార్యదర్శి లక్ష్మి, ఎపీవో వెంకటేశం, ప్రభాకర్, కృష్ణమూర్తి, సర్పంచ్ చిట్యాల సబిత యాదగిరిరెడ్డి, ఎంపిటిసి దాసరి మమత గోపాల్, పాపయ్యచారి, ఫీల్డ్ అసిస్టెంట్ పుష్పలత, లబ్దిదారులు తదితరులు పాల్గొన్నారు.

# పెదల కష్టాలు తెలిసిన యువ నాయకుడు కేటీఆర్

*వలిగొండ ప్రభాతవార్త:*



పెదల కష్టాలు తెలిసిన యువ నాయకుడు యువ మంత్రి, రాష్ట్ర అభివృద్ధి నాయకుడు కేటీఆర్ అని బీఆర్ఎస్ మండల శాఖ అధ్యక్షులు, పట్టణ శాఖ అధ్యక్షులు, మాజీ జెడ్పీటీసీ మొగిళ్ల శ్రీనివాస్ అన్నారు. సోమవారం మంత్రి కేటీఆర్ జన్మదినం సందర్భంగా మండల శాఖ ఆధ్వర్యంలో ప్రధాన కూడలిలో కేక్ కట్ చేసి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మాజీ జెడ్పీటీసీ మొగిళ్ల శ్రీనివాస్ మాట్లాడుతూ.. రాష్ట్రానికి కాదు దేశానికే ప్రధాని కావాలసిన మెదావి కేటీఆర్ అని అన్నారు. ఐటీ రంగంలో దేశంతోనే గాక ఇతర దేశాలతో హైదరాబాద్‌ను ఆదర్శంగా నిలుపుతామని అని నిరూపిస్తున్న నాయకుడు అని, ఆయన మంత్రి అయిన తరువాత ఎంతో మందికి ఉపాధి లభించిందని అన్నారు. గిట్టనివారు కేసీఆర్‌ది కుటుంబ పాలన అని నిందవేస్తున్నారని, కానీ అది ముమ్మాటికి నిజం ఎందుకంటే తన తండ్రికి చేదోడు వాదోడుగా ఉండి తెలంగాణ ప్రజలను తన కుటుంబంగా భావించి తన కుటుంబాన్ని కాపాడుకోవడానికి వారసు డొచ్చాడు అని అన్నారు. యావత్ తెలంగాణ యువకులు ముఖ్యమంత్రి, ప్రధానమంత్రి కావాలని కోరుకుంటూన్నరు అని అన్నారు. ఆయన ప్రధాన మంత్రి అయ్యే అదృష్టం ఉందని చెప్పారు. ఈ కార్యక్రమంలో మండల రైతు కోఆర్డినేటర్ పడమటి మమత నరేందర్‌రేఎడ్డి, సర్పంచ్‌లు గూడూరు శివశాంతిరెడ్డి, తుమ్మల వెంకట్‌రెడ్డి, మద్దెల మంజుల, పీఏసీఎస్ చైర్మన్ సురకంటి వెంకట్‌రెడ్డి, కోమరెల్లి సంజీవ రెడ్డి, పబ్బు స్వామి, ఏ.ప్రభాకర్, సత్యనారాయణ, ఎమ్మె లక్ష్మయ్య, మాద శంకర్ గౌడ్, మామిండ్ల రత్నియ తదితరులు పాల్గొన్నారు.